ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
16-3-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 44, పేజీలు : 12 వెల : 6.50

ఎపి మెడికల్ సర్వీసుల రిక్రూట్‌మెంట్ బోర్డు 2లో
ఉల్లి రైతులను ఆదుకోవాలని 200 కి.మీ. ర్యాలీ 9లో

# అభివృద్ధిలో ఎపి అగ్రస్థానం

## వృద్ధాప్య పెన్షన్ వచ్చే జనవరి నుంచి రూ. 3వేలు

● రాష్ట్రంలో 14.02 శాతానికి పెరిగిన తలసరి ఆదాయం ● ఇచ్చిన హామీలు 95 శాతం పైగా అమలు ● నా ప్రయాణం పేదలతో, యుద్ధం పెత్తందారులతో.. ● అసెంబ్లీలో గవర్నర్‌కు ధన్యవాద ప్రసంగంలో సిఎం జగన్



బుధవారం అసెంబ్లీలో మాట్లాడుతున్న సిఎం జగన్

**విజయవాడ.మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర పరిపాలనలో, రాజకీయ వ్యవస్థలో గొప్పమార్పులను తీసుకుని వచ్చిన ఘనత తమ ప్రభుత్వానిదని సిఎం జగన్ స్పష్టం చేసారు. రాష్ట్రంలో 45 నెలల తమ ప్రభుత్వంలో అభివృద్ధి, అభ్యున్నతిలో స్పష్టంగా జగన్ మార్కు కన్పిస్తుందన్నారు. మన ప్రభుత్వం అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా (రోల్‌మోడల్)గా ఉందన్నారు. వరుసగా మూడో సారి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో మొదటి స్థానంలో నిలిచామన్నారు. పారిశ్రామిక రంగంలో తిరుగులేని మార్పును శ్రీకారం చుట్టామన్నారు. గతంలో లేని విధంగా రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చాయన్నారు.
జిఐసి ద్వారా రూ.13.50 లక్షల వరకు పెట్టుబడులు వచ్చాయన్నారు. రాష్ట్రం 2021-22 మధ్య 11.2శాతం ఆర్థిక వృద్ధి రేటుతో దేశంలోనే ఎపి నెంబరు వన్‌గా నిలిచిందన్నారు. రాష్ట్రంలో తలసరి ఆదాయం 14.02 శాతం జిడిపి పెరిగిందన్నారు.మన ప్రభుత్వం ద్వారా ప్రతి నెల 64లక్షల మంది పెన్షన్ అందుకుంటున్నారన్నారు.ఇప్పుడు వారికి ఒక్కొక్కరి రూ.2750 లభిస్తున్న పెన్షన్‌ను వచ్చే ఏడాది జనవరి నాటికి రూ.మూడువేలకు పెంచి అందిస్తామన్నారు. విద్యావిధానంలో వినూత్న మార్పులు తీసుకుని వచ్చామన్నారు.ఆరవ తరగతి నుంచే డిజిటల్ క్లాసులు ఉంటాయన్నారు. విద్యావిధానం ఆంగ్లమాధ్యమంతో పాటు సమాంతరంగా వారికి పాఠ్యంశాల పుస్తకాలను ఆంగ్లం, తెలుగులో ఇస్తున్నామన్నారు. కార్పోరేట్ ≫10



## 'జనసేన జెండా పవన్‌ది.. అజెండా చంద్రబాబుదే'

**సచివాలయం, మార్చి15, ప్రభాతవార్త:** జనసేన జెండా పవన్‌కల్యాణ్‌దే అయినప్పటికీ అజెండా అంతా టిడిపి అధినేత చంద్రబాబుదేనని రాష్ట్ర పరిశ్రమల మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. బుధవారం మీడియా పాయింట్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 2014, 2109 వేరువేరు పార్టీలతో పొత్తులు పెట్టుకున్నారని సొంతంగా పోటీచేసి ధైర్యంగా ముందుకెళ్లే ధైర్యం పవన్‌కి లేదన్నారు. కులప్రస్థావన లేని పార్టీగా చెప్పుకుంటూ కులాన్ని తాకట్టుపెట్టేలా మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వచ్చేందుకు కాదని జగన్‌ను ఓడించేందుకు పార్టీకి ఓటు వేయాలలని చెప్పడం సిగ్గుచేటన్నారు. రాజకీయ పార్టీ నడిపే లక్షణాలు, ఓర్పు, నేర్పు, జనసేన నేతకు లేవని తెలిపారు. అసెంబ్లీకి రావాలని ఉత్సాహం ప్రదిర్శిస్తున్నారని.. అంత ఉత్సాహం ఉంటే మేమే పవన్‌కు అసెంబ్లీ పాస్‌లు పంపిస్తామని వచ్చి చూసివెళ్లొచ్చన్నారు.

# వృద్ధిరేటు 16.2 శాతం

## భారత్ సగటు వృద్ధికంటే ఎక్కువ

### సామాజిక ఆర్థిక సర్వేను ఆవిష్కరించిన సిఎం జగన్



సామాజిక ఆర్థిక సర్వేను ఆవిష్కరిస్తున్న సిఎం జగన్

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్త ప్రతినిధి:** శాసనసభలో సిఎం ఛాంబర్‌లో 2022-23 సామాజిక ఆర్థిక సర్వేను సిఎం జగన్మోహనరెడ్డి బుధవారం విడుదల చేసారు. రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి.ఈ నెల 16వ తేదిన ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశ పెడుతున్నారు.ఈ సందర్భంలోనే రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వేను సిఎం జగన్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం అనంతరం మీడియాతో ఎపి ప్రణాళిక శాఖా కార్యదర్శి విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రగతిలో ఎపి నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. అఖిల భారత సగటు వృద్ధి కన్నా రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధిని కన్పరుస్తుందన్నారు.
ఎపి అభివృద్ధి 16.2శాతం నమోదైనట్లు ప్రకటించారు. విద్య,ఆరోగ్య రంగాల్లో అనుహ్య అభివృద్ధి సాధించామన్నారు. శిశు మరణాలు గణనీయంగా తగ్గాయన్నారు. రూ.13.17కోట్లు జీఎస్డీపీ నమోదైందన్నారు. గతంతో పోల్చితే రూ.1,18 లక్షల కోట్లు జీఎస్డీపీ పెరిగిందని వివరించారు. వ్యవసాయంలో 13.18శాతం,పరిశ్రమలలో 16.36శాతం, సేవారంగంలో 18.91శాతం వృద్ధి నమోదైందన్నారు. 36శాతం కంట్రీబ్యూషన్ వ్యవసాయం నుంచి వస్తోందన్నారు. అన్ని రంగాల్లోను అభివృద్ధి కనిపిస్తోందన్నారు.ఆలిండియా యావరేజ్ కన్నా ఎపి తలసరి ఆదాయం ఎక్కువ అన్నారు. ఎపి అభి వృద్ధి 16.2శాతం నమోదైందన్నారు. 36 శాతం కంట్రీబ్యూషన్ వ్యవసాయం నుంచి వస్తోందన్నారు. విద్య, ఆరోగ్యరంగాల్లో అనుహ్య అభివృద్ధి సాధించామన్నారు. శిశు మర ≫2




## ఎపి జిఎని సమావేశాలకు పిలవండి

### ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం నిర్వహించే సమావేశాలకు సూర్యనారాయణ నేతృత్వంలోని ప్రభుత్వ ఉద్యోగుల సంఘాన్ని కూడా ఆహ్వానించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఉద్యోగుల బకాయిలకు సంబంధించి ఇటీవల చర్చలు జరిపిన మంత్రివర్గ ఉప సంఘం ప్రభుత్వ ఉద్యోగుల సంఘాన్ని ఆహ్వానించలేదు. ఎపిజిఎ అధ్యక్షుడు దీనిపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు. ఉద్యోగులతో చర్చలకు ప్రభుత్వం తమను ఆహ్వానించలేదని ఫిర్యాదులో హైకోర్టుకు వివరించారు. ఉద్యోగులతో జరిపే చర్చలకు తమను పిలిచే విధంగా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. సూర్యనారాయణ వాదనలు పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు ప్రభుత్వం ఎంప్లాయిస్‌తో నిర్వహించే సమావే ≫2



స్పీకరు పోడియం వద్ద ఆందోళన చేస్తున్న టిడిపి సభ్యులు

## 12 మంది టిడిపి సభ్యుల సస్పెన్షన్

### వైఎస్సార్సీ రెబల్ అభ్యర్థి కోటంరెడ్డి, టిడిపి సభ్యులు రామానాయుడు, పయ్యావుల సమావేశాలు ముగిసేదాకా సస్పెన్షన్

### మిగిలినవారు ఒక్కరోజు మాత్రమే

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీ బుధవారం రసవత్తరమైన పరిస్థితి నెలకుంది. వైఎస్సార్సీ రెబల్ అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితో సహా ఇద్దరు టిడిపి సభ్యులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడులను అసెంబ్లీ సమావేశాలు జరిగినంత కాలం సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రకటించారు.వీరితో పాటు బెండాళం అశోక్, అచ్చెన్నాయుడు,ఆదిరెడ్డి భవాని,నిమ్మకాయల చిన రాజప్ప, గణబాబు, గద్దె రామ్మోహన్, రామరాజు, ఏలూరి సాంబశివరావు, డోలా వీరాంజనేయస్వామి, రవికుమార్‌లను ఒక రోజు పాటు సస్పెండ్ చేసారు.దీంతో సభనుంచి 12 మందిని సస్పెండ్ చేసారు.సభను పక్కత్రోవ పట్టించినందుకు,సభా కార్యకలాపాలకు పదే,పదే అడ్డు తగిలినందుకు సస్పెండ్ చేస్తున్నామని స్పీకర్ తమ్మినేని సీతారామ్ తెలిపారు. మొదట ఇద్దరు ≫2



## నేను మూడోకన్ను తెరిస్తే..

### తెనాలి సభలో బాలకృష్ణ

**గుంటూరు, మార్చి 15, ప్రభాతవార్త ప్రతినిధి:** చలనచిత్రాలను రాజకీయాలకు అతీతంగా చూడాలని హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ సినీనటుడు నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యానించారు.. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో భాగంగా గుంటూరుజిల్లా తెనాలిలో జరిగిన కార్యక్రమంలో బాలయ్య ప్రసంగించారు.. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల నరసరావుపేట నియోజకవర్గంలోని ఒక తిరునాళ్లలో బాలకృష్ణ పాట వేసిన వైఎస్సార్సీ కార్యకర్తను స్థానిక ఎమ్మెల్యే దుర్భాషణలాడాడంటూ వచ్చిన టాక్‌పై బాలకృష్ణ ఒకింత ఆగ్రహం వ్యక్తంచేశారు. సినిమా, రాజకీయం నాకు రెండుకళ్ల లాంటివన్నారు. తాను కానీ మూడోకన్ను తెరి చానా? అంటూ వ్యాఖ్యలుచేశారు. రాజకీయాల పరంగా రండిచూసుకుందామని, అంతేకానీ సినిమాల విషయాల్లోకి బాలకృష్ణ పాట అంటూ ఇంత నీచానికి దిగజారిపోయి ప్రవర్తించటం సరికాదన్నారు. ఇలాంటి సంఘటనలు పునరా వృతం కాకుండా జాగ్రతపడండంటూ హెచ్చరించారు.

## 4,534 మందికి కాంట్రాక్టు ఉద్యోగాలు

### 1998 డిఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్థులకు శుభవార్త

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** 1998 డీఎస్సీ క్వాలిఫైడ్ అభ్యర్దులకు కాంట్రాక్టు పద్దతిలో ఎస్‌జీటీలుగా నియమిస్తూ ప్రభుత్వం బుధవారం జీవో నెంబరు 27న విడుదల చేసింది.ఈ ఉత్తర్వులను అనుసరించి రాష్ట్ర వ్యాప్తంగా 4,534 మంది క్వాలిఫైడ్ అభ్యర్దులు కాంట్రాక్టు పద్దతిలో నియామకం పొందనున్నారు.వీరందరికి కౌన్సిలింగ్ నిర్వహించి నియామకపు ఉత్తర్వులు ఇవ్వాలని కమీషనర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.ఈ నెలాఖరులోపు అభ్యర్దులందరికి నియామకపు పత్రాలు ఇవ్వనున్నారు.సీఎం జగన్ తన పాదయాత్రలో ఇచ్చిన హామీకి అనుగుణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఈ నెలాఖరులోపు అభ్యర్దులందరికి నియామకపు పత్రాలు ఇవ్వనున్నారు.ఇచ్చిన మాటను అనుసరించి 4,534 మందికి డీఎస్సీ 1998లో సాధించిన అర్హత కారణంగా ఉద్యోగాలు ఇచ్చినందుకు ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య చైర్మన్ కాకర్ల వెంకట్రామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## వైద్య, ఆరోగ్య శాఖలో 1,610 పోస్టుల భర్తీ

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల అవసరాలకు అనుగుణంగా మరో 1610 పోస్టుల భర్తీకి ఆమోదం తెలుపుతూ వైద్యారోగ్యశాఖ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా ఏర్పడేప 88 పీహెచ్‌సీలకు 1232 ప్రస్తుతం ఉన్న పీహెచ్‌సీలకు అనుబంధంగా ఏర్పాటు చేయనున్న 63 పీహెచ్‌సీల్లో 378 పోస్టుల భర్తీకి ఆ శాఖ ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేసినట్లు ప్రజారోగ్య శాఖ పంచాలకులు డాక్టర్ రామిరెడ్డి తెలిపారు.ఈ జాబితాలో వైద్యులు,హెల్త్ సూపర్‌వైజర్ తదితర పోస్టులు ఉన్నాయి.ఎంపిక చేసిన పోస్టులకు జిల్లాలవారిగా నియామకాలు జరుగుతాయని వెల్లడించారు.కొత్తగా సృష్టించిన పోస్టులో 302 సివిల్ అసిస్టెంట్ సర్జన్, 264 స్టాప్‌నర్స్,151 ఎంపీహోచ్‌ఈవో/సిహెచ్‌వో ఇతర పోస్టులు ఉన్నాయన్నారు. ఇప్పటికే వైద్యశాఖలో ప్రభుత్వం 50వేలకు పైగా పోస్టులను భర్తీ చేసింది. కొత్తగా భర్తీ చేసే సిబ్బందితో వైద్యసేవలు ప్రజలకు మరింత చేరువ కానున్నాయన్నారు. ≫2



## సభలో రభస

### ఆందోళన చేస్తున్న కోటంరెడ్డిపై మండిపడిన మంత్రులు బుగ్గన, అంబటి

### కూర్చుంటే సమస్యపై ప్రభుత్వం స్పందిస్తుందని నచ్చజెప్పిన స్పీకర్ తమ్మినేని

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు బుధవారం రెండవ రోజు కొనసాగుతున్నాయి. శాసనసభలో ప్రశ్నోత్తరాల కార్యక్రమం వాడిగా వేడిగా సాగింది.శాసనసభ ప్రారంభం కాగానే స్పీకరు తమ్మినేని సీతారామ్ ప్రశ్నోత్తరాలకు అవకాశం కల్పించారు.తెలుగుదేశం పార్టీ శాసన సభా పక్ష ఉపనేత కింజరపు అచ్చెన్ననాయుడు ఉత్తరాంధ్రకు ప్రయోజనం కలిగించే సాగునీటి పథకాలకు నాలుగేళ్లుగా అన్యాయం జరుగుతుందన్నారు, ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలన్నారు,మహేంద్ర తనయ ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు,పలాస,కాశీబుగ్గలకు సాగునీరు అందించాలన్నారు.వంశధార- నాగవళిని పూర్తి చేయాలన్నారు,ఈ సందర్భంలో ఆయనకు మంత్రి అంబటి రాంబాబు బదులిచ్చారు. ఆయన జవాబు ఇస్తున్న నేపథ్యంలో ఉత్తరాంధ్ర ప్రభుత్వం అన్యాయం చేస్తుందని టిడిపి శాసనసభ్యులు కొందరు నినాదాలు చేసారు.ఈ అంశంపై స్పీకరు తమ్మినేని సీతారామ్ వారిని మందలించారు.ఉత్తరాంధ్రకు అన్యాయమే జరుగుతుందన్నారు.అధికార పార్టీ శాసనసభ్యులు చింతలరామచంద్రరెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, అబ్బాయి చౌదరిలు అడిగిన ప్రశ్నలకు వ్యవసాయ మంత్రి కాకాణి గోవర్దన్ బదులిస్తూ రాష్ట్రంలో వరికి ప్రత్యామ్నాయ సాగుకు అవకాశాలు కల్పిస్తున్నామన్నారు.దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తామన్నారు.బోరుల కింద వరిసాగు నిలిపివేయాలని కోరుతున్నట్లు మంత్రి తెలిపారు. తన నియోజకవర్గ ≫2

అధికార లాంఛనాలతో విజయ రామారావు అంత్యక్రియలు 11లో




బుధవారం న్యూఢిల్లీలో జరిగిన సిఐఐ భాగస్వామ్య సదస్సులో కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయ, తదితరులు

# సభలో రభస

≫ సమస్యలపై అసెంబ్లీ వేదికగా నెల్లూరు గ్రామీణ ఎంఎల్ఏ,అధికార పార్టీ రెబల్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో నిలబడి ఆందోళన నిర్వహించారు.ఆయన తన సీటు దగ్గర నిలుచుని ప్లకార్డుతో ఆందోళన తెలిపారు.దీంతో స్పీకర్ తమ్మినేని సీతారామ్ జోక్యం చేసుకుని ఆయన ప్రభుత్వానికి సమస్యలు చెప్పుకోవాలంటే తాను ప్రభుత్వానికి తెలియజేస్తానన్నారు.మీరు చేస్తున్న ప్రొటెస్టును హౌస్ తాను గుర్తించామన్నారు.మీరు కంటిన్యూగా ఇలా చేయడం సరికాదు,మీరు కూర్చుంటే ప్రభుత్వం స్పందిస్తుందన్నారు.తన నియోజకవర్గ సమస్యలు పరిష్కరిస్తేనే ఆందోళన విరమిస్తానంటూ నిరసన విరమిస్తానంటూ పట్టుబట్టారు.ఆయన సమావేశానికి హాజరయ్యే క్రమంలో బయట నిరసన తెలిపారు.తన నియోజకవర్గంలోని సమస్యల ప్లకార్డులను ప్రదర్శిస్తూ అసెంబ్లీకి పాదయాత్రగా వెళ్లారు.తరువాత అసెంబ్లీలో ఆయన ఆందోళన చేసారు.అంతేకాకుండా ఎంఎల్సీ ఎన్నికల్లో తన అంతరాత్మ ప్రబోధాన్ని అనుసరిస్తానని వెల్లడించారు.ఈ క్రమంలో రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు తీవ్ర ఉద్వేగంతో మాట్లాడారు.కోటంరెడ్డిని ద్రోహి అని ఆరోపించారు. టిడిపి ఆడించినట్లు ఆడితే ఆయా పిచ్చివేషాలు వేస్తే తగిన మూల్యం చెల్లిస్తావన్నారు. ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాధ్ మాట్లాడుతూ కోటంరెడ్డి వైఖరిని మార్చుకోవాలన్నారు.శాసనసభా విధానాలకు విరుద్ధంగా వ్యవహరించడం సరికాదని హెచ్చరించారు.మంత్రి జోగి రమేష్‌కూడా కోటంరెడ్డిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.టిడిపి సభ్యుడు సాంబశివరావు,సత్యప్రసాద్‌లు అడిగిన ప్రశ్నలకు విద్యామంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ టిడిపి హయంలో 5వేల పాఠశాలలను మూసివేసారన్నారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మూడువేల స్కూల్స్ తెరిపించామన్నారు. కిలో మీటరు పరిధిలో వున్న పాఠశాలలను విలీనం చేసామన్నారు. ఎక్కడా పాఠశాలలను మూసివేయలేదన్నారు. గతంలో అయిదు తరగతులకు ఒకే టీచరు ఉండేవారన్నారు.ఇప్పుడు మూడవ తరగతి నుంచే పాఠ్యాంశాల వారీగా ఉపాధ్యాయులను నియమించామన్నారు.తమ ప్రభుత్వంలో నాడు,నేడు కింద పలు సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు.సీఎం జగన్ నేతృత్వంలో విద్యావ్యవస్థలో అనేక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.నాడు,నేడు కింద పాఠశాలల రూపు రేఖలు మారాయన్నారు. ఈ దశలో టిడిపి ఎంఎల్ఏ డోల బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ మంత్రులకు విద్యాశాఖాధికారులకు సమన్వయంలేదన్నారు.విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి నవంబర్ 10 సమీక్షలో ప్రభుత్వపాఠశాలల్లో 3.95లక్షల మంది తగ్గారన్నారు. తెలుగు దేశం ప్రభుత్వంలో ఎస్సీ,ఎస్టీ కాలనీల్లో పాఠశాలలు పెడితే వాటిని తీసేసారన్నారు.మంత్రి అప్పలరాజు నియోజకవర్గంలో అనేక పాఠశాలలను మూసేసారన్నారు. ప్రపంచ బ్యాంకు నిబంధనలకు సంబంధించి పాఠశాలలను విలీనం చేసారని ఆరోపించారు.దీనికి బదులిస్తూ తీవ్ర స్థాయిలో బొత్స మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క పాఠశాలను మూసినట్లు నిరూపించినా రాజీనామా చేస్తానన్నారు. ఏపిలో 102శాతం అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. శాసనసభ ఈ రోజు తొమ్మిది గంటల ప్రాంతంలో సమావేశమైన అక్కడ నుంచి సుమారు90నిమిషాలు ప్రశ్నోత్తర సమయం సాగింది.దాదాపు ఈ కార్యక్రమంలో అధికార విపక్షా సభ్యులు పరస్పరం వాడి విమర్శలు చేసుకున్నారు. టిడిపి సభ్యులు గద్దె ప్రసాద్, అనగాని సత్యప్రసాద్,రాజప్ప తదితరులు స్పీకరు తమకు అవకాశం ఇవ్వడం లేదంటూ పలు పర్యాయాలు ఆరోపించారు.స్పీకరు తమ్మినేని సమన్వయంతో వ్యవహరించి,వాఆరోపణలు తిప్పికొట్టారు.సభలో టిడిపి సభ్యులకు ప్రశ్నోత్తరాల సమయంలో అవకాశం వచ్చినప్పుడు కొందరు మంత్రులు అందుబాటులో లేరు,దాంతో వాటిని వాయిదా వేస్తున్నట్లు స్పీకరు తమ్మినేని ప్రకటించారు.దాంతో టిడిపి సభ్యులు మంత్రులకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు.వారు ఆందోళన చెందనవసరం లేదని,ఈ సెషన్‌లోనే వారి ప్రశ్నలకు మంత్రులతో సమాధానం చెప్పిస్తామని స్పీకరు ప్రకటించారు.దాంతో టిడిని సభ్యులు శాంతించారు.

# సభ్యుల సస్పెన్షన్

≫ టిడిపి సభ్యులు పయ్యావుల కేశవ్, నిమ్మల రామానాయుడును మాత్రమే సస్పెండ్ చేసారు.గవర్నర్ రిసీవింగ్ అంశంపై సభలో చర్చ సందర్భంగా టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ పదే,పదే అడిగారు. ఆయనకు తోడుగా రామానాయుడు బిగ్గరగా నినాదాలు చేసారు, స్పీకరును ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యానం చేసారు.పోడియం వద్దకు వెళ్ళి ఆందోళనచేసారు. వారిని ఈ సెషన్ మొత్తం శాసనసభా వ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సూచన మేరకు బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు సస్పెండ్ చేసారు.ఈ క్రమంలో మిగిలిన టిడిపి సభ్యులు స్పీకరు పోడియం వద్దకు వెళ్ళి ఆందోళనకు దిగారు.ప్రశ్నిస్తే సస్పెండ్ చేస్తారా అంటూ స్పీకరుతో వాగ్వాదానికి దిగారు.తమపై ఈ చర్యలు ఏమిటని వారు పదే,పదే గుచ్చిగుచ్చి అడుగుతూ నినాదాలు చేయడంతో స్పీకరు తీవ్ర అసహనాన్ని ప్రదర్శించారు.సభా నిబంధనలకు విరుద్ధంగా గవర్నర్‌పై ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేస్తారా? అంటూ మండిపడ్డారు.




బుధవారం న్యూఢిల్లీలో ఎస్‌సిఒ సభ్యదేశాల సదస్సుకు హాజరైన కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్

# మూకుమ్మడిగా ఢిల్లీలో భారీ ర్యాలీ

## పార్లమెంటునుంచి ఇడివద్దకు తరలిన 16 విపక్షాల ఎంపీలు

## అదానీ గ్రూపుపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్

**న్యూఢిల్లీ, మార్చి 15:** దేశంలోని ప్రధాన ప్రతిపక్ష రాజకీయ పార్టీలన్నీ సమిష్టిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌వద్దకు ర్యాలీతీసాయి. బుధవారం ఇడి డైరెక్టరేట్ కార్యాలయం వరకూ ర్యాలీతీసిన విపక్ష నేతలు ఆదాని గ్రూపుపై విచారణచేపట్టాలని డిమాండ్‌చేసాయి. అవినీతి విధానాలు, మనీలాండ రింగ్, డొల్లకంపెనీలతో అవకతవకలపై సమగ్ర విచారణచేపట్టాలనికోరాయి. ఇడి డైరెక్టర్ ఎస్‌కె మిశ్రాకు పంపించిన ఇమెయిల్‌లో పార్టీలనాయకులు దర్యాప్తుసంస్థ తన పరిధిని కుచించుకోకూడదని, అలాగే పరిధిని అతిక్రమించడం కూడా మంచిదికాద న్నారు. కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, జెడియు, ఎస్‌ఎస్‌యుబిటి, ఆర్జెడి, డిఎంకె, జెఎంఎం, ఆప్, ఐయుఎంఎల్, విసికె, కేరళకాంగ్రెస్ ఇతర పార్టీలనాయకులు మొత్తం సంతకాలుచేసారు. ర్యాలీలో విపక్ష నేతలను విజయ్‌చౌక్‌వద్దనే పోలీసులు నిలిపివేసారు.

పార్లమెంటు హౌస్‌నుంచి ర్యాలీగా వచ్చిన వీరు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు ఆదాని అంశంపై దర్యాప్తుచేయాలని ఫిర్యాదుచేసేందుకు వచ్చారు. రాజకీయ దురభిమానంతోనే ఇడి ఇటీవల అనేక కేసులు చేపట్టిందని, సెబి, సిబిఐ పరిధిని అతిక్ర మించి ఇడి వ్యవహరించడం కూడా మంచిదికాద న్నారు. ఈ అంశంపై సుప్రీంకోర్టు నియమించిన కమిషన్‌ను కూడా వారు గుర్తుచేసారు. ఇడి తన బాద్యతలను అతిక్రమించకూడదని, పరిధిని మించకూడదని ఆయన సూచించారు. గడచిన మూడునెలలుగా అనేక కీలకమైన సాక్ష్యాధారాలు ఆదానిగ్రూప్‌పై పబ్లిక్ డొమైన్‌లో లభించినా ఇడి ఎందుకు చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. ఇలాంటి కేసులను ఇడి నిష్పాక్షికంగా దర్యాప్తు చేయాలని, కనీసం ప్రాథమిక దర్యాప్తును కూడా చేపట్టకపోవడంపై అనుమానాలు పెరుగుతున్నా యని పేర్కొంటూ హిండెన్‌బర్గ్ సంస్థచేసిన ఆరో పణలు తీవ్రస్థాయిలో ఉన్నాయని వాటిపై ఎందుకు దృష్టిసారించలేదని పేర్కొన్నారు. అందువల్లనే సమి ష్టిగా ఈ ఫిర్యాదునుచేస్తున్నామని, ఆదానిగ్రూప్‌కు ఉన్న సంబంధాలు, ఆర్థిక వ్యవస్థపై వాటిప్రభావం, ప్రజాస్వామ్య వ్యవస్థపై చూపిస్తున్న ప్రభావం వంటి వాటిని పట్టించుకుని దర్యాప్తు చేయాలని సూచించారు. మొత్తం 16 విపక్షాలకు చెందిన ఎంపిలు ఆదాని స్కామ్‌పై దర్యాప్తుచేయాలని ఇడికి ఫిర్యాదులుచేసామని, అయితే మమ్మల్ని ఇడి కార్యాలయానికి వెళ్లకుండా నిలిపివేసారని, అందు వల్లనే ఇమెయిల్‌ద్వారా ఫిర్యాదుచేసామన్నారు. ఇప్పటివరకూ ఆదానిగ్రూప్ వ్యవహారాలను పెద్ద ఎత్తున దుమారం చెలరేగినా ఇడి కనీసం పట్టించు కున్న సందర్భాలు లేవని విపక్షనేతలు ఆరోపిం చారు. ఆదానిగ్రూప్ వివిధ ప్రభుత్వరంగ బ్యాంకుల నుంచి రుణాలు తీసుకున్నదని, అలాగే 2021 సెప్టెంబరులో ముంద్రా పోర్టునుంచి రవాణా అవు తున్నట్లు అనుమానించినడ్రగ్స్‌ను పట్టుకున్నారని, ఆ పోర్టు నిర్వహిస్తున్న కంపెనీపై కూడా ఎలాంటి విచారణచేయలేదని విపక్షాలు ఆరోపించాయి.

# పోలవరం ప్రాజెక్టు రిజర్వాయర్ ఎత్తు తగ్గింపునకు ఒప్పుకోవద్దు

## సిఎం జగన్‌కు మాజీ ఎంపి కెవిపి రామచంద్రరావు లేఖ

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు వ్యయం తగ్గించడానికి రిజర్వాయర్ ఎత్తును +140 అడుగులకు కుదించడానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోను అంగీకరించొద్దని సిఎం జగన్‌కు రాజ్యసభ మాజీ సభ్యుడు,కాంగ్రెస్ నాయకుడు కెవిపి రామచంద్రరావు సూచించారు.కేంద్రంతో రాజీపడితే రాష్ట్రానికి ద్రోహం చేసినట్లేనని పేర్కొన్నారు.ఆయన ఆ మేరకు సిఎం జగన్‌కు లేఖ రాసారుజ.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం రాష్ట్రం చేతిలో ఉన్నందున,ఎత్తు తగ్గించడానికి కేంద్రం ఎంత ఒత్తిడి చేసినా, ఇతర రాష్ట్రాల అభ్యంతరాలనో, భూసేకరణ,పునరావాస, పునర్ నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు కావాలని కారణంగా చూపించినా అంగీకరించొద్దని విజ్ఞప్తి చేసారు.పునర్ నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు కావాలని కారణంగా చూపించినా అంగీకరించవద్దన్నారు.పోలవరం పూర్తి స్థాయిలో త్వరితగతిన నిర్మించి రాష్ట్ర ప్రజలకు అందించడానికి కట్టుబడి ఉంటారని ఆశిస్తున్నట్లు కెవిపి రామచంద్రవావు సిఎం జగన్‌కు రాసిన లేఖలో పేర్కొన్నారు. మీ ప్రభుత్వానికి ప్రత్యేకంగా ప్రాజెక్టు అథారిటీకి నిర్మాణ బాధ్యత అప్పగించారన్నారు.అయినప్పటికి ఆశించిన విధంఆ పనులు జరుగడం లేదన్నారు. ప్రాజెక్టు పూర్తి ఖర్చు కేంద్రమే భరించాలన్నారు.రాష్ట్రంపై వేయకూడదని 2017లో తాను హైకోర్టులో వ్యాజ్యం వేసాన న్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున కౌంటర్ దాఖలు కానందున అది ఇంకా పెండింగ్‌లోనే ఉందన్నారు. ఎపి పునర్వవస్థీకరణ చట్టం సెక్షన్ 90 ప్రకారం పోలవరం ప్రాజెక్టు పూర్తి ఖర్చు బాధ్యత కేంద్రానిదేనన్నారు. ప్రాజెక్టు ఎత్తు కుదించి ఖర్చు తగ్గించేలా కేంద్రం రచించే ప్రణాళికలను అనుమతించవద్దని కెవిపి సీఎం జగన్‌కు రాసిన లేఖలో కేవీపీ సూచించారు.

# పిలవండి

≫ శాలకు ఎపిజిఎని ఆహ్వానించాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ ఉద్యోగలకు ఒకటో తేదిన వేతనాలు ఇచ్చే విధంగా ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ ఎపిజిఎ నాయకులు గవర్నర్‌కు ఫిర్యాదు చేసారు.ఈ అంశాన్ని ప్రభుత్వంతో పాటు ఇతర ఉద్యోగసంఘాలు తప్పుపట్టాయి. ప్రభుత్వం ఎపిజిఎని ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని నోటీసులు ఇచ్చింది.దీనిపై ఎపిజిఎ నాయకులు హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు.ఈ క్రమంలో ఎపిజిఎని ఇటీవల మంత్రి వర్గ ఉపసంఘం సమావేశానికి దూరంగా పెట్టింది.తమను ప్రభుత్వ సమావేశాలకు పిలవాలంటూ ఏపీజీఏ హైకోర్టును ఆశ్రయించింది.

# 1,610 పోస్టుల భర్తీ

≫ ప్రభుత్వం వైద్యాన్ని ప్రజల ముగింటకు తీసుకుని వెళ్లే క్రమంలో 10వేల వరకు విలేజీ క్లినిక్ వ్యవస్థను తీసుకుని వస్తోంది. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తోంది.వీటి వలన వైద్యసేవలు ఇంటికి సమీపంలోనే అందు బాటులోకి వస్తాయి,ఈ క్రమంలో వ్యవస్థలో ఇబ్బంది లేకుండా ఉండేందుకు ప్రభుత్వం అదనపు పోస్టులను భర్తీ చేస్తోంది.

## ఎపి మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఏర్పాటు

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** వైద్య ఆరోగ్యశాఖలో ఇప్పటికే పలు సంస్కరణలు చేసింది.తాజాగా వైద్య ఆర్యోశాఖలో నియామకాలకోసం ప్రత్యేకంగా ఎపి మెడికల్ సర్వీసెస్ రిక్రూట్ మెంట్ బోర్డు (ఎపిఎంఎస్ఆర్‌బీ) ఏర్పాటు చేసింది.ఈ మేరకు బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది రాష్ట్ర,జోనల్,జిల్లా స్థాయిలో వైద్య ఆరోగ్యశాఖలో పోస్టుల భర్తీకి కొత్తగా ఎపిఎంఎస్ఆర్‌బీని ఏర్పాటు చేసారు.17 పోస్టులతో బోర్డును ప్రభుత్వం ఈ బోర్డును ఏర్పాటు చేసింది.బోర్డుకు ఛైర్మన్‌గా వైద్య,ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు.మెంబర్ సెక్రటరీగా స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారి, మెంబర్‌గా వైద్య,ఆరోగ్య శాఖ నుంచి జెడీ(అడ్మిన్) స్థాయి అధికారిని ప్రభుత్వం నియమించింది.ఇప్పటి వరకు వైద్యులు, నర్సులు,పారా మెడికల్ సిబ్బంది నియామకంలో రాష్ట్ర,జోనల్, జిల్లాస్థాయి అధికారులకు వెసులుబాటు కల్పిస్తూ ఎపి మెడికల్ సర్వీస్ బోర్డును ప్రభుత్వం ఏర్పాటు చేసింది.బోర్డు ఏర్పాటుతో హెచ్‌వోడి,జోనల్, జిల్లా స్థాయి ఆస్పత్రులపూ మరింత దృష్టిని కేంద్రీకరించే వీలుంటుంది.ఎప్పుడు ఎర్పడిన ఖాళీలను అప్పుడే నియమించేలా ఇప్పటికే సీఎం జగన్ ఆదేశాలిచ్చారు.అందుకు అనుగుణంగా ఎపి మెడికల్ సర్వీసెస్ రిక్రూటమెంట్‌బోర్డు ఏర్పాటు చేసారు.

# దేశానికి విద్యావంతుడైన ప్రధాని కావాలి

## మోడీనుద్దేశిస్తూ కేజ్రీవాల్ వ్యంగ్యాస్త్రాలు

**భోపాల్, మార్చి 15:** ప్రధాని మోడీనుద్దేశిస్తూ ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశానికి చదువుకున్న ప్రధాని కావాలని కేజ్రీవాల్ అన్నారు. మధ్యప్రదేశ్‌లో జరిగిన ఓ ర్యాలీలో కేజ్రీవాల్ ఈ వ్యాఖ్యలు చేశారు. సిసోడియాను జైలుకు పంపిన రోజే ఈ దేశానికి విద్య ప్రాధాన్యత తెలిసిన వ్యక్తి ప్రధాని కావాల్సిన అవసరమున్నదని భావించానన్నారు. మధ్యప్రదేశ్‌లో తమ పార్టీ అధికారంలోకి వస్తే ఉచిత విద్యుత్, ఉచిత విద్య, ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం తాము అధికారంలో ఉన్న ఢిల్లీ, పంజాబ్‌ల్లో వాటిని అమలు చేస్తున్నామని తెలిపారు. కేజ్రీవాల్‌తోపాటు పంజాబ్ సిఎం భగవంత్‌మాన్ కూడా ర్యాలీలో పాల్గొన్నారు. మధ్యప్రదేశ్ ప్రజలు కాంగ్రెస్‌కు 45 యేళ్లు, బిజెపికి 30 యేళ్లు పాలించే అవకాశమిచ్చారు. తమ పార్టీకి ఓ అవకాశమివ్వాలని కేజ్రీవాల్ కోరారు. ఈ యేడాది చివరన మధ్యప్రదేశ్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. జైలుకు వెళ్లిన తమ మంత్రుల్లో ఒకరు ఢిల్లీలో విద్య కోసం, మరొకరు వైద్యం కోసం కృషి చేశారని కేజ్రీవాల్ అన్నారు. కరోనా సమయంలో ప్లేట్లు వాయించాలని ప్రధాని పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తు చేస్తూ..కేజ్రీవాల్ విమర్శలు గుప్పించారు. ప్రధాని స్థానంలో ఉన్న వ్యక్తి తక్కువ విద్యావంతుడు కావడం వల్లే ప్రజలకు అలాంటి సూచన చేశారని కేజ్రీవాల్ ఎద్దేవా చేశారు. అందుకే తాను విద్యావంతుడైన ప్రధాని అవసరాన్ని చెబుతున్నానన్నారు.

# వృద్ధిరేటు 16.2 శాతం

≫ ణాలు గణనీయంగా తగ్గాయన్నారు. వైఎస్సార్ జగనన్న కాలనీల్లో పేదలకు ఇళ్లు 30.65లక్షల ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీకి భారీ కేటాయింపులు,మౌలిక సదుపాయాల కోసం జగనన్న కాలనీలకు రూ.,32,900కోట్లు కేటాయించారు రైతు భరోసా కోసంరూ.27,063కోట్లు కేటాయించారు.పంటల బీమాకు రూ.6,872కోట్లు కేటాయించారు.ప్రతి నెలా ఒకటో తేదిన వైఎస్సార్ ఫించన్ కానుక కింద ప్రతి నెల 64,45లక్షల మందికి రూ.66,828.,79 కోట్లు పెన్షన్ పంపిణీకి కేటాయించారు. .వైఎస్సార్ నేతన్న నేస్తం కింద నేత కార్మికులకు ఏడాదికి రూ.24వేలు,81,783 మంది నేత కార్మికులకు రూ.788.5 కోట్ల పంపిణీకి కేటాయించారు, రూ.971 కోట్లతో ఆరోగ్య ఆసరా పథకం అమలుకు కేటాయించారు.జగనన్న చేదోడు ద్వారా 3,36లక్షల మందికి రూ.927,49కోట్లు పంపిణీకి కేటాయించారు.15.14 లక్షల ఎస్సీ 4.5 ఎస్టీ కుటుంబాలకు జగ్జీవన్ కింద200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నామన్నారు. శాసనసభలో రేపు ఆర్థిక ప్రణాళికను ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ప్రవేశపెడతారు.ప్రభుత్వం బడ్జెట్‌లోసంక్షేమంతో పాటు వ్యవసాయం, విద్య,వైద్యరంగాలకు ప్రాధాన్యత ఉంటుందంటున్నారు. సిఎం జగన్‌కు ఇది పూర్తి స్థాయి చివరి బడ్జెట్ కావడంతో 2.60లక్షల కోట్లు ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు.ఈ సారి బడ్జెట్‌లో జీఐసీ ప్రస్తావన కీలకం కానున్నది,ఈ సామాజిక ఆర్థిక సర్వే కార్యక్రమంలో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి,సిఎస్ జవహర్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

16-3-2023 గురువారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఫాల్గుణ మాసం, కృష్ణ పక్షం, కార్తె పూర్వాభాద్ర
నవమి మ.01-04; పూర్వాషాఢ రా.01-44
వర్జ్యం మ.12-13 ల 01-43
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ప్రత్యర్థుల వల్ల సమస్యలు. దూర ప్రాంత ప్రయాణ సూచన.

**వృషభం:** ఆరోగ్య సమస్యలుంటాయి. ఉద్యోగులకు శుభ యోగం.

**మిథునం:** రుణాలు లభిస్తాయి. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**కర్కాటకం:** ఖర్చులు అధికం. అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేయలేరు.

**సింహం:** విద్యార్థులకు శుభ యోగం. కుటుంబ గౌరవం వృద్ధి.

**కన్య:** సామాన్యంగా ఉంటుంది. ఉద్యోగులకు ఆశించిన ఫలితాలుంటాయి.

**తుల:** ఉద్యోగులకు బాగుంటుంది. ఆలోచనలు ఫలించే సూచనలున్నాయి.

**వృశ్చికం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**ధనుస్సు:** చోర భయం పొంచి వుంది. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి. దేశ సంచారం చేస్తారు.

**కుంభం:** స్త్రీల వల్ల సమస్యలుంటాయి. వివాదాలకు దూరంగా వుండండి.

**మీనం:** పాప కార్య చింతన మంచిది కాదని తెలుసుకుంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:15/03/23

DAY - SINGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 227723
2nd Prize Rs.7000/- 73528
3rd Prize Rs.3500/-
17367 19272 19586 24061 37591
43116 59210 66767 93063 95607
4th Prize Rs.200/-
0132 0314 1278 1838 7036 7299 7563
7996 8218 9875
5th Prize Rs.100/-
0285 1650 2828 3802 6139 7095 7314
8304 8755 9917
6th Prize Rs.50/-
0042 1715 2943 5065 6319 7490 8599
0064 1723 2974 5122 6452 7493 8765
0213 1729 3073 5248 6507 7548 8904
0366 1840 3091 5264 6537 7656 9031
0484 1893 3294 5355 6553 7726 9043
0557 1940 3309 5358 6599 7746 9045
0561 1972 3458 5424 6606 7810 9426
0716 1986 3524 5575 6734 7883 9659
1142 2179 3572 5581 6775 7989 9859
1239 2221 4012 5653 6836 8114 9879
1311 2457 4035 5693 6869 8196
1359 2537 4320 5730 6992 8200
1472 2644 4330 5763 7156 8273
1519 2774 4726 5906 7173 8311
1604 2856 4815 6234 7349 8378

DAY - KUIL SERIES Dr No:178
1st Prize Rs.100000/- 296256
2nd Prize Rs.7000/- 24064
3rd Prize Rs.3500/-
06338 13900 21041 23790 35177
58263 60861 76928 86533 89884
4th Prize Rs.200/-
0208 0488 0839 2821 5544 9026 9323
9545 9658 9908
5th Prize Rs.100/-
1230 2091 2856 4578 5007 6489 6663
6695 7798 9111
6th Prize Rs.50/-
0036 1239 3229 4184 5415 6581 8936
0046 1378 3259 4364 5450 6787 8981
0164 1490 3269 4368 5686 6866 9069
0250 1547 3272 4411 5697 6911 9166
0254 2267 3295 4464 5959 7005 9289
0314 2274 3345 4572 5978 7024 9318
0412 2355 3519 4666 6011 7162 9516
0516 2508 3610 4724 6014 7238 9849
0549 2584 3704 4816 6068 7519 9901
0857 2794 3882 4853 6211 7547 9954
0898 2840 3896 5056 6243 8147
0958 2944 3909 5101 6266 8242
1009 2979 3960 5197 6356 8388
1176 3004 3987 5252 6376 8666
1227 3172 4123 5310 6448 8825

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:15/03/23

DAY - ROSA SERIES Dr No:178
1st Prize Rs.100000/- 696574
2nd Prize Rs.7000/- 02733
3rd Prize Rs.3500/-
22945 25556 29701 46746 47243
60479 76948 78232 78659 79857
4th Prize Rs.200/-
1124 1522 1941 4235 5101 5547 5826
6815 7557 8697
5th Prize Rs.100/-
0332 0426 1993 4162 5440 6004 6404
7013 8106 9083
6th Prize Rs.50/-
0119 0908 1940 3975 6401 7577 9415
0141 0910 1951 4452 6415 7804 9494
0229 0941 2290 4455 6592 7942 9575
0287 1024 2320 4539 6604 8095 9581
0295 1098 2362 4574 6869 8252 9592
0392 1169 2521 4718 6898 8452 9648
0419 1367 2815 4891 6977 8499 9759
0563 1427 3049 4943 7149 8556 9834
0585 1514 3369 4985 7152 8654 9879
0674 1531 3386 4990 7153 8731 9920
0692 1615 3577 5596 7154 8824
0747 1741 3672 5690 7181 8894
0873 1794 3703 5765 7399 8940
0893 1867 3737 6013 7432 9126
0900 1908 3856 6189 7559 9216

DAY - DEAR SERIES Dr No:178
1st Prize Rs.100000/- 875631
2nd Prize Rs.7000/- 92819
3rd Prize Rs.3500/-
07631 10912 14384 17914 40621
47712 65429 66649 73078 83444
4th Prize Rs.200/-
2172 3100 5053 5087 5130 5288 5908
7259 8084 9689
5th Prize Rs.100/-
0850 1046 1922 3402 4966 5621 5755
7819 8028 9839
6th Prize Rs.50/-
0055 1631 2496 4213 5407 7158 8786
0056 1662 2509 4281 5434 7224 9132
0103 1717 2594 4283 5440 7228 9165
0234 1726 2624 4333 5544 7284 9231
0386 1734 3287 4385 5722 7445 9304
0490 1735 3429 4517 5745 7515 9394
0624 1802 3456 4703 5771 7749 9477
0682 1814 3572 4832 5976 8074 9647
0785 1931 3760 4964 6011 8182 9824
0901 1980 3840 5008 6422 8368 9872
0970 2002 3890 5011 6531 8374
1117 2079 3990 5093 6667 8377
1174 2105 4005 5203 6781 8495
1348 2165 4058 5322 6798 8527
1448 2284 4066 5401 7123 8675

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:15/03/23

DAY - THANGAM SERIES Dr No:178
1st Prize Rs.100000/- 924845
2nd Prize Rs.7000/- 02822
3rd Prize Rs.3500/-
21288 56834 60356 67447 74589
82008 82171 91970 95186 97086
4th Prize Rs.200/-
3167 3647 3750 3756 4676 5174 6754
8619 9234 9847
5th Prize Rs.100/-
0403 0830 2243 3751 4199 5857 6583
8295 8925 9763
6th Prize Rs.50/-
0165 1745 2942 4207 5345 7225 9191
0174 1776 2975 4220 5662 7270 9316
0457 2072 3030 4374 5694 7278 9418
0494 2099 3084 4408 5715 7322 9655
0594 2190 3101 4471 5800 7355 9688
0606 2241 3130 4570 6010 7597 9703
0675 2285 3322 4672 6162 7943 9768
0827 2317 3503 4749 6282 7949 9881
1013 2353 3556 4771 6307 8112 9899
1040 2375 3616 4914 6316 8366 9989
1053 2452 3617 5065 6523 8712
1173 2474 3645 5095 6555 9106
1377 2545 3761 5142 6729 9111
1661 2642 4015 5265 7044 9112
1734 2647 4082 5339 7205 9149

DAY - VAIRAM SERIES Dr No:37
1st Prize Rs.50000/- 316897
2nd Prize Rs.7000/- 85462
3rd Prize Rs.3500/-
34055 35978 36693 46613 52625
53713 60591 68723 70463 94036
4th Prize Rs.200/-
0109 1402 1712 1941 2138 4601 4776
5587 7873 8123
5th Prize Rs.100/-
1709 4044 4536 4604 4840 5125 5823
7317 7709 8048
6th Prize Rs.50/-
0072 1297 2409 4891 6318 7758 8973
0214 1299 2462 4926 6417 7849 9021
0217 1365 2815 5152 6433 7879 9208
0369 1699 3043 5160 6596 7970 9253
0422 1725 3084 5177 6636 8004 9264
0563 1745 3208 5220 6815 8015 9403
0764 1786 3489 5397 6915 8108 9560
0785 1804 3490 5667 6934 8251 9578
0798 1805 3925 5689 7220 8404 9619
0810 1841 4108 5900 7294 8434 9830
0825 1921 4167 5924 7373 8501
0872 2066 4264 5959 7381 8554
0938 2098 4749 5960 7491 8730
1031 2237 4859 6032 7503 8742
1054 2263 4877 6139 7511 8816

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:15/03/23

DAY - NALLANERAM SERIES Dr No:178
1st Prize Rs.50000/- 198964
2nd Prize Rs.7000/- 07077
3rd Prize Rs.3500/-
10304 10361 18900 34576 46753
47019 64544 71232 76337 90382
4th Prize Rs.200/-
2213 2260 2606 2954 3501 4098 5483
6797 9500 9860
5th Prize Rs.100/-
0233 0572 1447 3141 3403 3577 4143
7999 9153 9851
6th Prize Rs.50/-
0115 1392 2680 4585 6485 8087 9345
0170 1543 2714 4741 6507 8091 9391
0210 1605 2759 4829 6577 8097 9451
0358 1626 2822 5106 6711 8123 9494
0365 1713 2837 5190 6872 8152 9546
0456 1873 2903 5245 6931 8273 9563
0511 1912 2961 5562 6985 8525 9647
0625 1986 2979 5858 7004 8618 9772
0681 2011 2987 5895 7270 8686 9897
0725 2226 3197 5934 7368 8783 9982
0750 2265 3323 5965 7552 8922
0988 2365 3427 6066 7615 8936
1080 2484 3557 6126 7631 8969
1144 2566 3924 6224 7698 8985
1337 2629 4161 6394 7749 9154

DAY - MANI SERIES Dr No:37
1st Prize Rs.50000/- 434251
2nd Prize Rs.7000/- 44595
3rd Prize Rs.3500/-
01802 09679 11904 57758 70873
71168 81575 85851 87265 93270
4th Prize Rs.200/-
4489 5390 5500 5746 6362 7231 8112
8347 8875 9848
5th Prize Rs.100/-
0006 1275 2223 2977 3042 4147 4894
6275 8116 9633
6th Prize Rs.50/-
0072 1640 2794 4491 6132 7957 9051
0128 1669 2809 4567 6284 7960 9105
0326 1818 2870 4773 6380 7989 9545
0354 2134 3013 4945 6664 8144 9566
0465 2233 3049 4997 6773 8199 9710
0635 2296 3086 5005 7076 8261 9760
0671 2376 3374 5198 7208 8358 9832
0795 2445 3509 5228 7224 8487 9926
1081 2479 3730 5379 7359 8618 9955
1120 2490 3762 5484 7458 8636 9978
1218 2559 3802 5497 7459 8686
1299 2640 3999 5574 7602 8781
1359 2648 4148 5688 7735 8808
1465 2652 4194 5880 7805 8954
1612 2654 4263 6049 7889 9005

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:15/03/23

DAY - KUMARAN SERIES Dr No:178
1st Prize Rs.50000/- 253734
2nd Prize Rs.7000/- 54839
3rd Prize Rs.3500/-
01441 03189 06549 17048 25779
35157 46853 55974 71338 92023
4th Prize Rs.200/-
0626 3718 5061 7593 7854 8166 8210
8491 9260 9389
5th Prize Rs.100/-
1206 1678 2892 3191 3830 3862 4731
4875 7555 9678
6th Prize Rs.50/-
0192 1173 2409 3731 5599 7274 8945
0212 1275 2536 3851 5605 7371 8950
0270 1529 2714 4520 5773 7381 8992
0379 1543 2834 4548 5875 7416 9115
0503 1562 2943 4684 5967 7492 9203
0553 1605 2984 4749 6077 7998 9427
0575 1950 2991 5000 6084 8244 9559
0583 2101 3043 5092 6126 8302 9671
0588 2127 3276 5205 6325 8521 9691
0608 2138 3304 5213 6476 8585 9874
0609 2248 3407 5218 6656 8723
0669 2251 3515 5233 6676 8737
0845 2347 3559 5399 6679 8812
0929 2366 3574 5430 6782 8844
1103 2380 3714 5466 7016 8936

DAY - VISHNU SERIES Dr No:178
1st Prize Rs.50000/- 348867
2nd Prize Rs.7000/- 73428
3rd Prize Rs.3500/-
07409 24022 27811 40533 41696
52066 57074 74175 76192 86118
4th Prize Rs.200/-
0044 1835 2264 3322 5539 7032 7727
8342 9773 9790
5th Prize Rs.100/-
1093 2491 2501 4347 4543 4830 5444
5866 6806 8094
6th Prize Rs.50/-
0069 1109 2826 4171 6016 7857 9092
0127 1178 2979 4184 6019 7912 9145
0185 1223 3040 4316 6191 7968 9253
0193 1390 3073 4371 6215 8065 9277
0282 1844 3249 4388 6294 8118 9386
0364 1918 3371 4895 6436 8127 9409
0383 1932 3581 5067 6475 8183 9446
0393 1979 3618 5169 6689 8263 9494
0496 2440 3637 5230 6850 8315 9733
0549 2441 3711 5503 6870 8472 9980
0669 2488 3714 5635 7129 8523
0671 2492 3720 5653 7370 8625
0822 2534 3818 5675 7516 8739
0965 2558 3821 5876 7714 8851
1090 2560 3940 5882 7844 8928

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:15/03/23

SWARNALAXMI SERIES Dr No:178
1st Prize Rs.50000/- 831546
2nd Prize Rs.7000/- 24237
3rd Prize Rs.3500/-
13594 14569 24746 35561 39561
43957 45370 69348 83625 95644
4th Prize Rs.200/-
3161 4108 4859 6053 7063 7309 7554
8141 8281 9777
5th Prize Rs.100/-
0417 2216 3139 5136 5585 6255 7304
8291 8807 9942
6th Prize Rs.50/-
0009 1628 2961 4701 6034 7319 8626
0155 1634 2977 4785 6042 7340 8805
0270 1656 2989 4855 6056 7450 8870
0542 1740 3005 4861 6104 7479 8949
0709 1821 3070 4948 6115 7489 8978
0934 1842 3244 5038 6149 7516 9049
0983 1853 3249 5424 6281 7520 9166
1067 2020 3584 5447 6641 7563 9274
1325 2028 3650 5532 6654 7630 9604
1333 2058 3692 5695 6702 7704 9726
1344 2133 3780 5746 6703 7801
1357 2164 3897 5787 6737 8164
1465 2286 4092 5833 6878 8254
1499 2511 4297 5891 6929 8332
1618 2746 4392 5944 7121 8364

DAY - LION SERIES Dr No:37
1st Prize Rs.50000/- 685379
2nd Prize Rs.7000/- 96453
3rd Prize Rs.3500/-
18566 24576 24703 35143 49789
52343 74228 83752 84561 94648
4th Prize Rs.200/-
0258 0399 2094 4143 4712 5683 6372
7967 8863 9281
5th Prize Rs.100/-
0469 2377 2899 3068 3781 4614 4678
5913 5927 7703
6th Prize Rs.50/-
0086 2265 3648 5428 6739 8174 9109
0490 2287 3698 5473 6829 8240 9132
0711 2336 3751 5474 7139 8308 9381
0775 2385 3883 5977 7151 8386 9388
0800 2480 3901 6061 7196 8493 9450
1198 2870 3976 6070 7218 8517 9593
1282 3049 4026 6144 7244 8658 9600
1762 3069 4219 6311 7265 8717 9754
1828 3242 4350 6472 7305 8725 9781
1839 3292 4539 6479 7350 8749 9853
1850 3378 4871 6483 7541 8810
2081 3404 4967 6485 7565 8821
2083 3417 5147 6526 7577 8935
2154 3534 5181 6666 7585 8939
2222 3614 5225 6707 7900 9026



## 17న మెట్లోత్సవం

### 18న సప్తగిరి సంకీర్తనా గోష్టిగానం

**తిరుమల, మార్చి 15ప్రభాతవార్త ప్రతినిధి:** తాళ్ళపాక అన్నమాచార్యుల 520వ వర్ధంతి వేడుకల సందర్భంగా తాళ్ళపాక, తిరుమల, తిరుపతిలో జరగనున్న కార్యక్రమాలకు సంబంధించి గోడపత్రికలను బుధవారం టిటిడి పరిపాలన భవనంలో ఆవిష్కరించారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, ధార్మికప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాలరావు, అన్నమాచార్యప్రాజెక్టు సంచాలకుడు డాక్టర్ విభీషణ శర్మ పాల్గొన్నారు. ఈనెల 18వతేదీ నుంచి 1వరకు జరిగే ఈ కార్యక్రమాల్లో 17వతేదీ శుక్రవారం తిరుపతి అలిపిరి పాదాలమండపం వద్ద ఉదయం 6గంటలకు మెట్లోత్సవం జరుగుతుంది. 18వతేదీ శనివారం సాయంత్రం తిరుమల నారాయణగిరి ఉద్యానవనంలో కళాకారులతో "సప్తగిరి సంకీర్తనా గోష్టిగానం"నిర్వహిస్తారు. తిరుపతిలోని అన్నమాచార్యకళామందిరంలో 18న సప్తగిరి సంకీర్తనల గోష్టిగానం, 19నుంచి 21వరకు సాహితీసదస్సులు, సాయంత్రం సంగీత కార్యక్రమాలు జరగనున్నాయి. 18నుంచి 21వరకు తాళ్ళపాకలోని ధ్యానమందిరం, 108అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద సాయంత్రం 6.30 గంటల నుంచి 9.30గంటల వరకు సంగీతం, హరికథ కార్యక్రమాలు జరగనున్నాయి.

## కాపు యువతను రెచ్చగొట్టి లబ్ధిని పొందాలనే భ్రమలో పవన్

### -పేర్ని నాని

**విజయవాడ,మార్చి15,ప్రభాతవార్తప్రతినిధి:** కాపు యువతకు రెచ్చగొట్టి లబ్దిని పొందాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ భ్రమలో ఉన్నారని ఏపీ సమాచార శాఖ మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) అన్నారు.బందరులో జరిగిన జనసేన ఆవిర్భావ సభలో ఆయన ఏమీ మాట్లాడారో ఆలోచిస్తే ఆయన ఉద్దేశం ఏమిటో అర్ధమైందన్నారు. పవన్ నిన్నా మొన్నటి దాకా తనకు కులం లేదంటూ చెప్పుకొచ్చారన్నారు.ఇప్పుడు ప్రత్యేకించి జెఎస్పీ ఆవిర్భావ సభలో కాపుకులాలను రెచ్చగొట్టే స్థితికి ప్రయత్నాన్ని విపరీతం చేసారని ఆరోపించారు. కాపులను చంద్రబాబుకు ఊడిగం చేయమని పరోక్షంగా చెప్పారన్నారు.అందరు ఏకమైనా తమ వైకాంగ్రెస్ పార్టీని ఎదుర్కోలేరన్నారు.,బీసీ కార్పోరేషన్లు ఏర్పాటును ఆయన తప్పుపట్టారన్నారు.పలు కులాల పేర్లు పలు పర్యాయాలు ఎత్తారన్నారు.ఆయన ఎవ్వరికి ఏమీ చేయడం లేదంటూ ప్రస్తావించిన కులాలన్నింటికి అండగా ఉందన్నారు.తమను సీఎం జగన్‌కు బానిసలన్నట్లు పవన్ మాట్లాడారన్నారు.ఆయన చంద్రబాబుకు ఊడిగం చేస్తున్నారా? అని ప్రశ్నించారన్నారు. కాపులకు జగన్ అండగా నిలబడ్డారన్నారు. 60శాతం కాపులు జగన్‌తోనే ఉన్నారన్నారు.

## పద్మావతి ఆలయంలో శాస్త్రోక్తంగా క్షీరాధివాసం

**తిరుమల, మార్చి 15 ప్రభాతవార్త ప్రతినిధి:** చెన్నైనగరంలోని జిఎన్‌చెట్టి వీధిలో నూతనంగా నిర్మించిన పద్మావతి అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్ట, మహాకుంభాభిషేకంకార్యక్రమాల్లో భాగంగా బుధవారం సాయంత్రం క్షీరాధివాసం జరిపించారు. ఈ సందర్భంగా అమ్మవారి విగ్రహానికి విశేష అభిషేకాలు చేశారు. టిటిడి పాంచరాత్ర ఆగమ సలహాదారుడు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో వైదిక కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమాల్లో చెన్నై స్థానిక సలహామండలి అధ్యక్షుడు శేఖర్‌రెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒలు గుణభూషణ్‌రెడ్డి, విజయకుమార్ పాల్గొన్నారు.

# తీరని రిఫండ్ బెంగ!

## గది ఖాళీచేసి 21రోజులు కావస్తున్నా జమకాని నగదు




**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** సామాన్యభక్తులు బసచేసే 50,100 రూపాయలు అద్దె గదులనుంచి ప్రముఖులు వసతిపొందే 6,800రూపాయలు అద్దెగదుల వరకు తిరుమల తిరుపతి దేవస్థానం కాషన్ డిపాజిట్ రూపంలో భక్తుల నుంచి డిజిటల్ పేమెంట్స్‌రూపంలో నగదు స్వీకరిస్తోంది. ఈ నగదును గదిపొందిన భక్తులు తిరిగి ఖాళీచేసిన 48గంటల్లోపే డిపాజిట్ మొత్తం భక్తులఖాతాల్లోకి జమకావాలి. అయితే ఈ కాషన్‌డిపాజిట్ విధానం పునరుద్దరణ జరిగినప్పటినుంచి భక్తులకు డిపాజిట్ నగదు తిరిగి సకాలంలో జమకావడంలేదనే ఆరోపణలు, ఫిర్యాదులు అధికశాతం భక్తుల నుంచి వినిపిస్తోంది. 50,100 రూపాయలు అద్దె గదులకు సంబంధించి టిటిడి 500 రూపాయలు కాషన్ డిపాజిట్ వసూలుచేస్తుంది. ఆ పై అద్దెఉన్న గదులకు అంతే సమానంగా డిపాజిట్ స్వీకరిస్తుంది. గదిని ఖాళీ చేసిన సమయంలో భక్తులకు 48గంటల్లో ఈ డిపాజిట్ జమకావాలి. అయితే నెలరోజులు కావస్తున్నా భక్తుల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. హైదరాబాద్‌కు చెందిన ఓ కుటుంబం గతనెల 25న తిరుమలకు వచ్చారు. గదిని పొందారు. ఆ గదిని 26వతేదీ మధ్యాహ్నం ఖాళీచేసి వెళ్లారు. అయితే వీరికి ఇప్పటివరకు కాషన్‌డిపాజిట్ నగదు జమకాలేదనే ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా చాలామంది భక్తులకు రెండువారాలు అయినా డిపాజిట్ తిరిగి జమకాలేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చిన భక్తులు వసతి కోసం బుక్‌చేసుకున్న గదులకు సంబంధించి నగదు రీఫండ్ విషయంలో భక్తులు అయోమయం చెందుతున్నారు. సామాన్యభక్తులకు సౌకర్యాల కల్పనలో పెద్దపీట వేస్తున్నా, తిరుమలేశుని దర్శనాలు సులభతరం చేసినా గదులు పొందిన భక్తులు డిపాజిట్ నగదు రీఫండ్‌కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి వస్తోందని అధికశాతంమంది భక్తులు చెబుతున్నారు. భక్తులు గదులు ఖాళీచేసిన 48గంటల్లో వారివారి బ్యాంకు ఖాతాల్లోకి (గదుల కోసం డిజిటల్ పేమెంట్స్ చేసిన ఏటిఎం (డెబిట్/క్రెడిట్‌కార్డు)కార్డు దారుల అకౌంట్‌కు నగదు జమ చేయబడుతుందని అధికారుల వివరణ. గదులు పొందిన భక్తులు ఇష్టదైవాన్ని దర్శించుకున్నాక 24గంటల్లో గదులు ఖాళీచేయడం జరుగుతుంది. 50,100,250 రూపాయలు గదుల అద్దెకు 500 రూపాయలు డిపాజిట్ స్వీకరిస్తుంటారు. ఈ డిపాజిట్‌ను గది ఖాళీచేసిన 48గంటల్లో సంబంధిత భక్తులకు తిరిగి జమచేయాలి. అయితే చాలావరకు భక్తులకు తక్కువ మొత్తంలో డిపాజిట్ నగదు కూడా వారంరోజులు , ఆపై రెండు వారాలు సమయం కూడా పడుతుందని భక్తుల నుంచి వినిపిస్తున్న విమర్శలు. భక్తులకు వీలైనంత త్వరగా డిపాజిట్ నగదు తిరిగి జమచేసేలా చూడాలని భక్తులు టిటిడిని కోరుతున్నారు.

# నేడే ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్

**అనంతపురం, మార్చి 15 ప్రభాతవార్త బ్యూరో:** పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ గురువారం నుంచి ప్రారంభం కానుండటంతో గెలుపు ఎవరిదన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎన్నికకు సంబంధించి 49 మంది ఎన్నికల బరిలో నిలిచారు. 6 జిల్లాల పరిధిలో 2,44,307 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి 24 టేబుళ్లను అధికార యంత్రాంగం ఏర్పాటు చేసింది. అదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి 12 మంది అభ్యర్థులు బరిలో నిలవగా 25,884 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోగా కౌంటింగ్ కోసం 14 టేబుళ్లను అధికారులు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి 25, 884 మంది ఓటు హక్కు వినియోగించుకోవంతో గురువారం సాయంత్రం లోపు మొదటి ప్రాధాన్యత ఓట్లలో ఎవరైనా గెలిచారా లేదా అన్నది నిర్ణయం తేలే అవకాశం ఉంది. ఒకవేళ 50 శాతం ఓట్లు రాకపోతే ఎలిమినేషన్ ప్రక్రియ మొదలైనప్పటికీ ఒకరోజులోనే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితం తేలనుంది. మరోవైపు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 2 నుంచి 3 రోజులు కౌంటింగ్ ప్రక్రియ కొనసాగే అవకాశం కనిపిస్తోంది. అయితే పట్టభద్రులు స్థానానికి సంబంధించి వైఎస్సార్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డి, టిడిపి అభ్యర్థి రాంగోపాల్‌రెడ్డి, పిడిఎఫ్ అభ్యర్థి పోతుల నాగరాజుల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. అదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి వైఎస్సార్సీ అభ్యర్థి రామచంద్రారెడ్డి, పిడిఎఫ్ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డితో పాటు, ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, నారాయణరెడ్డిల మధ్య పోటీ తీవ్రంగా ఉంది. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల్లో రెండో ప్రాధాన్యత ఓట్లు గెలుపు ఓటములు నిర్ణయించే పరిస్థితి ఉండటంతో ప్రస్తుతం నిర్వహించిన ఎన్నికల్లో అభ్యర్థులు ముందుగా కేవలం మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎవరికి వారు తామే గెలుపొందుతామన్న ధీమాను వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సుదీర్ఘంగా జరిగే ఓట్ల లెక్కింపునకు సిబ్బందిని మూడు బ్యాచులుగా నియమించి నిరంతరాయంగా కౌంటింగ్ నిర్వహించేలా దాదాపు 400 మంది సిబ్బందిని పట్టభద్రుల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు చేశారు. అదే విధంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓట్ల లెక్కింపునకు రెండు బ్యాచులను ఏర్పాటు చేసి 167 మంది సిబ్బందిని కౌంటింగ్ కోసం నియమించారు.

# ఊహాజనిత జీవితంలోకి వెళ్లొద్దు

### లక్ష్యం చేరుకోవాలంటే ఇష్టంఉండాలి

### మీ తలరాతను మీరే రాసుకోండి

### ప్రముఖ సినీ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ

### ఎఎన్‌యులో అకడమిక్ ఎగ్జిబిషన్ ప్రారంభం



బుధవారం ఎఎన్‌యులో మాట్లాడుతున్న రామ్ గోపాల్ వర్మ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి15, ప్రభాతవార్త:** సంచలనాలకు కేంద్రబిందువుగా నిలిచే రామ్ గోపాల్ వర్మ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఇచ్చిన సందేశాలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయి. తన మాటలతో, సినిమాలతో, చర్చాగోష్టిలతో ప్రత్యేకతలను సంతరించకుంటున్న తరుణంలో ఆర్‌జివి మాటలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపాయి. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో అకడమిక్ ఎగ్జిబిషన్-2023ను బుధవారం ఆయన ముఖ్యఅతిధిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఊహాజనిత జీవితంలోకి వెళ్లొద్దని సూచించారు. యదార్థవంతంగా జీవించాలంటే ముందు కోరికలను అదుపు పెట్టుకోవాలని సూచించారు. కష్టం కంటే ఇష్టంతో చేసే పనిలో విజయాలు ఉంటాయని విద్యార్థులు నిత్యం పుస్తకాలతో చేసే కుస్తీతో కొంచెం ఇష్టం కూడా పెంచుకోవాలన్నారు. తనకు ఊహల్లో బ్రతకడం ఇష్టం ఉండదని, వాస్తవ జీవితాన్ని తాను అనుభవిస్తున్నట్లు పేర్కొన్నారు. తన ఇష్టం వచ్చిన విధంగా జీవించాలంటే తనకు నచ్చినట్లు ఉండటం ఉత్తమం అన్నారు. ఈక్రమంలో తన జీవితంలో ఓటమి గురించి ఎప్పటికీ భయపడలేదన్నారు. రామాయణం, ఇతిహాసం, మార్క్సిజం వంటి అంశాలపై తనదైన శైలిలో విద్యార్థులతో మాట్లాడారు. అపారమైన కోరికలను కలిగినవారు మోక్షం గురించి ఆలోచించరని అన్నారు. మీ తలరాతలను మీరే రాసుకోవాలని పేర్కొంటూ విద్యార్థులకు అడిగిన ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానాలు చెప్పారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వీసి ఆచార్య రాజశేఖర్ రామ్‌గోపాల్ వర్మను ఆధునిక తత్వవేత్తగా అభివర్ణించారు. తాను అనుకున్న విషయాలపట్ల సినిమాలు తీస్తూ ప్రత్యేక గుర్తింపును పొందారన్నారు. సమాజ సంబంధ అంశాలపై ఎప్పటికప్పుడు స్పందించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంలో 1984లో ఏఎన్‌యు అనుబంధ కళాశాలగా ఉన్న సిద్దార్థ ఇంజ నీరింగ్ కళాశాలలో పూర్తి చేసిన బి.టెక్ డిగ్రీ పట్టాను ఆర్‌జివికి అందజేశారు.

విద్యా, శాస్త్ర సాంకేతిక రంగాలలో విద్యార్థులు చొరవచూపాలని దేశ ప్రగతిని ప్రపంచం నలువైపులా విస్తరించేయాలని విద్యార్థులకు సూచించారు. అకడమిక్ ఎగ్జిబిషన్ కన్వీనర్ ఆచార్య కె.మధుబాబు మాట్లాడుతూ మానవత్వ సంక్షేమం కోసం ప్రపంచశాస్త్రం అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ ఎగ్జిబిషన్‌లో సృజనాత్మక ధోరణి విద్యార్థుల్లో పెంపొందించడమే ముఖ్యఉద్దేశ్య మన్నారు. సమసమాజ నిర్మాణానికి అవసరమైన ఆవిష్కరణలు వెలుగులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. మూడు రోజుల ఈ ఎగ్జిబిషన్‌కోసం 180 స్టాల్స్ ద్వారా 850 ప్రదర్శనలు ఏర్పాటుచేసినట్లు వివరించారు. ఎస్ఆర్ఎం వర్సిటీ ప్రో-వీసి ఆచార్య డి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగిఉన్న నైపుణ్యాలకు ఇటువంటి కార్యక్రమాలు నెలవుగా నిలుస్తాయన్నారు. అ కార్యక్రమంలో ఆయా కమిటీల కన్వీనర్లు, అధికారులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి సారె సంప్రదాయం

## ధార్మికతకు పెద్ద పీట

### చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు



నల్లగంగమ్మకు సారె అందిస్తున్న చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు,సభ్యులు

**శ్రీకాళహస్తి,మార్చి 15 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి దక్షిణ భారత దేశంలో ఎక్కడ ఉత్సవాలు జరిగినా సారె అందించే సరికొత్త సంప్రదాయాన్ని ప్రవేశ పెట్టినట్లు ధర్మకర్తల మండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. బుధవారం పట్టణం లోని బహాదూరుపేట నల్లగంగమ్మ అలయం జరుగుతున్న గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి సారె అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచభూత లింగాలు వెలసిన దివ్యక్షేత్రాలకు శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచిసారెను అందించే సంప్రదాయానికి శ్రీకారం చుట్టామన్నారు. గతంలో కేవలం ఆలయ పాలనకే పరిమిత మైనదని తాము గత మార్చి 1న బాధ్యతలు చేపట్టన తరువాత కొత్త సంప్రదాయాలకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్రంలోని ప్రధాన ఆలయాల్లో జరిగే మహోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి పట్టువస్త్రాలను, సారె అందించే సత్ సంప్రదాయాన్ని ప్రవేశ పెట్టామన్నారు. అంతేకాక పంచభూత లింగాల్లో ఒక్క వాయులింగేశ్వరుడు మాత్రమే అంధ్ర దేశంలో ఉందని మిగిలిన నాలుగు లింగాలు తమిళనాడులో వెలసి ఉన్నాయన్నాయని గత ఏడాదిగా అక్కడ జరిగే ఉత్సవాలకు పట్టు వస్త్రాలను శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి అందించి ఈ దివ్యక్షేత్రం ప్రాశస్త్యంను ఇనుమడింపజేయటానికి తమ వంతు కృషి చేసామన్నారు.

**శక్తి ఆలయాలకూ సారె:**

శ్రీకాళహస్తి నియోజకవర్గంలోనే కాకుండా తిరుపతి జిల్లాలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న జాతరలకు సారె అందించే సంస్కృతి సంప్రదాయాలకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రముఖ శక్తి ఆలయాలకు సారె అందించటం వల్ల ధార్మికతను విస్తృపరచటానికి మార్గం సుగమం అయ్యిందన్నారు.తనకు ధార్మిక సేవను నిర్వహించేందుకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అభినందనీయులన్నారు. అంతేకాక తన ధార్మికతను గుర్తించి స్థానిక శాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి పోరాడి తనకు చైర్మెన్‌గా పదవి అవకాశం కల్పించారన్నారు. ఆయనకు మంచిపేరు తీసుకురావటానికి రెండు శివరాత్రి బ్రహ్మోత్సవాలను నభూతో అన్నట్లు నిర్వహింపజేసామన్నారు.నల్లగంగమ్మ ఆలయంలో సారెను అందించి మూలవిరాట్టుకు అలంకరింపజేసామని చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వివరించారు.ఈ కార్యక్రమాల్లో దేవస్థానం ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్, వేదపండితులు వశిష్టశర్మ, ధర్మకర్తల మండలి సభ్యులు కొండూరు సునీత, పసల సుమతి, రమాప్రభ, లక్ష్మీ, ఆలయాధికారులు ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్, ఆలయ ఇన్స్పెక్టర్ హరియాదవ్, దఫేదార్ దాము,సుదర్శనం రెడ్డి,నాగరాజులు పాల్గొని సారెను నల్లగంగమ్మ కమిటి చైర్మెన్ కంఠా రమేష్‌కుఅందజేసారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ పెద్దలు స్వర్ణమూర్తి, పూల కృష్ణమూర్తి,నక్కా రాజేంద్ర, కొట్టే అనిల్ నరేష్,కొట్టే సత్యనారాయణ, పత్తిమణి తదితరులు పాల్గొన్నారు.



## ఏప్రిల్ 3నుంచి వెంకన్నకు వసంతోత్సవాలు

### 4న ఉదయం స్వర్ణరథం, ఆర్జితసేవలు రద్దు

**తిరుమల, మార్చి 15ప్రభాతవార్తప్రతినిధి:** వైఖానస ఆగమోక్తంగా కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామికి జరిగే నిత్య,వార,మాస,వార్షిక ఉత్సవ సేవల్లో అత్యంత విశిష్టమైన "వసంతోత్సవాలు" ఏటా నిర్వహిస్తారు. ఈ ఏడాది రానున్న ఏప్రిల్ 3వతేదీ సోమవారం నుంచి 5వతేదీ బుధవారం వరకు మూడురోజులపాటు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ప్రతి సంవత్సరం చైత్రశుద్ధ పౌర్ణమికి ముగిసేలాగా ఆలయానికి పశ్చిమాన ఉన్న వసంతమండపంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తారు. 3వతేదీ ఉదయం 7గంటలకు శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామి నాలుగు మాఢవీధులలో ఊరేగుతూ వసంతమండపానికి చేరుకుంటారు. ఇక్కడ వసంతోత్సవ నివేదనలు పూర్తయిన తరువాత తిరిగి ఉత్సవమూర్తులు ఆలయానికి చేరుకుంటారు. రెండవరోజు ఏప్రిల్ 4వతేదీ ఉభయదేవేరులతో కలసి స్వామివారు ఉదయం 8గంటల నుంచి 10 గంటల వరకు బంగారు రథాన్ని అధిరోహించి తిరుమాఢవీధులలో ఊరేగుతారు. అనంతరం వసంతమండపంలో అర్చకులు వసంతోత్సవాన్ని నిర్వహిస్తారు. చివరిరోజు ఏప్రిల్ 5వతేదీ శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామితో బాటు సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవర్లు, రుక్మిణీ సమేత కృష్ణస్వామి ఉత్సవమూర్తులు వసంతోత్సవ వేడుకల్లో పాల్గొని తిరిగిసాయంత్రం ఆలయానికి చేరుకుంటారు.

ఈ మూడురోజులు ప్రతిరోజూ మధ్యాహ్నం 2గంటల నుంచి 4గంటల వరకు స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు పాలు,తేనె, పెరుగు, చందనం, పసుపు, కొబ్బరిజలంతో స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. ప్రతిరోజూ సాయంత్రం 6గంటల నుంచి 6.30 గంటల వరకు ఆస్థానం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ వసంతోత్సవంలో వసంతమండపాన్ని సహజసిద్ద ప్రకృతి వనంగా తీర్చిదిద్దడంతోబాటు సుగంధపుష్పాలు, పండ్లు నివేదిస్తారు. ఈ ఉత్సవాలు సందర్భంగా ఆలయంలో 4వతేదీ మంగళవారం అష్టదళపాద పద్మారాధన, 3వతేదీ నుంచి 5వరకు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది.



## వైఎస్సార్సీ కార్యాలయానికి న్యూఢిల్లీలో భూమి కేటాయించండి

### కేంద్రమంత్రి హర్‌దీప్ సింగ్ పూరీని కోరిన వైఎస్సార్సీ ఎంపీలు

**విశాఖపట్నం మార్చి 15, ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం నిర్మాణానికి న్యూఢిల్లీలో స్థలం కేటాయించాలని కేంద్ర హౌసింగ్, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీని వైకాపా ఎంపీల బృందంకోరింది. రాజ్యసభ సభ్యులు, పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయి రెడ్డి, లోక్‌సభ ఫ్లోర్‌లీడర్ మిథున్ రెడ్డి ఆధ్వర్యంలో ఏంపీ బృందం బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి ఈమేరకు వినతిప్రతం అందించారు. కేంద్రమంత్రిని కలిసిన వారిలో ఎంపీలు సత్యవతి, ఎంవీవీ సత్యనారాయణ, మాధవ్, బెల్లన చంద్రశేఖర్. బ్రహ్మానంద రెడ్డి, తలారి రంగయ్య తదితరులు ఉన్నారు. అలాగే విజయ సాయిరెడ్డి కేంద్ర న్యాయ మంత్రి కిరణ్ రిజిజుని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసి ఏపికి సంబంధించి అనేక న్యాయపరమైన అంశాలపై చర్చించారు. తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమను కేంద్రమంత్రికి అందించారు.

## శాసనమండలిలో ఎమ్మెల్సీల సంతాప తీర్మానం

**సచివాలయం, మార్చి15, ప్రభాతవార్త:** ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందిన ఇద్దరు ఎమ్మెల్సీల మృతికి శాసన మండలిలో శాసన సభా వ్యవహారాల శాఖా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. దీనిపై మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు ఆమోదం తెలిపి వారిని గుర్తు చేసుకునేందుకు సభ్యులకు అవకాశం కల్పించారు. టీడీపీకి చెందిన బచ్చుల అర్జునుడు, వైఎస్సార్సీకి చెందిన చల్లా భగీరథ రెడ్డిలు అకాల మృతి చెందడం సభ్యులు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం 10వ శాసనసభా వివరాలను సభ్యులుగా వివరించి శాసనమండలి కార్యక్రమాలను గురువారానికి వాయిదావేశారు.

**బలహీనవర్గాలు పెద్ద దిక్కును కోల్పోయారు: విప్ వరప్రసాద్**

పార్టీపరంగా టిడిపిలో ఉన్నప్పటికీ బచ్చుల అర్జునుడు బలహీన వార్గల సమస్యలపై ముందుండే వారని ఆయన మృతి బలహీనవర్గాలకు తీరని లోటుగా ఎమ్మెల్సీ, విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్ తెలిపారు. అదే విధంగా చల్లా భగీరథరెడ్డికి చాలా రాజకీయ భవిష్యత్తు ఉండేదని మరి ముఖ్యంగా వైఎస్సార్సీకి భగీరథరెడ్డి మరణం తీరని లోటు అని.. గొప్ప నాయకుడిని కోల్పోయామన్నారు.

## ఇంటర్ పరీక్ష రాస్తుండగా గర్భిణికి పురిటినొప్పులు

### ఆసుపత్రికి తరలించిన నిర్వాహకులు

**పార్వతీపురం, మార్చి 15, ప్రభాతవార్త :** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియల్ మొదటి సంవత్సరం పరీక్షకు హాజరైన రెడ్డి దేవి అనే యువతికి పురిటి నొప్పులు వచ్చాయి. ఇది గమనించిన నిర్వాహకులు 108 వాహనంలో ఆసుపత్రికి తరలించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం పట్టణానికి చెందిన రెడ్డి దేవి అనే యువతి ఇంటర్ బైపీసీ చదివి వెటర్నరీలో శిక్షణ పొందింది. మళ్లీ దానికి సంబంధించిన కోర్సును అభ్యసిస్తోంది. ఈ నేప ధ్యంలో ఇంటర్ పరీక్ష రాస్తుండగా కడుపులో నొప్పి వచ్చింది.

పరీక్షా కేంద్రం నిర్వాహ కులు యువతిని 108 వాహనంలో జిల్లా ఆసుప త్రికి తరలించారు. దేవికి వైద్యప రీక్షలు నిర్వహి ంచిన ఆస్పత్రి సూప రింటెండెంట్ వాగ్దేవి పురిటి నొప్పులు ప్రారంభమై నట్లు నిర్ధారించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ రోజు నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమ య్యాయి. ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమ తించమనే నిబంధనతో విద్యార్థులు ఉరకలు పరు గుల మీద పరీక్షా కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్షలు రాసేవారిలో పెళ్లి అయిన మహిళలు కూడా ఉన్నారు. అయితే ఓ మహిళ 9 నెలల గర్భిణి పరీ క్షకు హాజరైంది. పరీక్షా సమయానికి అందరినీ లోపలికి పంపారు. అంతా హడావుడిగా లోపలికి వెళ్లారు. ప్రశ్నాపత్రం తీసుకుని ప్రశాంతంగా పరీక్ష రాస్తున్న సమయంలో అనుకోకుండా ఆమెకు పురిటినొప్పులు రావడం మొదలయ్యాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పోలీస్ శాఖ
అప్షన్ వేలం ప్రకటన
RC.No.S2/156/AP/OCTO/2017-22 తేది:13.03.2023
గుంటూరు జిల్లా,మంగళగిరి, వద్దేశ్వరం, రంగా కాంప్లెక్స్, #8-44 & 45. AP పోలీస్ డిపార్ట్‌మెంట్ (OCTOPUS) ఆపరేషన్స్, ADGP కార్యాలయంలో వివిధ నిరుపయోగ సేవల (125 ఐటమ్‌లు) డిస్పోజల్ నిమిత్తం బహిరంగ వేలం టీడ్స్ కోరబడుతున్నవి. బహిరంగ వేలం 17 మార్చి, 2023 ఉ.11.00 గం.లకు ప్రారంభించబడును. ఐటమ్‌ల తనిఖీ అదేరోజు ఉ.10గం.లకు. తదుపరి సమాచారానికి ఫోన్ నెం.9121102287 సంప్రదించండి.
సం/-. అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఆపరేషన్స్ (OCTOPUS),ఆం.ప్ర.మంగళగిరి.
DIPR.No.8069/CL/Advt/1/1/2022-23 తేది:15.03.2023

వార్త

ప్రజాస్వామ్యం, సోషలిజం రెండూ మార్గాలే కానీ గమ్యాలు కావు.

-నెహ్రూ

# అధికార వికేంద్రీకరణే పరిష్కారం!

గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామ స్వరాజ్యం లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత అన్నది ఒక ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలోకూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు, విధులు, ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గ్రామస్వరాజ్యం ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఎందరో పెద్దలు వక్కాణించారు. ఈ మేరకు పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి అనేక మార్పులు, చేర్పులు చేశారు. రాజ్యాంగాన్ని కూడా సవరణ చేశారు. కానీ అవన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. నిధులు, విధులు అనేవి స్థానిక సంస్థలకు అప్పగించడంలో ఈ పార్టీ, ఆ పార్టీ అని కాదు. ఎవరు అధికారంలో ఉన్నా మోకాలొడ్డుతున్నారనే చెప్పొచ్చు. వాస్తవంగా చూస్తే పంచాయతీరాజ్ వ్యవస్థకు తొలినాళ్లలో ఎన్నో అధికారాలు, నిధులు ఉండేవి. కానీ రానురాను ఒక వ్యూహం ప్రకారం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశారనే చెప్పొచ్చు. పంచాయతీరాజ్ వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు తాము శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు అధికారంలో ఉన్న పెద్దలు పదేపదే చెప్పుకుంటున్నారు. ఎన్నోకమిటీలు వేశారు. ఆ కమిటీలు దేశవ్యాప్తంగా పర్యటించి క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి స్థానిక సంస్థలను బలోపేతం చేయాల్సిన అవసరాన్ని గూర్చి పటిష్టమైన సిఫారసు చేశారు. కానీ అవన్నీ అటకెక్కించారు. పార్టీలతో ప్రమేయం లేకుండా పంచాయతీరాజ్ వ్యవస్థను అందరూ అంతోఇంతో పాడుపెట్టినవారే. తమ అధికారాలకు ప్రాబల్యానికి దెబ్బతగులుతుందనే భయమే ఇందుకు ప్రధాన కారణం. అన్నింటికంటే బాధాకరమైన విషయం ఏమిటంటే పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారానే రాజకీయ ప్రవేశం చేసి ఉన్నతస్థాయికి ఎదిగిన కొందరు నాయకులు కూడా పంచాయతీలను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడం బాధాకరం. పంచాయతీరాజ్ వ్యవస్థకు ఎంతో సుదీర్ఘ చరిత్ర ఉంది. చంద్రగుప్తుడికంటే ముందు గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. అప్పుడు కూడా గ్రామసభలు ఉండేవి. వాటి నిర్ణయాలకు ఆనాటి రాజరిక వ్యవస్థ కూడా ఎంతో ప్రాధాన్యత ఇచ్చేది. ప్రాచీన కాలం నుండి గ్రామవ్యవస్థ ఏదో ఒకరూపంలో మనదేశంలో కొనసాగుతూనే ఉన్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్‌రిప్పన్ స్థానిక సంస్థలకు ఒకప్రతిపత్తి కల్పించారు. స్వాతంత్య్రం తర్వాత మన నేతలు కూడా ఆ వైపు దృష్టిపెట్టారు. 1952లో మొదటి పంచవర్షప్రణాళికలో కేంద్రప్రభుత్వం కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు ప్రారంభించింది. దాదాపు వంద గ్రామాలను సుమారు లక్ష జనాభాతో యూనిట్‌గా ఏర్పాటుచేసి సామాజిక అభివృద్ధికార్యక్రమాలు చేపట్టారు. ఇలా కొంతకాలం జరిగిన తర్వాత ఇవి ఏమేరకు లక్ష్య సాధనలో ఉపయోగపడుతున్నాయి? ప్రజలకు మరింత దగ్గర చేసేందుకు ఏమైనా మార్పులు అవసరమా? అవసరమైతే ఎలాంటి మార్పులు చేయాలి? తదితర అంశాలపై అధ్యయనం చేసేందుకు 1957లో బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని వేశారు. ఆ బృందం దేశంలోని అనేక ప్రాంతాలు పర్యటించి సమగ్రంగా పరిశీలించిన అనంతరం 1958లో ఒక నివేదికను సమర్పించింది. గ్రామీణాభివృద్ధికి నిర్ణయాలు తీసుకునే అధికారం, స్వేచ్ఛ, స్థానిక సంస్థలకు ఉండాలని, అవి మూడంచెల విధానంలో ఉంటే బాగుంటుందని తదితర స్పష్టమైన సూచనలుచేసింది.ఆ సూచనల మేరకే మొదట రాజస్థాన్, ఆ తర్వాత అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మూడంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. 1964లో గ్రామ పంచాయతీల చట్టాన్ని తీసుకువచ్చారు.ఆ తర్వాత ఎన్నో కమిటీలు అధ్యయనాలు, నివేదికలను అందించాయి. దేశవ్యాప్తంగా ఒకేతరహా పంచాయతీరాజ్ వ్యవస్థ అమలులో ఉండాలన్న ఉద్దేశ్యంతో 73వ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు ఆమోదించింది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1994 మే 30 తేదీ నుండి ఈ చట్టం అమలులోకి వచ్చింది.ఐదంచెల విధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రాదేశిక నియోజకవర్గాలకు ఎంపిటీసీలు, జెడ్పీటీసీలని కొత్త పదవులు సృష్టించారు. ఒకపక్క వార్డుమెంబర్లు, సర్పంచులు, మండల అధ్యక్షులుండగా వీరు ఎవరికి ప్రాతినిధ్యం వహిస్తారో? అసలు వారు ఏమి చేయాలో ప్రజలకే కాదు వారికి కూడా రెండున్నర దశాబ్దాలు దాటిపోయినా తెలియకుండాపోయింది.ఇది ఓవర్లాపింగ్ అవుతుందని ఎంతమంది చెప్పినా ఆనాటిపాలకుల తలకెక్కలేదు. ఇక 73వ రాజ్యాంగసవరణ ప్రకారం స్థానిక సంస్థలకు అధికారాలు కేటాయించడానికి చేతులు రావడం లేదు. మరోకపక్క విద్యాకమిటీలు, సాగునీటి సంఘాలు, వనరుల రక్షణసమితులు అంటూ పంచాయతీలకుసమాంతరంగా ఏర్పాటు చేసి సర్పంచులను ఉత్సవవిగ్రహాలుగా మార్చారు.రాజ్యాంగం ప్రకారం వారికి కేటాయించిన 29 శాఖలకు సంబంధించి విధులు, నిధులు అప్పగించడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారు.ఇన్నేళ్లయినా ఇప్పటికీ అందులో సగం శాఖలకు సంబంధించి నిధులు, విధులు, అధికారాలు అప్పగించలేదనే చెప్పొచ్చు. అప్పగించిన వాటిలో కూడా చాలావరకు కాగితాలకే పరిమితమయ్యాయి. ఫలితంగా సర్పంచులు స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకొని నిధులు కేటాయించలేకపోతున్నారు. నిధుల కొరత సర్పంచులను అడుగుముందుకు వేయలేకుండా చేస్తున్నది. తాము పుట్టిన, పెరిగిన గ్రామానికి ఎంతో చేయాలనే తపన, ఆరాటంతో సర్పంచుగా ఎన్నికై, అప్పులు చేసి అభివృద్ధిపనులు చేపట్టి బిల్లులురాక, వడ్డీతోసహా అప్పులు చెల్లించాలనే ఒత్తిడులు పెరిగి ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయంటే ప్రజాస్వామ్యవాదులంతా ఆలోచించాల్సిన తరుణమిది.

> అసూయతో అలమటిస్తున్నప్పటికీ, అభినందించడం తప్ప మార్గాంతరం లేని పరిస్థితిని కల్పించడమే అసాధారణ ప్రతిభకు చిహ్నం.



రోజ్ షాకెల్ట్

> ప్రతి జీవరాశి తన ఆదాయానికి మించి జీవించాలన్న విశ్వవ్యాప్తమైన అంతర్గత తపనే ప్రగతికి మూలం.



శామ్యూల్ బట్లర్

## ప్రజావాక్కు



### వెకిలి వ్యాఖ్యలు తగదు!

రాష్ట్రమంత్రి దాడిశెట్టి రాజాగారు కాపులు, బిసిలు చంద్రబాబు పల్లకి మోయాలాలని వ్యాఖ్యానించడం సరికాదు. తెలుగుదేశం పార్టీ ఒక రాజకీయపార్టీ. ఆ పార్టీ విధానాలు నచ్చిన వారు వారికి మద్దతు ఇస్తారు. అలాగే నచ్చనివారు వ్యతిరేకిస్తారు. ఇక్కడ పల్లకీలు మోయడం ఏమిటి? అంటే దాడిశెట్టి రాజా జగన్ మోహన్‌రెడ్డి పల్లకీ మోస్తున్నారా? తునిలో రాజాకి ఓట్లు వేసినవారు రాజాపల్లకి మోస్తున్నారా? ప్రజలకు చేసింది ఏమీ లేక, ఇలా చచ్చు, పుచ్చు వ్యాఖ్యలతో ప్రజల్లో మరింత అభాసుపాలవుతున్నారు. ప్రజలు తగిన సమయంలో తప్పక గుణపాఠం చెబుతారు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పరిశోధనలకు విద్యార్థులు దూరం

ఉన్నత విద్య చదివే విద్యార్థుల సంఖ్య యేటా పెరుగుతున్నా వివిధ రంగాల్లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ-పిహెచ్‌డి కోర్సుల్లో చేరే విద్యార్థుల సంఖ్యక్రమంగా తగ్గుతుండడం ఆందోళన కలిగిస్తుంది. ఇటీవల కేంద్ర విద్యాశాఖ విడుదల చేసిన అఖిల భారత స్థాయిలో ఉన్నత విద్యపై సర్వే నివేదిక ఈ విషయాన్ని తేటతెల్లంచేస్తుంది. పిహెచ్‌డి చేసినవారికి సరైనఉద్యోగ అవకాశాలు లేనందువల్ల ఈకోర్సుల్లో చేరికలు తగ్గుతున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఈ కోర్సు పూర్తి చేసిన వారు నిరాశలోఉన్నట్లు తెలుస్తోంది.దీంతో పలు విశ్వవిద్యాలయాల్లో సీట్లు ఖాళీగా ఉంటున్నాయి. ఒకప్పుడు పిహెచ్‌డి సాధించడం గొప్ప గౌరవంగా భావించేవారు. ఇప్పుడు గౌరవంతోపాటు ఉపాధి కూడా ముఖ్యమైన భావనలో యువత ఉండటం వల్ల పరిశోధన చేసేందుకు విద్యార్థులు ముందుకు రావడం లేదు. ఈ విషయంలో యువతకు దిశానిర్దేశం చేసి భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు నిపుణులు కృషిచేయాలి.

-సి. చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు?

భారత్‌లో పెట్రోల్,డీజిల్ ధరలు రికార్డు స్థాయికి పెరిగాయి.అయితే ధరలు ఇలామండిపోవడానికి గత ప్రభుత్వాలతీరే కారణమని ప్రధానినరేంద్రమోడీ ఆరోపించారు. ఇంధన దిగుమతుల విషయమై గత ప్రభుత్వాలు తగినంత శ్రద్ధ తీసుకోకపోవడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందని, ఇప్పుడుదేశంలోని మధ్యతరగతి ప్రజలుభారం మోయాల్సి వస్తోందని ఆయన అన్నారు. మరి ఆర్థిక పరిస్థితులు, సంపద సృష్టిలో మా వాటాయేది? మరి మనం ఎక్కడున్నాం? మరి సగటు మనిషి ఆవేదన తీర్చేదెవరు.

-దాసండ్ల పోషమల్లయ్య, జగిత్యాలజిల్లా

### తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటును కోరుతూ ఎన్నో ఏళ్లుగా తమతమ వ్యాపారాలను, కుటుంబాలను పక్కన పెట్టి అనేక ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు నిర్వహించి అక్రమ కేసులు, బైండోవర్స్ అయిన ఉద్యమకారులను ప్రభుత్వం గుర్తించి వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.జార్ఖండ్‌రాష్ట్ర ఏర్పాటుకోసం ఉద్యమించిన ఉద్యమకారులను జార్ఖండ్‌ప్రభుత్వం గుర్తించిసముచిత స్థానం కల్పించిన విషయం తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వం కూడా అలాగే గుర్తించి ఉద్యమ కారులకు సముచిత స్థానం కల్పించాలి.

-ముడితనపెల్లి ప్రభాకర్, భూపాలపల్లిజిల్లా

### వారసత్వం లేనిదెక్కడ?

తమతండ్రుల ద్వారా పరిచయమైన హీరోలు సినిమా రంగంలో చాలామంది ఉన్నారు. ఆ రకంగా వచ్చిన హీరోలు తెలుగు సినిమా రంగంలో నిన్నమొన్నటి వరకు నటించారు. ఇప్పటికి అడపాదడప నటిస్తూ ప్రేక్షకులను మెప్పిస్తూనే ఉన్నారు. అలానే రాజకీయ రంగంలో నెహ్రూ కుటుంబానికి చెందిన వారుదేశాన్ని చాలా సంవత్సరాల పాటు పాలించారు. ఇప్పటికి కూడా నెహ్రూ కుటుంబానికి చెందిన వారు రాజకీయాలలో ఉన్నారు. వారిలానే ఇప్పుడు తెలుగు రాష్ట్రాలలో కెటిఆర్, జగన్, ఒడిశాలో నవీన్ పట్నాయక్‌లు మరికొన్ని రాష్ట్రాలలో ఇలాంటి వారు ఉన్నారు. అయితే వీరంతా తండ్రుల ద్వారా ఆయా రంగాలకు పరిచయమయ్యారు. కాని మంచి పేరు సంపాదించుకున్నది ప్రజల అభిమానాన్ని చూరగొన్నది మాత్రం తమ ప్రతిభ సమర్థతలతోనే.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### అంబులెన్సుల నిర్వహణ లోపభూయిష్టం!

రాష్ట్రంలో 108 అంబులెన్స్ సేవలు నానాటికీ తీసికట్టుగా ఉంటున్నాయి.వాహనాలు మరమ్మతులకు నోచుకోక, నిర్వహణ సరిగా లేక మూలన పడుతున్నాయి. ప్రమాదాలకు లోనైనవారు వాహనాలు సమయానికి రాక ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.అంబులెన్స్ సిబ్బందికి వేతనాలు కూడా సక్రమంగా ఇవ్వని దుస్థితి నెలకొంది. పాలకుల ప్రచారఆర్భాటంతప్పితే క్షేత్రస్థాయిలో సేవలుపూర్తిగా క్షీణించాయి. అసమర్థ, అవగాహనారాహిత్య పాలనతో ప్రజలు తీవ్ర నిరాశ, నిస్పృహలకు లోనవుతున్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సౌకర్యాలను ప్రభుత్వాలు కల్పించినప్పుడే ప్రభుత్వాలపై ప్రజలకు విశ్వాసం కలుగుతుంది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రోడ్డు ప్రమాదాలకు కారకులెవరు?

**ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ప్రమాదాలు, మృతుల సంఖ్య తగ్గడం లేదు. అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల బతుకులు గాల్లో కలిసిపోతున్నాయి. ముఖ్యంగా జాతీయ రహదారులు గల పరిసర ప్రాంతాల్లో ప్రమాదాల సంఖ్య ఎక్కువగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రమాదాల నివారణ కోసం జాతీయ,రాష్ట్ర రహదారులపై రోడ్ సేఫ్టీ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసింది. అంతేకాకుండా లేజర్ గన్స్, స్పీడ్ గన్స్, బ్రీత్ ఎనలైజర్, ఫస్ట్ ఎయిడ్ వైద్యం సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. రోడ్డు భద్రతలో భాగంగా అనేక అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ నిత్యం వాహన తనిఖీలను చేస్తూ కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేస్తున్నది. ఇలా చేయడం వల్ల గతం కంటే ప్రమాదాలను కొంతవరకు నివారించగలిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వమే కాకుండా వాహనదారులు ఎవరికి వారే స్వచ్ఛందంగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరగవు.**

మోటె చిరంజీవి

అతివేగం హానికరం. భద్రతా నియమాలు పాటించు భరోసాగా జీవించు. ఏంటి కొటేషన్లు చెబుతున్నారు అనుకుంటున్నారా? రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ఈ మాట చెప్పవలసి వస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా యేటా రహదారి ప్రమాదాల్లో 13 లక్షలమంది చనిపోతుంటే, అయిదు కోట్లమంది క్షతగాత్రులవుతున్నారు. ప్రతి మూడు నిమిషాలకో మరణం జరుగుతోంది.ప్రపంచంలో అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరిగే దేశం మనదే. ప్రగతి భాగ్యరేఖలైన రహదారులు ప్రతిరోజూ నెత్తురోడ్డుతున్న దేశం మనది. దేశీయ రహదారుల పొడవు 47లక్షల కిలోమీటర్లు. 27 శాతానికిపైగా రోడ్డు ప్రమాదాలు నేషనల్‌హైవేల మీదనే నమోదవుతున్నాయి. రోజుకు పాతికమంది పద్దెనిమిదేళ్లలోపు పిల్లలు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్న దేశం మనది. రహదారి ప్రమాదాలు, రహదారి మీద సంభవించే ప్రమాదాలను రహదారి ప్రమాదాలు అంటారు. రహదారి ప్రమాదాలలో సాధారణంగా వాహనాలు ఒక దానికొకటిగాని, లేదా రహదారి మీద నడిచే పాదాచారుల్ని లేదా జంతువుల్ని ఢీకొట్టడం ద్వారా జరుగుతున్నాయి. రహదారి ప్రమాదాల వలన రహదారి మీద ప్రయాణించే ప్రయాణికులకు, జంతువులకు గాయాలు, కొన్ని సందర్భాలలో మరణాలు సంభవిస్తాయి. వాహనాలకు నష్టం జరిగిన సందర్భాలు ఉన్నాయి. ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడటం, హెల్మెట్ ధరించకపోవడం, సైలెన్సర్లు తీసేసి భారీ శబ్దంతో హారన్‌లు మోగించుకుంటూ ఆకతాయిల్లాగా వాహనాలు నడపడం, ట్రాఫిక్ పోలీసులతో తగాదాకు దిగడం అలవాటైపోయింది. రహదార్లు బాగుండవు. సిగ్నలింగ్ వ్యవస్థ సరిగా పనిచేయదు. పాదచారులకు కేటాయించిన ఫుట్‌పాత్ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ప్రమాదాలకు గురవుతున్నారు. కేంద్ర రోడ్డురవాణా, రహదారుల మంత్రిత్వశాఖ ప్రతీ సంవత్సరం దేశంలో జరిగే రోడ్డు ప్రమాదాలకు సంబంధించి ఒక నివేదికని విడుదల చేస్తుంది. లేటెస్ట్ ఆక్సిడెంట్స్ ఇన్ ఇండియా 2019 రిపోర్టు ప్రకారం 2019 సంవత్సరంలో దేశం మొత్తంలో 4,49,002 రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. గత పది సంవత్సరాలతో పోల్చుకుంటే 2019లోనే ఈ సంఖ్య తక్కువగా ఉంది. 2019లో 63 శాతం నుంచి 73 శాతం రోడ్డు ప్రమాదాలకు, అలాగే 62 శాతం నుంచి 70 శాతం రోడ్డు ప్రమాదాల మరణాలకు అతివేగం కారణం. 2020-2023 మధ్య కాలంలో రోడ్డు ప్రమాదాల మరణాల రేటు గతం కంటే మూడు శాతం నుండి ఐదు శాతం ఎక్కువ పెరిగింది. మద్యంసేవించి వాహనాలు నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, రెడ్‌లైట్ బ్రేక్ చేయడం, డ్రైవింగ్ చేస్తున్న సమయంలో మొబైల్ వినియోగం, మొదలైన ఇతర కారణాలు కూడా రోడ్ ఆక్సిడెంట్లకి దారి తీస్తున్నాయి. చాలా ప్రమాదాలు ర్యాష్ డ్రైవింగ్, మితిమీరిన వేగం వల్ల జరుగుతున్నాయి. పెరుగుతున్న జనాభా, వలసల కారణంగా నగరాల్లోని రోడ్లన్నీ వాహనాలతో దట్టంగా మారుతున్నాయి. ఇరుకైన రోడ్లు ప్రమాదాలకు దారితీస్తున్నాయి. రోడ్డు ప్రమాదాల సమస్యపై ప్రభుత్వం తక్షణమే వ్యవహరిస్తుంది. అయినప్పటికీ టోల్ పెరుగుతూనే ఉంది.చాలా సందర్భాల్లో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వ్యక్తులే రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్నారు.ఇరవై ఒకటవ శతాబ్దం ప్రారంభం నుండి భారతదేశంలో రోడ్లు సరిగా వేయబడ్డాయి. హైవేలు, ప్రధాన రహదారులు మంచి నాణ్యతతో



ప్రమాదాలు సంభవించే అవకాశాలు నివారిస్తాయి. అయితే అసాధారణమైన సందర్భాల్లో, ఇతర వైఫల్యాల కారణంగా వాహనాలు మీడియన్‌లు లేదా డివైడర్‌లను ఢీకొట్టి ప్రాణాపాయంకలిగిస్తాయి. రోడ్డు ప్రమాదాల జరగడానికి మద్యం తాగి వాహనాలు నడపడం మరో కారణం.ఈ బాధ్యతారహిత పౌరులు ప్రమాదాలకు కారణం కావడమే కాదు అదే సమయంలో వారు దాని బారినపడుతున్నారు. అనుభవం లేని వాహనాలు నడిపేవారు కూడా ప్రమాదాలకు కారణమవుతున్నారు. ఇవి కాకుండా మనదేశంలో జరుగుతున్న మొత్తం ప్రమాదాల్లో దాదాపుయాభైశాతం ర్యాష్ డ్రైవింగ్ వల్లనే జరుగుతున్నాయి. ఓవర్ స్పీడ్‌వేగం పరిమితులు దాటి వెళ్లడం ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం. రోడ్డు ప్రమాదాల్లో 70 శాతానికిపైగా మితిమీరిన వేగం వల్లే జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాల వల్ల 65శాతం మరణాలు సంభవిస్తున్నాయని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. రోడ్డు ప్రమాదాల మరణాలలో ఆరు శాతానికిపైగా క్రమశిక్షణారాహిత్యం కారణంగానే సంభవిస్తున్నాయి. డ్రైవర్ తన వాహనాన్ని తన సొంత లేన్‌లో ఉంచడం విఫలమైతే వారు ఇతర వాహనాలను ఢీకొట్టే ప్రమాదం ఉంది. జంపింగ్ రెడ్‌లైట్లు, ట్రాఫిక్ లైట్లు ట్రాఫిక్ ప్రవాహాన్ని మెరుగ్గా నడిపించడంలో, ప్రమాదాలను నివారించడంలో సహాయపడతాయి. కొంతమంది డ్రైవర్లు, సమయం లేదా ఇంధనాన్ని ఆదా చేసేందుకు, ట్రాఫిక్ లైట్ ఎరువు రంగులో ఉన్నప్పటికీ, వారి, ఇతరుల ప్రాణాలను పణంగా పెట్టి డ్రైవ్ చేస్తూనే ఉన్నారు. మద్యం తాగి వాహనాలు నడపడం రోడ్డు ప్రమాదాలకు మరో ప్రధాన కారణం. డ్రైవింగ్‌కు చాలా ఏకాగ్రత, శీఘ్ర ప్రతిచర్యలు అవసరం.ఆల్కహాల్ తీసుకోవడం వల్ల మన ఇంద్రియాలు, అభిజ్ఞా సామర్థ్యాలు మొద్దుబారిపోతాయి. ప్రాణాంతకమైన కారు ప్రమాదాలు జీవితకాల వైకల్యాలకు కారణమవుతాయి. మొబైల్ ఫోన్‌లను ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేస్తారు. దీనివల్ల అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. డ్రైవింగ్ చేసేటప్పుడు ఏదైనా ఇతర కార్యకలాపాలకు దూరంగా ఉండాలి. ఫోన్‌లో మాట్లాడడం వల్ల ప్రమాదాలు జరగడం ఖాయం. యేడాదికి 1,50,000 మంది రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని, రానున్న రోజుల్లో మరణాలను తగ్గిస్తామని బ్రెజీలియా కన్వెన్షన్ తీర్మానంపై భారత ప్రభుత్వం సంతకం చేసింది. మరణాలను తగ్గించడానికే ఎం.వియాక్ట్-1988 సవరణ బిల్లును ముందుకు తెచ్చామని చెప్తున్న కేంద్రప్రభుత్వం రోడ్డు భద్రతకు సంబంధించి ఏ ఒక్క చాప్టర్‌ను అందులో చేర్చలేదు. వ్యక్తిగత వాహనాల సంఖ్యతగ్గించడానికి ప్రధానంగా ప్రజారవాణా సంస్థను అభివృద్ధిచేయాలి. నిర్దిష్ట సమయాలలో ప్రజారవాణా వాహనాలను మాత్రమే అనుమతించాలి.రోడ్ల సామర్థ్యానికి తగినట్లుగానే వాహనాలను నియంత్రించాలి. హైవేలన్నింటిలో రోడ్ల విభజన అమలు చేయాలి. యూటర్న్‌లు, లింక్ రోడ్స్ వద్ద బోర్డులు, ఇండికేటర్లు ఏర్పాటు చేయాలి. డ్రైవర్లకు ఒత్తిడి తగ్గించడానికి అధిక పనిగంటల నుండి నియంత్రణ ఉండాలి. హైవేలలో ప్రతి వంద కిలోమీటర్లు హోటళ్లు, రెస్టారెంట్లు ఏర్పాటు చేయాలి. రోడ్డు భద్రతా ప్రాధాన్యత,ట్రాఫిక్ రూల్స్‌ను ఐదవ తరగతి నుంచి పాఠ్యాంశంగా చేర్చాలి. ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకుంటున్నా ప్రమాదాలు, మృతుల సంఖ్య తగ్గడం లేదు. అతివేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల బతుకులు గాల్లో కలిసిపోతున్నాయి. ముఖ్యంగా జాతీయ రహదారులు గల పరిసర ప్రాంతాల్లో ప్రమాదాల సంఖ్య ఎక్కువగా కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రమాదాల నివారణ కోసం జాతీయ,రాష్ట్ర రహదారులపై రోడ్ సేఫ్టీ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసింది. అంతేకాకుండా లేజర్ గన్స్, స్పీడ్ గన్స్, బ్రీత్ ఎనలైజర్, ఫస్ట్ ఎయిడ్ వైద్యం సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. రోడ్డు భద్రతలో భాగంగా అనేక అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ నిత్యం వాహన తనిఖీలను చేస్తూ కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేస్తున్నది. ఇలా చేయడం వల్ల గతం కంటే ప్రమాదాలను కొంతవరకు నివారించగలిగింది. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రభుత్వమే కాకుండా వాహనదారులు ఎవరికి వారే స్వచ్ఛందంగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరగవు. ●

# నిర్బంధ శిబిరాలుగా మారుతున్న విద్యాలయాలు!

ఐ.పి.రావు

తల్లిదండ్రులు తమ పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించే నిమిత్తం ముక్కుపచ్చలారని వయసులోనే అనగా నిండా మూడు సంవత్సరాల వయస్సు నిండకుండానే ప్రైవేట్ పాఠశాలల్లో చేరిపిస్తూ,రెండు ఇంగ్లీష్ మాటలు, నాలుగు రైమ్స్ చెబుతుంటే మురిసిపోతూ వేలు, లక్షల రూపాయలు కడుతూ చాలా మంది తమ జీవితాలను గడుపుతున్నారు. అమ్మానాన్నల ప్రేమ, అనురాగానికి చిన్నతనం నుంచే దూరం అవుతూ,బాల్యం నుంచే మార్కులు, గ్రేడులే లక్ష్యంగా జీవిత ప్రయాణం కొనసాగుతోంది. ఇక ఉన్నత విద్య, ఇంటర్మీడియేట్ విద్య వచ్చేనాటికి రోజుల్లో దాదాపు పద్దెనిమిది గంటలపాటు రెగ్యులర్ సిలబస్‌తోపాటు, రకరకాల ప్రత్యేక పరీక్షలు పేరుతో ప్రత్యేక క్లాసులు నిర్వహిస్తారు.విద్యార్థుల మధ్య పోటీ మొదలవుతుంది. కొన్ని సందర్భాల్లో తీవ్రమైన ఒత్తిడి పెరుగుతుంది. అదే సమయంలో ఉపాధ్యాయుల ఒత్తిడి పెరుగుతుంది. మానసిక ఆరోగ్యంపై తీవ్రమైన ఒత్తిడి వల్ల ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. చదువు అనేది అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. అనగా ఒక వ్యక్తి శారీరక మానసిక ఆరోగ్యం మీద, పరిసరాల మీద ఆధారపడి ఉంటుంది. అదే సమయంలో అభ్యసనా ప్రక్రియలపై ఆధారపడి ఉంటుంది అని గ్రహించాలి. ఈ విషయాలు అందరు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు గ్రహించాలి. ప్రస్తుతం చదువులు అన్ని మార్కులు, గ్రేడులే లక్ష్యంగా చేసుకుని సాగుతున్నాయి. దీనికోసమే చాలా మంది. పేద, మధ్యతరగతి ప్రజలు తమ ఆస్తులను సైతం అమ్ముకుని తమ పిల్లలను చదివిస్తున్నారు. ఈ పరిస్థితిని మంచి లాభసాటి వ్యాపారంగా ప్రైవేట్ విద్యాసంస్థలు సొమ్ము చేసుకుంటున్నారు. అదే సమయంలో ప్రస్తుతం ఉన్న నిబంధనలకు విరుద్ధంగా అనేక నూతన బ్రాంచ్‌లు, చిన్నచిన్న ఇరుకు గదుల్లో,నగరాలు, పట్టణాలు నడిబొడ్డున నెలకొల్పుతున్నారు. ఆటస్థలాలు లేని ప్రైవేట్ విద్యాసంస్థలు ఎన్నో కనబడుతుంటాయి. ఏ ప్రభుత్వాలు వచ్చినా, ఇటువంటి ప్రమాణాలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలపై సరైన చర్యలు తీసుకోవడం లేదు. అదే సమయంలో హాస్టల్లో చేరిపించడం వల్ల విద్యార్థి ఆరోగ్య పరిస్థితిపై దృష్టి సారించకుండా, విశ్రాంతి లేకుండా రోజంతా చదివించే పరిస్థితి నెలకొంది. ఇదే ప్రస్తుతం అత్యంత ప్రమాదకరమైనదిగా మారుతుంది. నిర్బంధంగా చదివించే పరిస్థితి ఏర్పడింది.



విద్యార్థులకు శారీరక మానసిక ఉల్లాసం ఆనందం లేకపోవడం వల్ల తరచూ అనారోగ్యాలకు గురవుతున్నారు. పోటీలు,ర్యాంకులు సాధన మధ్యే కొన్ని బాల్యజీవితాలు దుర్భరం అవుతున్నాయి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల చదువులు, కేవలం డబ్బు సంపాదించడం కోసమే అన్న ధోరణి నుంచి బయటపడాలి. ర్యాంకులు, గ్రేడ్‌లు అనే భావన నుంచి బయటపడాలి. ప్యాకేజీలు చూసి మురిసిపోతున్నారు. ఇది ఏమాత్రం శ్రేయోస్కరం కాదు. ప్రైవేట్ విద్యాసంస్థలు, హాస్టల్ నిర్వహణపై తరచూ తనిఖీ చేయాలి. అక్కడ ఉన్న వాస్తవ పరిస్థితిపై దృష్టి సారించాలి. ప్రభుత్వనిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా? లేవా? అని సరిచూడాలి. పాఠశాలలు, కళాశాలలు పనిగంటలు, పని దినాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. అధికారులు కూడా నూతన ప్రైవేట్ విద్యాసంస్థలు మంజూరు చేసే సమయంలో తూ.చ తప్పకుండా నిబంధనలు పాటిస్తూ, అనుమతులు మంజూరు చేయాలి. విద్యావైద్య అధికారులు, సంక్షేమ శాఖ అధికారులు, జిల్లాశాఖ అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలి. దేశ భవిష్యత్తుకు యువతే ఆధారం. అటువంటి యువత విద్యాసంస్థల నుంచే ఉద్భవిస్తారు. కావున విద్యాలయాలు వికాసం కోసం పాటుపడేవిగా ఉండాలి కానీ విద్యార్థులకు నిర్బంధ నిలయాలుగా, జైళ్లగా ఉండరాదు. ఆత్మహత్యలకు నిలయాలుగా ప్రైవేట్ విద్యాసంస్థలు మారడం అత్యంత బాధాకరమైన విషయం. ఇదే సమయంలో ప్రభుత్వ హాస్టల్స్, గురుకులాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు కూడా తనిఖీలు నిర్వహించాలి. భవిష్యత్తులో ఇటువంటి పరిస్థితులు ఏర్పడకుండా ఉండాలంటే విద్యాసంస్థలు యాజమాన్యాలు కూడా తగిన నిర్ణయాలు తీసుకోవాలి. ప్రభుత్వాలు, అధికారులు సరైన చర్యలు చేపట్టాలి. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల చదువులు, భవిష్యత్తుపై అత్యాశకు పోకుండా,వారి సామర్థ్యాన్ని బట్టి భవిష్యత్తు తీర్చిదిద్దుకునే అవకాశం కల్పించాలి. అప్పుడు మాత్రమే ఈ ఆత్మహత్యలు ఆగుతాయి అని గ్రహించాలి. విద్యార్థుల్లో కూడా ర్యాగింగ్ వంటి వాటిపై ఉక్కుపాదం మోపాలి. సరైన అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. కొంతమంది రాజకీయ నాయకుల ఆధ్వర్యంలోనే కొన్ని పేరుపొందిన ప్రైవేట్ విద్యాసంస్థలు ఉండటం వలన సరైన అజమాయిషీ చేయడానికి వీలులేని పరిస్థితులు ఉండటం గమనార్హం. ఏదిఏమైనా ప్రభుత్వాలు, అధికారులు విద్యార్థుల భవిష్యత్తు కోసం అన్ని రకాల విద్యాసంస్థలను తరచూ తనిఖీలు నిర్వహించాలి. లోటుపాట్లు సరిచేయాలి. భవిష్యత్తులో భారత్ పట్టుకొమ్మలు మన విద్యార్థులే అని గ్రహించాలి. ●

# భాషతోనే మానవ మనుగడ వికాసం

బి.లలితానంద ప్రసాద్

మానవ పరిణామక్రమంలో భాషల ఆవిర్భావం, పురోగతి, వికాసంలో మనిషి సమగ్ర అభివృద్ధిలో ఇతోధికంగా దోహదపడ్డాయి. భావ పంపిణీ, మార్పిడి, వినియోగంలో భాషారహిత మానవ మనుగడ దుస్సాధ్యం. ప్రాణులన్నింటిలో మనిషి తన ప్రత్యేకతను, విశిష్ట ఆధిక్యతను ప్రదర్శించడంలో భాషదే కీలకస్థానం. మనిషి తన నిరంతర జిజ్ఞాసతో తన జీవనం అర్థవంత, ఆనందకర, ప్రయోజన, ప్రగతిశీలకై సృష్టించుకున్న కళలు, తత్వం, శాస్త్రం లాంటివన్నీ భాషా సమ్మిశ్రయాలే. అందువల్లనే ఆయా ప్రాంతాలలో, కాలాల్లో సంస్కృతుల్లో భాష అంతర్భాగం. విశ్వవ్యాప్తంగా భాష రెండు రకాలు. ఒకటి మౌఖికం. రెండోది లిఖితం. అలాగే మరో రెండు విభాగాలు. ఒకటి స్వభాష, మరొకటి పరభాష. స్వభాష మాతృభాష లేక అమ్మభాష. ఎవరికైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా ఈ మాతృభాష సరైనది. సమంకాగలిగింది లేదు. ఉండదు. మాతృమూర్తి, మాతృదేశంలో అనుసంధించబడి ఉండడం వలన ఎవరి మాతృమూర్తి భూమివారికి ఎంత ఉన్నా వారికి వారి ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం అంత గొప్పది. మాతృభాష అటువంటిది. అది హృదయభాష. మాతృభాష ప్రతి ఒక్కరికి పుట్టక ముందు నుండే అబ్బుతుంది. తల్లి గర్భంలో ఉన్నప్పుడు తల్లి రక్తం, శ్వాసతోపాటు ఆ అమ్మ అమృతమయ భాషను అంతర్లీనంగా వించుకుంటాడు బిడ్డ. అంతర్లీన అమృతపు అంతర్జ్యోతిలో వెలుగులు ఎన్నడూ మృతం కావు. కాబట్టి ఏ బిడ్డ అయినా పసిప్రాయంలో మాతృభాష వాడకంలో ఎలాంటిప్రయాస లేకుండానే అలవోకగా మాట్లాడగలుగుతారు. జన్మతోపాటు తల్లి బిడ్డకు ఇచ్చే దివ్యవరప్రసాదం మాతృభాష. తల్లి స్తన్యం గ్రోలి పెరిగే ప్రతిబిడ్డ తల్లిభాషను అనుదినం గ్రోలుతుంటాడు. అందుకే అమృతతుల్యమైన మాతృభాష తల్లిపాల వంటిది. దీనికి మరేదీ సాటిరావు. పోటీపడి లేవు. ప్రతి ఒక్కరి దైనందిన జీవితంలో మాతృభాష వాడుక భాషగా తన ప్రత్యేకతను, ప్రాధాన్యతను ఎంతగానో ఎల్లప్పుడూ నిరూపించుకుంటుంది. దీని వాడుకకు ఎలాంటి శిక్షణలు, నైపుణ్యాలో అవసరం లేదు. కుటుంబ, పరిసరాల ప్రభావంతో అతి సునాయసంగా లేత ప్రాయంలోనే అబ్బుతుంది. కడవరకూ కొనసాగుతుంది. అన్ని కాలాల్లో అన్ని ప్రాంతాల్లోని సంస్కృతిలో మాతృభాష శిఖర ప్రాయంగా ఉంటుంది. ఆ సంస్కృతిని ఉద్దీపనంగా గావిస్తుంది. తనదైన ప్రత్యేక ప్రభావం కలిగి ఉంటుంది. ఆయా రూపాల్లో ఇంతటి కీలక స్థానంలో ఉండటం వల్లనే దేశీయ సంస్కృతిని విధ్వంసం చేయు ప్రక్రియలో మాతృభాషపై దాడికి అన్యులు పూనుకుంటారు. ప్రలోభపెడతారు. స్వదేశీయులు అప్రమత్తతో కాపాడుకొనకపోతే భాషా సంస్కృతులు అంతరించే ప్రమాదం ఎప్పుడూ పొంచి ఉంటుంది. మాతృభాషలో మధురిమల సరిగమలు అన్యభాషల్లో ఆస్వాదనకు ఆస్కారం తక్కువ. మాతృభాష వ్యక్తి శరీరంలో అణువణువునా నిండి ఉండడంతో దానికి సంబంధించిన ప్రతి అక్షరం తనివితీరా ప్రతికణమూ కమ్మగా కౌగిలించుకుని కలుకుతుంది. ప్రతిభాషా తనకే సొంతమైన నుడికారం, పలుకుబడులు, సొగసులు, వగైరాలు మన సామెతలు. పొడుపు కథలు, మాండలికాలు లాంటివి సొంత వ్యక్తిత్వాన్ని విశిష్టతను ప్రకటిస్తాయి. నిలబెడతాయి. తన స్వీయ ఔన్నత్యాన్ని ఎలుగెత్తి చాటుతాయి. ఉదాహరణకు మన జానపదాలు, నిజానికి అవి జనపదాలు. జ్ఞానపదాలు. అంతా మౌఖికం. తరం తర్వాత తరానికి నిరంతరంగా వీటి విన్యాస, విఖ్యాత విశేష, అశేష సొగసులు పరభాషలో ఎంత పాకులాడినా పట్టుబడవు. పరభాషా ప్రవీణులకవి కృత్రిమంగా ఉండొచ్చు. సహజసిద్ధంగా మాత్రం ఉండవు. మాతృభాషా పరిరక్షణ అంటే తప్పనిసరిగా జానపద సాహిత్యపరిరక్షణ, పోషణ, ప్రచారం కూడా. సృష్టిలో మనిషికి ప్రత్యేకమైనవి ఆలోచన, అనుభూతి, అభివ్యక్తులు.వీటి సమ్మిశ్రమంలో ఉన్న ప్రతి వ్యక్తి ఓ భావోద్వేగాల పుట్ట. ప్రతి సందర్భంలో సంఘటనలు, సన్నివేశాలు, స్పందనలు ప్రతి స్పందనలలో ఈ భావోద్వేగాలు పలుసార్లు అసంకల్పితంగా, అనూహ్యంగా బయటపడతాయి. వీరికి సరైన వాహిక మాతృభాషే. అప్పుడే అవి అత్యంత స్పష్టంగా, స్వచ్ఛంగా, స్వేచ్ఛగా, సహజాతి సహజంగా సముత్తమంగా, యధేచ్ఛగా నిండుగా, నిర్మలంగా, మనిషి మాట ఉంటుంది. వ్యక్తి అంటేనే వ్యక్తం చేయగలవాడు. అలాంటి అభివ్యక్తి పరిపూర్ణంగా పరిపుష్టంగా జరగాలంటే అందుకు అమృతం లాంటి అమ్మభాషా లేక మాతృభాష మమకార వినియోగం తప్పనిసరి. అది వ్యక్తికి విషయానికి స్వీకర్తకు సమగ్ర జీవజీవాలను ఇస్తుంది. కర్తవ్యదిశగా పురిగొల్పుతుంది. సమస్త సమాచార వ్యవస్థలో ముఖ్యమైన చదవటం, రాయడం, వినటం, చెప్పడం లాంటివి అద్భుతంగా చేయొచ్చు. సృజనలలో, స్వభావంలో, వృత్తిలో, ప్రవృత్తిలో సర్వత్రా సుహృద్భావ వాతావరణం ప్రోది చేయొచ్చు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక, సాంకేతిక పాలనాపర న్యాయ, విద్య, వైద్యవ్యవస్థలలో ఎంతగా మాతృభాష, మమకారంతో వినియోగం పెరిగితే అంతగా ఆయా రంగాలు పూర్తిసామర్థ్యాన్ని నిజాయితీగా నిరూపించుకునే అవకాశం ఉంటుంది.వ్యవస్థ లకు, వ్యక్తులకు మధ్య గల అడ్డుగోడలు తొలగించగలవు. సమస్త మానవ, సామాజిక కుటుంబ, వ్యక్తిగత, వృత్తిపర సంబంధాల పరిపుష్టికి మాతృభాష వినియోగం అన్నివిధాల తప్పనిసరిచేయాలి. అందుకు సంబంధిత అధికారులు తగు సత్వర చర్యలు గైకొనాలి.మాతృభాష విద్యార్థులకు అన్నింటా ప్రాధాన్యతనివ్వాలి.ఉపాధి అవకాశాలు కల్పించాలి. మానవ మనుగడ వికాసానికి మొక్కుబడిగా కాక నిండు మనసుతో మమకారంతో మాతృభాష వినియోగం తప్పనిసరి చేయాలి. ●

## బెజవాడ కార్పొరేషన్‌కు 'స్కోచ్' అవార్డు

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 15,ప్రభాతవార్త**

బయో మెథనేషన్-వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్' ప్రాజెక్ట్‌కు గాను ప్రతిష్మాత్మక స్కోచ్ అవార్డును బెజవాడ మున్సిపల్ కార్పొరేషన్ సాధించినట్లు మున్సిపల్ కమీషనర్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడలో తడి చెత్తను శుద్ధి చేయడం,తక్కువ ఖర్చుతో తడి చెత్తను ప్రాసెస్ చేసి బయో-గ్యాస్ ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసే ప్రక్రియకు గాను బెజవాడ కార్పొరేషన్ వెండి అవార్డును గెలుచుకున్నట్లు ఆయన తెలిపారు.

## శరవేగంతో వారం రోజుల్లో కిడ్నీ డయాలసిస్ పనులు పూర్తి చేయాలి

**ఎ కొండూరు, మార్చి 15, ప్రభాతవార్త :**

ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు ప్రత్యేక చొరవ తీసుకొని కలెక్టర్ నిదుల నుండి రూ.9లక్షలు మంజూరు చేసి మండల కేంద్రమైన ఎ కొండూరు మండల పిహెచ్‌సి వెనుక భాగంలో డయాలసిస్ కేంద్రం నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ కేంద్రాన్ని మంగళవారం ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ పిఆర్ శాఖ ఈఈ ఎ వెంకటేశ్వరరావు, మండల పిఆర్ ఎఇ సిహెచ్ సాంబశివరావుతో కలిసి పరిశీలించి వారం రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఈఈ ఎఇ సాంబశివరావు ఆదేశించారు. ఈ కలెక్టర్ మంజూరు చేసిన రూ.9లక్షల నిధుల్లో రూ.5లక్షలతో



ఆయుర్వేద బ్లాక్‌ను అభివృద్ధి చేయడంతో పాటు 4 బెడ్లతో కిడ్నీ రోగులకు డయాలసిస్ వైద్య సౌకర్యం కల్పించి అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడం ద్వారా కిడ్నీ, డయాలసిస్ రోగులకు సకాలంలో వైద్య సౌకర్యం అందించడం జరుగుతుంది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని'ని ఎ కొండూరు రప్పించి కిడ్నీ డయాలసిస్ రోగులతో ముఖాముఖి చర్చించి వారి ఇబ్బందులు తెలుసుకోవడం ద్వారా ఎమ్మెల్యే రక్షణనిధి ప్రత్యేక శ్రద్ధ, కలెక్టర్ ఢిల్లీరావు చొరవతో నిధులు మంజూరు పట్ల మండల ప్రజలు, రోగులు ప్రశంసించారు.

## కోమటికుంటలో ప్రజల దాహం కేకలు..

### పట్టించుకోని సర్పంచ్ అధికారులు

**ఎ కొండూరు, మార్చి 15, ప్రభాతవార్త :**

ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం రామచంద్రాపురం పంచాయతీ శివారు కోమటిగుంట గ్రామంలో ప్రజలు గత 25 రోజుల నుండి డైరెక్ట్ పంపింగ్ స్కీం నుండి తాగు నీటి సరఫరా పథకం



నుండి కుళాయిలకు తాగునీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు దాహం కేకలు పెడుతున్నారు. ఈ గ్రామంలో డైరెక్ట్ పంపింగ్ స్కీమ్‌కు చెందిన రెండు బోర్లలో వేసవి సమీపిస్తుండటంతో బోర్లలో నీరు అడుగంటిపోయి డైరెక్ట్ పంపింగ్ స్కీమ్ మోటార్‌కు నీరు అందకపోవడంతో పబ్లిక్ కుళాయిలకు నీటి సరఫరా జరక్కపోవడంతో ప్రజలు అంగన్‌వాడీ కేంద్రం వద్ద ఉన్న ఒకే ఒక చేతి పంపు నుండి ప్రజలు బిందెల్లో, కాగుల్లో నీరు తెచ్చుకుని గ్రామ పంచాయతీ 11వ వార్డు మెంబర్ సచివాలయ కన్వీనర్ చిటిమాద గోపాలరావు తెలిపారు. ఈ విషయమై గ్రామ పంచాయతీ సర్పంచ్‌కు మండల ఆర్‌డబ్ల్యు ఎస్ఎఇకి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని 11వ వార్డు మెంబర్ గోపాలరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రస్తుతం మార్చి నెలలో వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకుని ఈ పథకానికి సంబంధించిన బోరులను వెంటనే డ్రిల్లింగ్ చేయించి గ్రామంలో ప్రజలకు తాగునీటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే గ్రామంలో కిడ్నీ రోగుల కోసం ఏర్పాటు చేసిన కృష్ణాజలాల సింటెక్ ట్యాంక్‌కు అదనంగా మరొక ట్యాంకు ఏర్పాటు చేసి కిడ్నీ రోగులను ఆదుకోవాలని గోపాలరావు ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్‌కు ఆర్‌డబ్ల్యుఎస్ ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

## మిల్లర్లతో కుమ్మకైన ఉద్యోగి

### - కలెక్టర్, జెసి, డిసిఎంఎస్ డిఆర్‌లకు సన్నచిన్నకారు బాధిత రైతులు మొర

**విస్సన్నపేట, మార్చి 15, ప్రభాతవార్త :**రాష్ట్రంలో యువజన, శ్రామిక, రైతు కాంగ్రెస్ (వైసిపి) ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో రైతులు ఆరుగాలం కష్టించి పండించిన దాన్యం మొక్కజొన్న ఇంకా ఇతర చిరుధాన్యాల పంటలకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవడం కోసం ఆరాటపడుతూ రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేయడం, అలాగే డిసిఎంఎస్'ల ద్వారా ధాన్యం, ఇంకా ఇతర పంటలను కొనుగోలు చేసి రైతులు నష్టపోకుండా దళారీ వ్యవస్థతో మోసపోకుండా ఉండటానికి ఎంతో కృషి చేస్తున్నారు. రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించి నష్టపోకుండా చూడాల్సిన ఎన్‌టిఆర్ జిల్లా విస్సన్నపేట డిసిఎంఎస్ ఉద్యోగి విస్సన్నపేట, నూజివీడు, చాట్రాయి, రెడ్డిగూడెం మండలం ముచ్చనపల్లి మండలాలకు చెందిన రైతులకు నష్టం కల్గిస్తూ మిల్లర్లతో కుమ్మకై తేమతో కూడిన ధాన్యాన్ని సైతం మిల్లర్లకు విక్రయించి సొమ్ము చేసుకుంటూ కొందరు అధికారుల ప్రోద్బలంతో మిల్లర్లకు ఒక రేటు, రైతులకు ఒకే ధర చెల్లిస్తూ తీవ్రంగా నష్టం కల్గిస్తున్నాడని పై మండలాలకు చెందిన బాధిత రైతులు ఆరోపించారు. రెడ్డిగూడెం మండలం ముచ్చనపల్లిలో ఒకరైతు విక్రయించిన ధాన్యానికి సుమారు 3 నెలలు కావస్తున్నా, నేటికి ఈ ఉద్యోగి ధాన్యం సొమ్ము చెల్లించకుండా కాలయాపన చేస్తూ తీరా రాబోయే ఏడాది కూడా నేనే ఈ పదవిలో ఉంటాను. నాకు ధాన్యం విక్రయించకపోతే మిమ్మల్ని ఎంతో నష్టపరుస్తానని బెదిరిస్తున్నాడని బాధిత సన్న, చిన్నకారు రైతులు ఆవేదన చెందుతున్నారు. గతేడాది రైతులకు సంబంధించిన మొక్కజొన్న, వరి కొనుగోలు చేసి అక్కడ హమాలీ చార్జీలు, (గన్నీ బ్యాగ్స్) గోనె సంచులకు ప్రభుత్వం నుండి వచ్చిన నేటికి ఆ సొమ్మును తమ ఖాతాల్లో జమ చేయకుండా బ్లాక్‌మెయిల్ చేస్తూ మానసిక క్షోభకు గురిచేస్తున్నాడని పలువురు బాధిత రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇంతకు మునుపు ఈ ఉద్యోగి ఒక మిల్లరుతో కలసి రైతుల నుండి కొనుగోలు చేసి, రైతులకు సుమారు 25 లక్షల రూపాయలు ఎగనామం పెట్టడంతో డిసిఎంఎస్ వారు రైతులకు ఆ నష్టమును భర్తీ చేయాల్సి వచ్చింది. ఈ విస్సన్నపేట డిసిఎంఎస్‌లో ఉద్యోగ బాధ్యతల్లో గత నాలుగు సంవత్సరాల నుండి పనిచేస్తూ మిల్లర్లతో కుమ్మక్కై ఘరానా మోసానికి పాల్పడుతూ అటు ప్రభుత్వానికి ఇటు డిసిఎంఎస్ కేంద్రాలకు చెడ్డపేరు తెస్తూ పాడుబుద్ధి ప్రదర్శిస్తున్న ఈ ఉద్యోగిపై ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ (జెసి), డిసిఎంఎస్ డిఆర్ శాఖా పరమైన చర్యలు తీసుకొని ఈ ఉద్యోగిని తొలగించి, ఇతనికి సహకరించే మరికొందరు ఉద్యోగులపై కూడా విచారణ జరిపి తమకు న్యాయం చేసి ఆదుకోవాలని, అప్పుడే ప్రభుత్వ లక్ష్యం, సిఎం జగన్‌మోహన్ రెడ్డి ఆశయం నెరవేరి తమకు ఈ దగాకోరు ఉద్యోగి దళారీ పాత్ర నుండి రక్షించి ఆదుకోవాలని విస్సన్నపేట, చాట్రాయి, నూజివీడు, రెడ్డిగూడెం మండలం ముచ్చన్నపల్లి మండలాలకు చెందిన బాధిత సన్న, చిన్నకారు రైతులు ముక్త కంఠంతో కోరుతున్నారు.

## ఘనంగా దేవినేని అవినాష్‌కు జన్మదిన వేడుకలు

**విజయవాడ, మార్చి 15, ప్రభాతవార్త :**

గుణదల వైఎస్సార్సీపి పార్టీ తూర్పు నియోజకవర్గ ఇన్‌చార్జ్ దేవినేని అవినాష్ 35వ జన్మదినం సందర్భంగా రాష్ట్రంలో పేరొందిన 'ఫాస్ట్ కూల్ ఏసి" సంస్థ అధినేత ఆరిఫ్ ఖాన్ , వారి ఫ్రెండ్స్ మరియు న్యాయవాదుల ఫ్రెండ్ సర్కిల్‌తో కలసి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపుతూ, దేవినేని అవినాష్ స్వగృహంలో 101 కేజీల కేక్‌ను కట్ చేయించి, వారి అభిమానాన్ని స్నేహ పూర్వకంగా చాటు కున్నారు. ఆ క్రమంలోనే సీనియర్ రాజకీయ



నాయకులు కడియాల బుచ్చిబాబుకి అభినందనలు తెలియచేశారు. అనంతరం దేవినేని అవినాష్ మాట్లాడుతూ నాపై ఎంతో అభిమానంతో ప్రతి సంవత్సరం గుర్తుపెట్టుకొని ఈ వేడుక నిర్వహిస్తారని, ఆరిఫ్‌ఖాన్ ఫ్రెండ్ సర్కిల్‌ని అభినందించారు. కార్యక్రమంలో న్యాయవాద సంఘం కె.రవికృష్ణ, తోకల విజయ్, కొల్లూరు వెంకటేశ్వరరావు, అబ్దుల్ రిజ్వాన్, అబ్దుల్ రహీం, సాబిర్ మస్తాన్, మున్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విజయవాడ వార్త

## పరీక్షా కేంద్రాల తనిఖీ

**విజయవాడ క్రైం,మార్చి 15,ప్రభాతవార్త**



నేటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం అయిన నేపథ్యంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావ రణంలో పరీక్షలను నిర్వహించేందుకు గాను పరీక్షా కేంద్రాలను బుధవారం సిపి క్రాంతి రాణా టాటా ఆకస్మికంగా తనిఖీ చేశారు. మాచవరం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్ఆర్ఆర్ కళాశాల,పటమట పరిధి లోని మెరిస్టెల్లా కళాశాలలను ఆయన తనిఖీ నిర్వమించా పోలీసు అధికారులకు,పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లకు పలు సూచనలు సలహాలను అందించారు.

## సృజనకు దర్పణం - విద్యా విషయక ప్రదర్శనం

- తొలిరోజు ఆర్‌జివి మయం
- హోరెత్తిన వర్సిటీ ప్రాంగణం
- అకడమిక్ ఎగ్జిబిషన్ ప్రారంభం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మార్చి15, ప్రభాతవార్త:**

ఆర్‌జివి.. ఆర్‌జివి...ఆర్‌జివి అంటూ విద్యార్థులు కేరింతలు, హాహాకారాలు. నినాదాలతో వర్సిటీ ప్రాంగణం ఆర్‌జివి వైబ్రేషన్స్‌తో అకడమిక్ ఎగ్జిబిషన్ అట్టహాసంగా ప్రారంభమైంది. అకడమిక్ ఎగ్జిబిషన్ ప్రారంభానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న రామ్‌గోపాల్‌వర్మ తనదైన శైలిలో విద్యార్థులను ఉత్సాహపర్చారు. నిత్యం ఏదోఒక సంచలనాలకి తెరతీసే ఆర్‌జివి విద్యా ప్రదర్శనలో మాత్రం విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. మనిషి చేసే ప్రతీ పనిలో ఇష్టం ఉండాలని సూచించారు. నీ తలరాతను నువ్వే మార్చుకోవాలని, అనంత కోరికలుగల వారు మోక్షం గురించి ఆలోచించరన్నారు. తాను ఆర్డినరీ విద్యార్థినే కానీ తాను అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు డిగ్రీలు సహకరించలేదన్నారు. 34ఏళ్ళ తర్వాత నేను డిగ్రీ పట్టాపొందానని చెప్పారు. కష్టపడి చదివితే ఒకస్థాయి వరకు మాత్రమే ఎదుగుతారని, ఇష్టం (స్మార్ట్‌వర్క్) ఉంటే మాత్రం అత్యున్నతంగా నిలుస్తారన్నారు. విద్యార్థులుఅడిగిన ప్రశ్నలకు తాను ఇచ్చిన సమాదానాలతో విద్యార్థిలోకం హర్షద్వా రాలు వ్యక్తంచేశారు. వీసి రాజశేఖర్ ఆర్‌జివిని పొగడ్తలతో ముంచెత్తారు. అనుకున్న ఆలోచనలకు తగ్గట్లుగా ముందుకుసాగే వారిలో ఆర్‌జివి ముందువరుసలో ఉంటారన్నారు.

**అబ్బురపరచిన ఎగ్జిబిషన్** వర్సిటీలో ఎగ్జిబిషన్ అబ్బురపరచింది. విద్యార్థులు ఏర్పాటు చేసిన సృజనాత్మక ఆలోచనలకు దర్పణంగా నిలిచింది. ఆర్ట్స్ సైన్స్, ఇంజనీరింగ్, ఫార్మశీ, నానో టెక్నాలజీ, ఎన్‌డిఆర్ఎఫ్, హెల్త్‌కేర్, ఎన్ఏడి విభాగాలు ప్రదర్శించిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన రామ్‌గోపాల్ వర్మ పలు విభాగాలను సందర్శించారు. అందులో విద్యార్థులు ఏర్పాటుచేసిన పరికరాలను, వస్తువులను, ప్రదర్శనలను తిలకించారు. చాలా చోట్ల ఆయన విద్యార్థుల నుంచి వారివారి ప్రదర్శన వివరాలను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంలో ఎగ్జిబిషన్ కన్వీనర్ ఆచార్య కె.మధుబాబు, రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాసరెడ్డి, సిద్దయ్య, గంగాధరరావు, జాన్సన్, ప్రమీళారాణి, దూరవిద్య డైరెక్టర్ నాగరాజు, ఆచార్యులు చెన్నారెడ్డి, సోమశేఖర్, అనిత, సంధ్యాకోలే, కె.వి.శాంతిశ్రీ, వికాస అధ్యక్షులు టి.అనీల్‌కుమార్, కాంట్రాక్ట్ అధ్యాపకులు, గెస్ట్‌ఫ్యాకల్టీలు, పరిశోధకులు, విద్యార్థులు, అనుబంధ కళాశాలల విద్యార్థులు ఈ ఎగ్జిబిషన్‌లో పాల్గొన్నారు.



## మురుగునీరు సక్రమంగా ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలి

### : మేయర్ రాయన భాగ్యలక్ష్మి,కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 15,ప్రభాతవార్త**మేజర్ అవుట్ పాల్ డ్రెయిన్స్‌లో సిల్ట్ తొంలగింపు పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి మురుగునీరు సక్రమంగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని మేయర్ రాయన భాగ్యలక్ష్మి,మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌లు అధికారులను ఆదేశించారు. బుధవారం వీరిద్దరు వించిపేట నైజాం గేటు,కంసాలి పేట,ఓల్డ్ రాజరాజేశ్వరీ పేట,న్యూ రాజరాజేశ్వరీ పేట,మేజర్ అవుట్ పాల్ డ్రెయిన్స్ ,భవానీపురంలో ఖాళీ స్థలం,హౌసింగ్ బోర్డు కాలనీలో డ్రెయిన్స్ పంపింగ్ స్టేషన్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించి,డ్రెయిన్‌లలో మురుగునీటి పారుదల విధానాన్ని పరిశీలించారు. వించిపేట నైజాంగేటు ప్రాంతంలో మేజర్ డ్రెయిన్ నందలి మురుగునీటి పారుదల తీరును పరిశీలిస్తూ, అక్కడ అందుబాటులో ఉన్న కన్వేయర్ బెల్ట్



మిషన్ పనితీరును పరిశీలించారు. రైల్వే ట్రాక్ దిగువకు ఎటువంటి చెత్త వెళ్ళకుండా గ్రట్టింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మేజర్ అవుట్‌పాల్ డ్రెయిన్స్ ఎండింగ్ పాయింట్స్ వద్ద ఫ్లోటింగ్ చెత్త తొలగింపు పనులకు సంబంధించిన వివరాలందించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. డ్రెయిన్ నందు సిల్ట్ తొలగించే సమయంలో వాహనాలను ఏర్పాటు చేసి నేరుగా అక్కడ నుండి తొలగించాలని సూచించారు. ఈ పర్యటనలో కార్పొరేటర్లు శీరంశెట్టి పూర్ణచంద్రరావు,యలకల చలపతిరావు,ఎఇలు నారాయణమూర్తి,ఏఎస్ఎన్ ప్రసాద్,హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ సురేష్‌బాబు,శానిటరీ సూపర్‌వైజర్లు,శానిటరీ ఇనస్పెక్టర్లు,శానిటరీ సె క్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**మాచర్ల, మార్చి 15 ప్రభాతవార్తః**

మాచర్ల పట్టణంలో బుధవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలోని ఎస్‌కేబీఆర్, పల్నాడు, కృష్ణవేణి కళాశాలలను పరీక్షా కేంద్రాలుగా నిర్ణయించారు. విద్యార్థులు 8ః30 గంటలకే పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకున్నారు. మొదటి రోజు తెలుగు, హిందీ, సంస్కృతం సబ్జెక్టులకు సంబంధించి పరీక్షలు జరిగాయి. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు.


కెనరా బ్యాంక్ Canara Bank
ఇబ్రహీంపట్నం బ్రాంచ్ (6081)
డి.నెం. 4/68, సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు వెనుక, విజయవాడ-521456. ✆ 8333813828

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002 ) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత(లు): శ్రీ పి. శ్రీనివాసరాజు** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ.10,12,002.34/- (అక్షరాల పది లక్షల పన్నెండు వేల రెండు రూపాయలు మరియు ముప్పై నాలుగు పైసలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా తేది **01.11.2022న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **13.03.2023వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు, హామీదారులు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీతలు, హామీదారులు మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి తేది. 13.03.2023 నాటికి చెల్లించవలిసిన బకాయి **రూ.10,32,109.20** + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

**స్థిరాస్తి వివరములు:**
కృష్ణా జిల్లా, విజయవాడ డిస్ట్రిక్ట్ రిజిస్ట్రీ, ఇబ్రహీంపట్నం సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, ఇబ్రహీంపట్నం పంచాయితీ ఏరియా, ఇబ్రహీంపట్నం గ్రామం, సమీప డి.నెం. 11-31, ఆర్.ఎస్. నెం. 283/1, 283/2, సబ్-డివిజన్ ఆర్.ఎస్. నెం. 283/1బి, 283/2బి మరియు 283/2బి1, లోని 2368.67 చ॥గ॥ లేదా 1980.51 చ॥మీ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 37.50 చ॥గ॥. హద్దులు: తూర్పు: 33 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: నేషనల్ హైవే రోడ్డు, పడమర: గుత్తికొండ అరుంధతి ఆస్తి, ఉత్తరం: చెరుకూరి కళ్యాణి ఆస్తి. పైన తెలిపిన మొత్తం స్థలంనందు శ్రీనివాస టవర్స్, 4వ అంతస్తులో ప్లింత్ ఏరియా మరియు ఉమ్మడి ఏరియా 1053 చ॥అ॥ మరియు కారు పార్కింగ్ కలిగిన ఫ్లాట్ నెం. 407 అన్ని సౌకర్యాలతో. హద్దులు: తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: ఫ్లాట్ నెం. 408.

తేది: 13.03.2023, ప్రదేశం: ఇబ్రహీంపట్నం — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank
నాగార్జుననగర్ బ్రాంచ్ (6080)
#48-13-1/4, శ్రీ రామచంద్రానగర్, విజయవాడ-520008. ✆ 8333813827

సెక్షన్ 13(4) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం 54, 2002 ) ప్రకారం కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 (12) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించి **ఋణగ్రహీత(లు): శ్రీమతి ఉక్కునూరి వైదేహి పూర్ణ మరియు ఉక్కునూరి రమేష్ బాబు** వారిని నోటీసులో ఉదహరించబడిన బకాయి సొమ్ము **రూ.45,20,144.00/- (అక్షరాల నలభై ఐదు లక్షల ఇరవై వేల నూట నలభై నాలుగు రూపాయలు)** మొత్తంను నోటీస్ అందిన తేది నుండి 60 రోజుల లోపు చెల్లించవలసినదిగా తేది **25.11.2022న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.**

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 & 9 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ వివరించిన ఆస్తిని **13.03.2023వ తేదీన స్వాధీనపరచుకున్నారని** ఋణగ్రహీతలు, హామీదారులు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీతలు, హామీదారులు మరియు ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి **కెనరా బ్యాంక్** వారికి తేది. 13.03.2023 నాటికి చెల్లించవలిసిన బకాయి **రూ. 46,24,925.86** + వడ్డీ కలిపి మొత్తమునకు లోబడివుంటాయి.

సెక్షన్ 13, సబ్-సెక్షన్(8) చట్ట ప్రకారము ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.


**స్థిరాస్తి వివరములు:**
షెడ్యూల్-ఎ: కృష్ణా జిల్లా, గన్నవరం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, గన్నవరం మండలం, దావాజీగూడెం గ్రామం, బుద్ధవరం గ్రామ పంచాయితీ ఏరియా, బుద్ధవరం, ఆర్.ఎస్. నెం. 4/3బి లోని 5324.00 చ॥గ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు వాటా 74.13 చ॥గ॥. హద్దులు: తూర్పు: గొంధి బాబు రాజేంద్రరావు, గొంధి రాజశేఖర్ మరియు దండమూడి పార్థసారథి ఆస్తి, దక్షిణం: గొంధి బాబు రాజేంద్రరావు ఆస్తి, పడమర: గొంధి బాబు రాజేంద్రరావు ఆస్తి, ఉత్తరం: పంచాయితీ రోడ్డు.
షెడ్యూల్-బి: పైన తెలిపిన హద్దులలో ఎ-షెడ్యూల్ స్థలంనందు నిర్మించిన ఉషస్ గ్రీన్ అపార్ట్‌మెంట్, బ్లాక్-ఎ, 4వ అంతస్తులో ప్లింత్ ఏరియా 1883 చ॥అ॥ (ఉమ్మడి ఏరియా కలుపుకొని) మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు 100 పార్కింగ్ కలిగిన **ఫ్లాట్ నెం. A-502 అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా యావత్తు. హద్దులు:** తూర్పు: ఉమ్మడి వరండా, దక్షిణం: శూన్యాకాశం, పడమర: శూన్యాకాశం, ఉత్తరం: శూన్యాకాశం.

తేది: 13.03.2023, ప్రదేశం: నాగార్జున నగర్ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్


## సమగ్ర కులగణనతోనే బిసి'ల సమస్యల పరిష్కారం

**విజయవాడ, మార్చి 15, ప్రభాతవార్త :**

బిసి సాధికార సమాఖ్య ఆధ్వర్యంలో బీహార్, ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వాల వలె ఆంధ్రప్రదేశ్‌లో కూడా సమగ్ర కులగణన జరిపించాలని శ్రీరామ ఫంక్షన్ ప్యాలెస్‌లో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్, బిజెపి, టిడిపి, బిఎస్పీ, జనతాదళ్ సమాజ్‌వాది, ఆర్‌పిఐ, ఆమ్ ఆద్మీ, జై భారత్, మహాజన సోషలిస్టు పార్టీల నుండి ప్రతినిధులు కోరారు. ఈ క్రమంలో వారు మాట్లాడుతూ చట్టసభల్లో బిసిలకు రిజర్వేషన్లు, కేంద్ర మంత్రివర్గంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ



ఏర్పాటు కావాలన్నా, బిసి జాబితాను జాతీయ స్థాయిలో వర్గీకరిస్తున్న జస్టిస్ రోహిణి కమీషన్ నివేదికలో రాష్ట్ర జాబితాలోని బిసిలకు న్యాయం దక్కాలంటే, కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు సబ్ ప్లాన్ అమలు కావలన్నా, స్థానిక సంస్థల్లో దామాషా ప్రాతినిధ్యం కావాలన్నా, కేంద్ర రాష్ట్ర ఉద్యోగాల్లో ప్రమోషన్లలో బిజి రిజర్వేషన్లు అమలు కావాలన్నా, మహిళా రిజర్వేషన్ కోటాలో బిసి మహిళకు దామాషా రిజర్వేషన్లు దక్కాలన్నా, రాష్టంలో మొదటగా ఏర్పడిన అనంతరామన్ కమీషన్ కూడా ఈ కులగణనకు సిఫార్సు చేసిందని, అన్ని పార్టీలు ప్రభుత్వానికి మద్దతుగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో బిసి సాధికార సమాఖ్య అధ్యక్షులు పామర్తి జయప్రకాష్ నారాయణ అధ్యక్షత వహించగా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుబ్బల బాబ్జి, బిజెపి రాష్ట్ర క్రమశిక్షణా సంఘం చైర్మన్ పాకా వెంకట సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు వి.గురున్నాదం, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాజేశ్వరరావు, బిసి సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా చైతన్యంతోనే వినియోగదారుల హక్కుల రక్షణ

### -ది గుంటూరు కన్జ్యూమర్స్ కౌన్సిల్ కార్యదర్శి టి.వి.కృష్ణమూర్తి

**గుంటూరు విద్య, మార్చి 15, ప్రభాతవార్త :** దేశ జనాభాలో 65శాతానికి పైగా ఉన్న యువత విద్యార్థుల్లో వినియోగదారుల హక్కుల రక్షణ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండటం ద్వారానే జరుగుతున్న అన్యాయాలపై పోరాడవచ్చని ది గుంటూరు కన్జ్యూమర్స్ కౌన్సిల్ కార్యదర్శి టి.వి.కృష్ణమూర్తి పేర్కొన్నారు.ప్రపంచ వినియోగదారుల హక్కుల రక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక నగరంపాలెంలని ప్రజ్ఞ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యవక్తగా పాల్గొన్న వినిమయదారుల సంఘం కార్యదర్శి కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఆర్థిక ప్రగతికి వినియోగదారుడే రారాజని అన్ని ప్రభుత్వాలు చెబుతున్నాయి కానీ,వాస్తవానికి చట్టాల రూపకల్పనలో కానీ అమల్లో కానీ పాలకవర్గాలు,అధికారుల నిర్లక్ష్యం వల్లనే వినియోగదారుడు దారుణమైన దోపిడికి గురవుతున్నాడని ఆవేదన వ్యక్తంచేశారు.నేషనల్ గ్రీన్ కార్ ్ప్స జిల్లా కోఆర్డినేటర్ డి.తిరుపతిరెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల చట్టాల హక్కులతోపాటు పర్యావరణాన్ని పచ్చదనాన్ని కాపాడే సైనికులుగా విద్యార్థులు సమాజాన్ని జాగృతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా వినియోగదారుల హక్కుల రక్షణ చట్టాల కరపత్రాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో వినిమయదారుల సంఘ నాయకులు రామకృష్ణారావు,విజయలక్ష్మి,ప్రజ్ఞ పాఠశాల కార్యదర్శి,కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్,ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు విద్యార్థిని,విద్యార్థులు,ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

# ప్రజాసంక్షేమమే సిఎం జగన్ లక్ష్యం

**: ఎమ్మెల్యే 'అన్నాబత్తుని'**

**తెనాలి, మార్చి 15, ప్రభాతవార్త :** పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి పధకాల అమలుకు కృషి చేస్తున్నారని ప్రభుత్వ పదకాలు సద్వినియోగం చేసుకున్న ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి మద్దతునివ్వాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 4వ వార్డు పరిధిలోని మాంటిస్సోరి స్కూల్ వద్ద నుండి బుధవారం సాయంత్రం ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వ పధకాలు అందుతున్న తీరును ఎమ్మెల్యే శివకుమార్ పరిశీలించారు. వార్డులోని ప్రజలకు ఏఏ పధకాలు అందుబాటులో ఉన్నాయో, ఎటువంటి లబ్ధిపొందుతు



న్నారో అనే వివరాలను అధికారుల ద్వారా తెలుసుకుంటూ ఆ సంక్షేమాన్ని అందుకుంటున్న కుటుంబాల వారితో ప్రభుత్వ విధానాలను వివరించే ప్రయత్నం చేశారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్న తమ ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి సాయం పొందిన ప్రతి కుటుంబం అండగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్యంగా నవరత్న పధకాలు పొందుతున్న వారి వివరాలను తెలుసుకున్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల్లోకి మరింత బలంగా తీసుకువెళ్ళేందుకు ప్రతి గడపకు వెళ్ళి ప్రజలకు బాసటగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులు, వార్డు, సచివాలయ సిబ్బందివివిధశాఖల అధికారులు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్, వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# 'ఆర్యవైశ్యుల అభ్యున్నతి దిశగా విభిన్న సేవా కార్యక్రమాలు'

**తెనాలి, మార్చి 15, ప్రభాత వార్త :** ఆర్యవైశ్య మహిళల ఆర్థిక స్వావలంభన దిశగా గత నెల 15వ తేదిన ప్రారంభించిన పెయింటింగ్ వర్క్ శిక్షణా కార్యక్రమం ద్వారా మహిళలు పెయింటింగ్‌లో విశేష ప్రతిభను కనబర్చడం అభినందనీయమని సంఘీయుల అభ్యున్నతి కోసం విభిన్నమైన సేవా కార్యక్రమాలు మున్ముందు కొనసాగిస్తామని పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భాస్కరుని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణ కళ్యాణ మండపంలో పెయింటింగ్‌లో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమాన్ని



ఏర్పాటు చేశారు. గత 30రోజుల పాటు ఎంతో మంది మహిళలు పెయింటింగ్‌లో తమ ప్రతిభను చాటుకుని వారు రూపొందించిన అంశాలతో ప్రదర్శన ఏర్పాటు చేశారు. మహిళా సంఘం అధ్యక్షురాలు కొండవీటి లక్ష్మీపద్మావతి నిర్వహణలో ఆర్యవైశ్య సంఘాల కో ఆర్డినేటర్ మద్దాలి శేషాచలం, భాస్కరుని శ్రీనివాసరావులు మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. రానున్న రోజుల్లో మహిళలకు మగ్గం, ఎంబ్రాయిడరీ, గొలుసుల మగ్గం వర్క్స్ అంశాలతో పాటు కంప్యూటర్ శిక్షణ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి కలిగిన మహిళలు సకాలంలో వారి పేర్లు నమోదు చేసుకుని లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పెయింటింగ్‌లో మహిళలకు శిక్షణ ఇచ్చిన వాణిశ్రీని దుశ్శాలువతో సత్కరించారు.

# 'నిరంతర కృషి పట్టుదల విజయానికి సోపానం'

**తెనాలి, మార్చి 15, ప్రభాతవార్త :** విద్యార్థినీ, విద్యార్థులు కేవలం విద్యకే పరిమితం కాకుండా అదనపు అంశాల్లో కూడా రాణించేందుకు నిరంతర కృషి, పట్టుదల ఎంతైనా అవసర మని, అలా సాదన చేసిన వారు తెనాలి ఖ్యాతిని ఇనుమడింప చేస్తున్నా రని ఆ కోవలో వక్కలగడ్డ రేవతి తన స్థానాన్ని పదిలం చేసుకోవడం అభినంద నీయమని ఎమ్మెల్యే శివకుమార్ అన్నారు. ఫవర్ లిఫ్టింగ్



ఛాంపియన్ షిప్ పోటీల్లో ఈనెల 11,12తేదీల్లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో నిర్వహించిన క్రమంలో తెనాలి నుండి పోటికి వెళ్ళిన వక్కలగడ్డ రేవతి 63కిలోల సీనియర్స్ విభాగంలో తలపడి బంగారు పతకం కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా బుధవారం ఎవిఎన్ డిగ్రీ కాలేజీలో ఎమ్మెల్యే శివకుమార్ రేవతిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బూరెల దుర్గాప్రసాద్, కౌన్సిలర్ సాయిహరేరామ్, పలువురు క్రీడాకారులు ఉన్నారు.

# 'సంస్కృతిని ప్రతిబింభించే సాంప్రదాయ కళలు'

**తెనాలి, మార్చి 15, ప్రభాతవార్త :** సాంప్రదాయ కళలు ఆయా ప్రాంతాల సంస్కృతిని ప్రతిభింబిస్తాయని రీసోర్స్‌పర్సన్ పీటర్ థామస్ అన్నారు. ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా నవచైతన్య కళామండలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భారతదేశంలోని ప్రాచీర రంగస్థల కళలపై బుధవారం చెంచుపేటలోని ఎన్‌సికెఎస్ ప్రదర్శనా మందిరంలో సెమినార్ నిర్వహించారు. సదస్సు పీఠాధిపతి దొప్పలపూడి శాలంరాజు మాట్లాడుతూ భారతదేశపు ప్రాచీర రంగస్థలంపై ప్రత్యేక సదుస్సును ఏర్పాటు చేశామని, సాంస్కృతిక నిపుణులు, నృత్య కళాకారులు, రీసోర్స్ పర్సన్స్



జానపద కళలు, నృత్యరూపాలు, దృశ్యకళల నిర్వాహకులు సదస్సులో పాల్గొనడం హర్షించ దగ్గ విషయమన్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుకునే భారతదేశంలో సాంప్రదాయ కళల ఔన్నత్యాన్ని వివరించారు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో ఐక్యతను ప్రతిభింబించే సాంస్కృతిక అంశాలను వివరించారు. అనంతరం తెలుగువారి సాంప్రదాయ బుర్రకథ ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో డి.ప్రవీణ్‌పాల్, కమిటీ సభ్యులు చంద్రశేఖర్, శిరీష, జ్యోతిర్మయి, మేరీ, భూపతి, భూమిక తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించటమే ప్రభుత్వ లక్ష్యం

**కొల్లిపర, మార్చి 15 ప్రభాతవార్త:**
రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ వైద్యశాలలను అభివృద్ధి పరిచి పేదలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళుతున్నారని ఎంపిపి భీమవరపు పద్మావతి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని మున్నంగి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రికార్డులు పరిశీలించి రోగులు ఎంతమంది వస్తున్నారని..రోగులకు సక్రమంగా మందులు



అందుతున్నాయా అని ఆరా తీసారు. మౌళిక సదుపాయాలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ రానున్న వేసవి కాలం దృష్టిలో పెట్టుకుని వైద్యశాలలో మంచి నీరు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఆసుపత్రిలోనే ఆర్వోవాటర్ ప్లాంట్ ఏర్పాటు విషయంపై ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ దృష్టికి తీసుకు వెళ్ళనున్నట్లు చెప్పారు. వైద్యులు రోగులకు అందుబాటులో ఉండి సరైన సమయంలో మంచి వైద్యం అందించాలని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ వేమూరు దీనమ్మ, ఉప సర్పంచ్ ఆళ్ళ శివనాగిరెడ్డి, తహశీల్దార్ నాంచారయ్య, ఎంపిడిఓ శ్రీనివాసులు, మండల వైద్యాధికారి లక్ష్మీసుధ, మండల సమైఖ్య అద్యక్షురాలు తమ్మా సుజాత, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# పేదల పక్షాన వైకాపా ప్రభుత్వం

**బాపట్ల. మార్చి15, ప్రభాతవార్త :** పేదల పక్షాన నిలబడే ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి అన్నారు. పట్టణంలోని 22వ వార్డులో బుధవారం గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాగంగా ఆయన ఇంటింటికి తిరిగి



ప్రభుత్వ పధకాల అమలు, పధకాలు ఏవిదంగా అందుతున్నాయి ఎంత వరకు లబ్ధి చేకూరుతుంది, సచివాలయ వ్యవస్థ పనితీరు తదితర విషయాలను నేరుగా లబ్ధిదారులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజి డిప్యూటీస్పీకర్ కోనా రఘుపతి మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అద్వర్యంలో ప్రతి లబ్ధిదారునికి నేరుగా ప్రభుత్వ సంక్షేమ పధకాలు అందించాలనే లక్ష్యంతో సచివాలయ వ్యవస్థను .వాలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి, నాయకులు దగ్గుమల్లి జోసఫ్ కేనడీ, పెరికల జోసఫ్, ఇనగలూరి మాల్యాద్రి, జాలరామిరెడ్డి, నర్రా వెంకటరావు, కాగిత సుదీర్‌బాబు, గోర్రుముచ్చు పుష్పరాజ్యం, అధిలక్ష్మి, మీరాబి, సచివాలయ సిబ్బ ంది, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

**రేపల్లె, మార్చి15, ప్రభాతవార్త :** రేపల్లె మండలంలోని పేటేరు గ్రామ పంచాయితీ లోని ఎస్టీ కాలనీలో దేవరకొండ లంకేశ్వర రావు పూరిళ్లు అగ్నికి ఆహుతి అయింది. ఈప్రమాదంలో ఇల్లే కాకుండా ఆస్తీ నష్టం మూడు గెర్రెలు 55 నాటు కోళ్లు సైతం అగ్నికి ఆహుతి అవడం జరిగింది. పరిస్థితిని గమనించిన వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ బాపట్ల



జిల్లా అధ్యక్షులు, రేపల్లె నియోజకవర్గ ఇనా చ్ర్జ్ మోపిదేవి వెంకటరమణారావు, సోదరులు హారినాధబాబు వెంటనే తక్షణసాయంగా రూ.10వేల రూపాయలను అందజేసి కావల్సిన సామగ్రిని అందజేసారు. ఈ సందర్భ:గా హారినాధ్‌మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి అన్ని విధాల అందవలసిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. బాదిత కుటుంబానికి ఎల్లవేళలా వైఎస్సార్‌సిపి కుటుంబం, మోపిదేవి కుటుంబం అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, బాదితులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతకు వెండి చీర బహుకరణ

**రేపల్లె, మార్చి15, ప్రభాతవార్త :** మండంలోని పేటేరు గ్రామంలో వైఎస్సార్ పార్టీ సీనియర్ నాయకులు కందుల సాంబశివరావు కుటుంబ సభ్యులు శ్రీ మహాలక్ష్మి గుండె పోటమ్మ అమ్మవారికి రూ.3లక్షల రూపాయల విలువగల వెండి చీరను అమ్మవారికి బహుకరించటం అభినందనీయమని



వైఎస్‌అర్సీ పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి అన్నారు. బుధవారంమండలంలోనపి పేటేరు గ్రామ దేవత గుండెపొటమ్మకు వెండి చీరలు బహుకరించి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె వైసిపి నాయకులు లాయర్ అల్లంశెట్టి శ్రీనివాసరావు, మాజి ఎంపిటీసి సభ్యులు రావు ప్రభాకర్‌రావు, వైసిపి ఇన్‌చార్జ్ కనపర్తి రవికరిణర్, పరుచూరి శ్యాంప్రసాద్, నాయకులుసూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులకు రాజ్యాధికారం రుచి చూపించిన రాజకీయ చాణిక్యుడు కాన్షీరామ్

**బాపట్ల. మార్చి15, ప్రభాతవార్త :** బహుజనులకు రాజ్యాధికారం రుచి చూపించిన రాజకీయ చాణిక్యుడు కాన్షీరామ్ అని బహుజన సమాజ్ పార్టీ జిల్లాఅధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు అన్నారు. బహుజన సమాజ్‌పార్టీ బాపట్ల జిల్లాలోని హైదర్‌పేట కార్యాలయంలో బుధవారం కాన్షిరామ్ 89వ జయంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా



అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా మానవ హాక్కులకు దూరంగా ఉంచబడిన పీడిత జనాలను విముక్తి చేయడానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తన జీవితం చివరి వరకు కృషి చేశారన్నారు. అంబేద్కర్ కాన్షీరామ్ వారసత్వాన్ని అందిపుచ్చుకుని మరణించే వరకు పోరాడిన గొప్ప యోధుడు కాన్షీరాం, బహుజనులు రాజ్యాధికారం చేజిక్కించుకోవాలని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి కాన్షీరామ్ అని అన్నారు. ఈకార్యక్రమంలో బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గ ఇనా చ్ర్జ్ కొచ్చెర వినయ్‌రాజు, బాపట్ల పట్టణ అధ్యక్షులు గండికోట నాగరాజు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మెండాలరూన్సీ, గడ్డం ఏలియా, గెరా సురేష్‌బాబు, ప్రకాష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**బాపట్ల. మార్చి15, ప్రభాతవార్త :** ఉద్యోగుల ఆర్థిక పరమైన చెల్లింపులు ఇతర సమస్యలు పూర్తిగా నెరవేర్చే వరకు ఉద ్యమాన్ని కోనసాగిస్తామని ప్రతి ఉద్యోగి చిత్తశుద్దితో ఉద్యమకార్యాచరణలో పాల్గొనాలని ఏపి రెవిన్యూ అసోసియేషన్ బాపట్ల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ సురేష్ తెలిపారు. ఏపి జేఏసి అమరావతి ఉద్యమ కార్యాచరణలో బాగంగా 7వ రోజు బాపట్లలోని వివిధ ప్రభుత్వ శాఖల కార్యాలయాల్లో ఉద్యోగులను కలిసి నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపి రెవిన్యూ అసోసియేషన్ బాపట్ల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ సురేష్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ కార్మీక విశ్రాంత, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల



సమస్యలను త్వరిత గతిన ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఉద్యోగులకు కేటాయించిన బడ్జెట్‌లోని మొత్తాలను ప్రభుత్వం మాకు ఎందుకు చెల్లించటంలేదన్నారు. సిపిఎస్ రద్దు చేస్తామని ఇచ్చిన హామీని ఇంత వరకు పరిష్కరించలేదన్నారు. అంతేకాకుండా భద్రతగా ఉంటుందని దాచుకున్న నగదును కూడా ప్రభుత్వ మాకు ఇవ్వకుండా నిర్లక్ష్య వైఖరీ అవలంబిస్తుందని అవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగుల న్యాయమైన కోర్కెల పరిషా ్కరానికి మాత్రమే మనం ఉద్యమం చేస్తున్నామని ప్రజాస్వామ్యంలో ఉద్యమం మన హాక్కు అని ఉద్యోగులకు తెలియజేసారు. సమస్యల పరిష్కారం అయ్యే వరకు ఈ ఉద్యమం అగదన్నారు. అనంతరం వివిధ కార్యాలయాలోకి వెళ్లి కరపత్రాలను, నల్లబ్యాడ్జిలను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపి రెవిన్యూ అసోసియేషన్ బాపట్ల జిల్లా అర్గనైజింగ్ కలెక్టర ే యూనిట్ ప్రధాన కార్యదర్శి ఆర్.సుమంత్, సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి డి.ఆర్జున్, కలెక్టర్ యూనిట్‌అధ్యక్షులు షేక్ మహబూబ్ భాషా, కలెక్టర్ యూనిట్ సెక్రటరీ సహాద్యక్షులు విజయ్‌కుమార్, కార్యవర్గ సభ్యులు ఏ.శివరామకృష్ణ, .జి.సాయి, పి.శ్రీలక్ష్మి, డి.శ్రీనివాస రావు, పి.సురేష్ బాబు, డి.వెంకటేశ్వర రావు,,యమ్ రాజిమ్మ, వివిద శాఖలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి పెట్టాలి

**- జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి**

**పొన్నూరు, మార్చి 15, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి బుధవారం జరిగిన వీడియో కాన్ఫరెన్సులో ఆయన వివిధ అంశాలపై అధికారులతో సమీక్షించారు. గృహనిర్మాణంపై అన్ని శాఖల అధికారులు శ్రద్ధ పెట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై



మండలస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ముందుకు సాగాలన్నారు. రైతులకు సంబంధించిన సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. గృహనిర్మాణానికి సంబంధించి అవసరమైన లేఅవుట్లలో మెరక వేయించాలని ఆదేశించారు. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోలేని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాధ్, తహశీల్దార్ కార్యాలయ సూపరింటెండెంట్ ఎన్. వాసు, మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరావు, ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, ఎడిఎ తిరుమలాదేవి, మండల వ్యవసాయాధికారి దేగల వెంకట్రామయ్య, గృహనిర్మాణశాఖ డిఇ డిఎన్‌వి కోటేశ్వరరావు, ఎఈ రాజశేఖరరెడ్డి, పంచాయితీరాజ్ డిఈ కేశవరావు, ఉద్యానశాఖాధికారి పీట ఉష తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో బిజెపికి ప్రజలు బుద్ధి చెప్పాలి

**పొన్నూరు, మార్చి 15, ప్రభాతవార్త:** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపికి ప్రజలు బుద్ధి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి జక్కా శ్రీనివాసరావు అన్నారు. స్థానిక12వ వార్డులో బుధవారం రాత్రి ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. హాథ్ సే హాథ్ జోడో అభియాన్ కార్యక్రమంలో భాగంగా జక్కా ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందజేశారు. కళాకారులను,



క్రీడాకారులను తన ప్రచార ఆర్భాటాలకు వాడుకుంటున్న మోది ప్రచారపిచ్చికి అడ్డూ ఆపూ లేకుండా పోయిందన్నారు. సుపరిపాలన అందిస్తానని చెప్పి అధికారంలోకి వచ్చాక అన్ని రకాల పన్నులను పెంచి పేద ప్రజల నడ్డి విరిచారన్నారు. వంటగ్యాస్, పెట్రోలు, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటుతున్నా మోడి పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో బిజెపికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. మోది చెప్పే మాటలకు, చేసే పనులకు పొంతన లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో తాడిశెట్టి సాంబశివరావు, చలికొండ రవిబాబు, కూరపాటి సతీష్, గోపిశెట్టి సాయి, శ్రీనివాస్, ఫణీ, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.

# 207మంది విజ్ఞాన్స్ లారా విద్యార్థులకు ఉద్యోగాలు

**పొన్నూరు, మార్చి 15, ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాలలోని నాలుగో సంవత్సరానికి చెందిన 207మంది విద్యార్థులకు ప్రముఖ బహుళజాతి కంపెనీలైన రామ్‌టెక్, ఇసూజు, వరల్డ్‌టెక్, మైక్ కాల్, సున్వి ఇంజనీరింగ్, ఎఫ్ఫాట్రానిక్స్, ఎక్సెల్‌టెక్ వంటి కంపెనీలకు ఎంపికయ్యారని విజ్ఞాన్స్ లారా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఫణీంద్రకుమార్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన



విద్యార్థులకు అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫణీంద్రకుమార్ మాట్లాడుతూ నాలుగో సంవత్సరం చదువుతున్న విద్యార్థుల్లో ఇప్పటికే 75శాతంకి పైగా విద్యార్థులు ఒకటికి మించి ఉద్యోగ అవకాశాలు సాధించారని తెలియజేశారు. ప్రస్తుతం ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు గరిష్టంగా రూ.5.3లక్షల వార్షిక వేతనం అందుకోనున్నారని వెల్లడించారు. ఎంపికైనా విద్యార్థులలో సీఎస్‌ఈ విభాగం నుంచి 25మంది, ఈసీఈ విభాగం నుంచి 34మంది, ఐటీ విభాగం నుంచి ఆరుగురు, ఈఈఈ విభాగం నుంచి 64మంది, మెకానికల్ విభాగం నుంచి 49మంది, సివిల్ విభాగం నుంచి 12మంది, ఎంసీఏ విభాగం నుంచి 17మంది ఉద్యోగాలు సాధించారని పేర్కొన్నారు. ఐటీ రంగంలో మాంద్యం ముంచుకొస్తున్న తరుణంలో ప్రస్తుతం ఐటీ కంపెనీలు ఉద్యోగ నియామకాలు చేపట్టే పరిస్థితులు లేవన్నారు. అటువంటి పరిస్థితుల్లో కూడా తమ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో సత్తాచాటారన్నారు. తమ విద్యార్థులకు కోర్ కంపెనీల్లో ఉద్యోగాలు సాధించే విధంగా శిక్షణ ఇవ్వడం వల్ల సాధ్యమైందన్నారు. వివిధ ప్రముఖ బహుళజాతి కోర్ కంపెనీల్లో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఉపాధికల్పనాధికారులు, ఆయా విభాగాల అధిపతులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియెట్ పరీక్షలు

**పొన్నూరు, మార్చి 15, ప్రభాతవార్త:** పట్టణంలో బుధవారం నుంచి ఇంటర్మీడియెట్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. పట్టణంలో సుజాత జూనియర్ కళాశాల, వెంకటేశ్వర జూనియర్/డిగ్రీ కళాశాల, నిడుబ్రోలు పిబియన్ కళాశాల పరీక్షా కేంద్రాలుగా ఇంటర్మీడియెట్ బోర్డు పరీక్షలను నిర్వహిస్తుంది. పరీక్షల నిర్వహణ సక్రమంగా జరుగుతుందా ..?లేదా..? అనే విషయాలను



తెలుసుకొనేందుకు స్థానిక తహశీల్దార్‌ను ఫ్లయింగ్ స్క్వాడ్‌గా ఇంటర్‌బోర్డు నియమించింది. దీంతో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్‌నాథ్ కళాశాలలను సందర్శించి విద్యార్థులు పరీక్ష వ్రాస్తున్న తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు మౌళిక వసతులు కల్పించారా..?లేదా..? అనే విషయాలను కూడా అడిగి తెలుసుకొన్నారు. అదే విధంగా ఎక్కడెక్కడ సీసీ కెమెరాలున్నాయి..? విద్యార్థులు హాజరుశాతం, ఇన్విజిలేటర్ల విధులు తదితర అంశాలను పరిశీలించారు.

# క్షయ వ్యాధిపై అవగాహన అవసరం

**పొన్నూరు, మార్చి 15, ప్రభాతవార్త:**
క్షయ వ్యాధిపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని చేబ్రోలు మండల టిబి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అబ్రహం లింకన్ సూచించారు. ప్రతి నెలా నిర్వహించే హెల్త్ మేళాలో భాగంగా టిబిపై



అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లింకన్ మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడాలన్నారు. దాతల ద్వారా వచ్చిన పోషకాహార పదర్థాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. పౌష్టికరమైన ఆహారం తీసుకోవడం ద్వారా వ్యాధిని తర్వగా నివారించుకోవచ్చన్నారు. టీబీ పేషెంట్లకు ప్రతి నెలా పోషక ఆహార పదార్థాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. దాతలు కూడా ముందుకు వచ్చి ఈ వ్యాధి గ్రస్థులకు చేయూతనందించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు రోగులకు పోషక ఆహార పదార్థాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజ, టిబి సూపర్‌వైజర్ షేక్ చాందిని, ల్యాబ్ సూపర్‌వైజర్ కె.మురళి, హెల్త్ విజిటర్ వి.ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్‌సీపీలో చేరిన అచ్చంపేట వాసులు

**అచ్చంపేట, మార్చి 15 ప్రభాతవార్త :** అచ్చంపేటకు చెందిన పలువురు టిడిపి కార్యకర్తలు వైకాపాలో చేరారు. గుంటూరులోని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు నివాసంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. అచ్చంపేటకు చెందిన ముస్లిం నాయకులు షేక్.సత్తార్, షేక్.సుభాని, షేక్.హుస్సేన్ షా,



షేక్.మహబూబ్ సుభానీతో మరికొందరికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే శంకరరావు పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి నచ్చడంతో ఎంతో మంది టిడిపి నుంచి తమ పార్టీలోకి చేరుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో వైకాపా పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సూచించారు.

# విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి

పెదకూరపాడు, మార్చి 15 ప్రభాతవార్త :మండల కేంద్రంలోని ఆనందపేట నందు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీయస్ నాయకులు కంచర్ల జాన్‌బాబు మాదిగ కోరారు. గ్రామంలో కరెంటు పోల్స్ కొత్తవి ఏర్పాటు చేసేందుకు డ్యామేజ్ పోల్స్ కొనుగోలు నిమిత్తం సుమారు రూ.8 లక్షలు మంజూరు అయ్యాయని ఇంతవరకు పోల్స్ ఏర్పాటు చేయలేదని ఆయన అన్నారు. కాలనీ ఏర్పడి 38 సంవత్సరాలు అవుతున్నప్పటికీ సరైన సౌకర్యాలు లేక ప్రజల జీవనం కష్టంగా ఉందన్నారు. కరెంట్ పోల్స్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల జీవ జనజీవనాలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఎస్సీ కాలనీలో 1,2 తేదిలలోపే రీడింగ్ తీయాలని కోరారు. లేకుంటేఏ తాము సబ్సిడీ కోల్పోతున్నామని ఆరోపించారు. ఇప్పటికైనా కరెంట్ సిబ్బంది ఎస్సీ కాలనీలో ఉన్న కరెంట్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు.

# పల్నాడు జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు కృష్ణమూర్తికి సత్కారం

**నరసరావుపేట టౌన్, మార్చి 15 ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ పల్నాడు జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షులు కర్నాటి కృష్ణమూర్తిని బుధవారం స్థానిక దివ్యాంగుల కమ్యూనిటీహాల్లో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 1989 నుండి నవభారత దివ్యాంగుల సంక్షేమ సంఘాన్ని ఆయన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వందలాది మందికి ట్రై సైకిల్స్, సదరమ్ సర్టిఫికెట్స్, పలు హాస్పటల్స్‌లో ఉద్యోగాలు ఆయన ఇప్పించి సహాయం చేశారని తెలిపారు. పెన్షన్ రాని వారికి పెన్షన్లు ఇప్పించారని, 70 మంది దివ్యాంగులకు



వివాహాలు జరిపించారని తెలియజేశారు. అనంతరం సన్మానగ్రహీత కర్నాటి కృష్ణమూర్తి మాట్లాడుతూ జిల్లా అధ్యక్ష బాధ్యతలను తనపై నమ్మకంతో అప్పగించిన సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా దివ్యాంగుల హక్కులు, సౌకర్యాలపై నిరంతరం కృషి చేస్తానని కర్నాటి కృష్ణమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంచాల స్వామి, శ్రీను, వెంకటేష్, కటూరు శ్రీనివాసరావు, కానాల గంగయ్య, లక్ష్మి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ మూర్తి మృతి ...పలువురు సంతాపం

**రొంపిచర్ల, మార్చి 15 ప్రభాతవార్త :** జర్నలిస్ట్ మాదిరాజు మూర్తి (రమామూర్తి) బుధవారం కన్నుమూశారు. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు సమాచారం తెలుసుకొని మూర్తి భౌతికకాయాన్ని సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విలువలతో కూడిన జర్నలిస్ట్‌గా ఆయన పని చేశారని తెలిపారు. ఆయనను ఇప్పటికీ జర్నలిస్ట్ మూర్తిగానే అందరూ పిలిచేవారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీల నాయకులకు ఆయన దగ్గరగా ఉండేవారని తెలిపారు. ఆయన లేడనే వార్త బాధాకరంగా ఉందని డాక్టర్ అరవింద్‌బాబు ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్ అరవింద్‌బాబు వెంట నాయకులు కొల్లి బ్రహ్మయ్య, గోవిందరెడ్డి తదితరులు ఉన్నారు.

# కార్యకర్త కుటుంబానికి డాక్టర్ అరవింద్‌బాబు ఆర్థిక సహాయం

**నరసరావుపేట, మార్చి 15 ప్రభాతవార్త :** మండలంలోని పాలపాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త వంగల పిచ్చమ్మ (70) మృతిచెందారు. స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు బుధవారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఆమె భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు



వేసి నివాళులర్పించారు. ఆమె మృతిపట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కొల్లి బ్రహ్మయ్య, పులిమి రామిరెడ్డి తదితరులు ఉన్నారు.

# పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**కారంపూడి, మార్చి 15 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కారంపూడిలోని ఏపీ మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం పకడ్బందీగా ప్రారంభమయ్యాయి. మండలంలో 237 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 228 మంది హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ గంగానాయక్ తెలిపారు. పరీక్షా కేంద్రానికి వచ్చే విద్యార్థులకు నిబంధనలు తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్నిచర్యలు



తీసుకుంటున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. పరీక్షా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రం వద్ద ఆరోగ్య, పోలీసు శాఖ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు.

# బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కాన్షీరాం

**మాచర్ల, మార్చి 15 ప్రభాతవార్త:** బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కాన్షీరాం అని పలువురు కొనియాడారు. మాచర్ల పట్టణంలో బుధవారం కాన్షీరాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ



ఇన్‌చార్జి డాక్టర్ సైదులు, బాషా, మాచర్ల రామారావు, నాగేశ్వరరావు, అశోక్ పాల్గొన్నారు.

# ఆర్‌బీకే సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**వెల్దుర్తి, మార్చి 15 ప్రభాతవార్త:** రైతులు రైతు భరోసా కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి అన్నారు. బుధవారం ఆయన వ్యవసాయ మార్కెట్‌యార్డు చైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డితో కలిసి మండలంలోని గంగలకుంట, గొట్టిపాళ్ల గ్రామాల్లో గల రైతు భరోసా కేంద్రాలను పరిశీలించారు.



సాయిమార్కొండారెడ్డి మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది రైతు భరోసా కేంద్రాల్లో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో పుల్లారెడ్డి, రామాంజినేయులు పాల్గొన్నారు.

## పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# కల్తీలపై నిరంతర నిఘా

**నరసరావుపేట టౌన్, మార్చి 15 ప్రభాతవార్త :** కల్తీలపై నిరంతర నిఘా కొనసాగుతుందని కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. బుధవారం కల్తీ వ్యాపారాలపై వినియోగదారుల్లో అవగాహన కల్పించేందుకు హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ ఎల్.శివశంకర్, జేసి శ్యామ్‌ప్రసాద్, తూనికలు కొలతలశాఖ అధికారులు, వినియోగదా



రుల సంఘాల నాయకులు వెంకటేశ్వరరావు, పూనూరి కృష్ణకుమారి, అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ శివశంకర్ మాట్లాడుతూ వ్యాపారాలు నిర్వహించే సంస్థలపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలన్నారు. ఆధునిక సమాజంలో సాంకేతిక వ్యవస్థ ద్వారా వచ్చిన ఆన్‌లైన్ వ్యాపారాలపై దృష్టి పెట్టాలన్నారు. గ్యాస్ కంపెనీలు, ఆయిల్ కంపెనీలు, చౌకధరల దుకాణాలు, వ్యాపార కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉండాలన్నారు. వినియోగదారులకు కలిగే ప్రయోజనాలు, ఇబ్బందులు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు గోడ పత్రికలను ఆవిష్కరించినట్లు కలెక్టర్ శివశంకర్ తెలియజేశారు.

# బాలకృష్ణ సంస్కారం మరచి మాట్లాడటం శోచనీయం

## : ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట, మార్చి 15 ప్రభాతవార్త :** హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సంస్కారం మరచి మాట్లాడటం శోచనీయమని, ఎవరో ఏదో చెప్పారని వాస్తవాలు తెలుసుకోకుండా నోటికి ఏది వస్తే అది మాట్లాడటం పద్ధతి కాదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బాలకృష్ణ తనపై చేసిన వ్యాఖ్యలకు ఆయన సమాధానం చెప్పారు. ఎవరో ఏదో చెప్పారని విద్యాధికుడు, పవిత్రమైన వృత్తిలో ఉన్న వైద్యునిగా రెండు సార్లు అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన శాసనసభ్యుడినైన తనపై ఇంకితజ్ఞానం మరచి ఏ విధంగా మాట్లాడతారని ఆయన ప్రశ్నించారు. ఒక శాసనసభ్యుడిని పెట్టుకొని అమర్యాదగా మాట్లాడటం, పిచ్చి పిచ్చి హెచ్చరికలు చేయడం మానుకోవాలన్నారు. సినిమాలలో షాట్ కెమేరా అనగానే డైలాగులు చెప్పడం కాదన్నారు. తాను దేనికైనా సిద్ధమన్నారు.



ఆరోపణ చేసిన వారు వారి స్థాయి ఏమిటి, క్యారెక్టర్ ఏమిటి, అసలు వాడు ఏం చేస్తుంటాడో తెలియకుండా గొప్పవారిమని చెప్పుకునేవారు దిగజారి వ్యాఖ్యలు చేయడం శోచనీయమన్నారు. అసలు అక్కడ ఏం జరిగిందో తెలుసుకోకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. వాస్తవాలు తెలుసుకోవాలని, పనికిమాలిన అవాస్తవాలను ప్రచారం చేసే వారి మాటలు విని ప్రవర్తించడం మానుకోవాలని, మనిషి అనేవాడికి రెండు కళ్ళే ఉంటాయని మూడవ కన్ను ఉండదని బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి ఎద్దేవ చేశారు. మరోసారి ఇటువంటి పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే తమ వైపు నుండి కూడా అదే స్థాయి మాటలు వస్తాయని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు.

# పూడా చైర్మన్, వైస్ చైర్మన్‌లకు సత్కారం

**నరసరావుపేట, మార్చి 15 ప్రభాతవార్త :** పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ మిట్టపల్లి రమేష్, వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాసరెడ్డి, ప్లానింగ్ ఆఫీసర్ గురవారెడ్డిలను బుధవారం రాష్ట్ర లైసెన్స్‌డ్ ఇంజనీర్స్ సంక్షేమ సంఘం కార్య నిర్వాహక కార్యదర్శి కొమ్మసాని కమలాకరరెడ్డి సత్కరించారు. పల్నాడు పట్టణ అభివృద్ధి, ప్రణాళికా సంస్థ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కొమ్మసాని కమలాకరరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన పల్నాడు జిల్లా



అభివృద్ధికి పూడా సంస్థ కృషి చేస్తుందనే ఆకాంక్షను ఆయన వ్యక్తం చేశారు. అదే విధంగా సంస్థ కార్య కలాపాలు నిర్వహించే కార్యాలయం అందుబాటులోకి రావడం సంతోషమన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు డి.వి.రఘురాం, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్లాష్ మాబ్

**నరసరావుపేట, మార్చి 15 ప్రభాతవార్త :** తిరుమల ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు బుధవారం ఫ్లాష్ మాబ్‌ను కళాశాల ఆవరణలో బుధవారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ పాల్గొని మాట్లాడారు. సాంకేతికరంగ విద్యార్థులను ప్రోత్సహించేందుకు కళాశాలలో రెండు రోజుల పాటు జాతీయ స్థాయి సాంకేతిక, సాంస్కృతిక సమ్మేళనం జరుగుతుందన్నారు. విద్యార్థులచే



ఫ్లాష్‌మాబ్, ముగ్గుల పోటీలు నిర్వహించామన్నారు. 16,17 తేదీలలో పోటీల నిర్వహణ ఉంటుందన్నారు. 18వతేదీ సాంకేతిక విభాగంలో పత్ర సమర్పణ, పోస్టర్ ప్రజంటేషన్, క్విజ్, కోడ్ హంట్ అంశాలలో పోటీలు ఉంటాయన్నారు. సాంస్కృతిక విభాగంలో చిత్రలేఖనం, నృత్యం, వాద్య సంగీతం, సాంప్రదాయ వస్త్రధారణ పోటీలు జరుగుతాయన్నారు. క్రీడలలో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, బాస్కెట్ బాల్, పరుగు, త్రోబాల్, షాట్‌పుట్, క్యారమ్స్ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ తెలియజేశారు.

# ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గోడ పత్రికల ఆవిష్కరణ

**నరసరావుపేట, మార్చి 15 ప్రభాతవార్త :** ఏఎంరెడ్డి విద్యాసంస్థలలో బుధవారం ఈ నెల 28,29 తేదీలలో జరగబోయే ఏఎంఆర్ ఇగ్నైటెడ్ మైండ్స్-2023 ఫెస్ట్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అట్లూరి శాంతి - శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ప్రతిష్ఠాత్మకంగా రెండు రోజుల పాటు



ఫెస్ట్ జరుగుతుందన్నారు. పల్నాడు, గుంటూరు, ప్రకాశం, కృష్ణా, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుండి వందల సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. టెక్నికల్, సాంస్కృతిక విభాగాలలో పోటీలు జరుగుతాయన్నారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. అదే విధంగా ఈ నెల 20వతేదీ నుండి రాష్ట్ర స్థాయి క్రీడలు జరుగుతాయన్నారు. ప్రముఖ గాయనీ గాయకులకు 29వతేదీన మ్యూజికల్ నైట్ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డాక్టర్ జయకృష్ణ, డాక్టర్ భార్గవభూషణ్, కృష్ణారెడ్డి, లక్ష్మిసురేఖ, అజయ్ పాల్గొన్నారు.

# న్యాయ సేవా పథకాల అమలు న్యాయవాదిగా ఈకే

**సత్తెనపల్లి, మార్చి 15 ప్రభాతవార్త :** సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార కమిటీలో న్యాయ సేవా పథకాల అమలు న్యాయవాదిగా ఎం.ఏడుకొండలను నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్వోన్నత లీగల్ సర్వీసెస్ అథారిటీ ఉత్తర్వులు జారీ చేసింది. జర్నలిస్టుగా, జన విజ్ఞాన వేదిక పట్టణ అధ్యక్షులుగా సుపరిచితులైన ఈకే లీగల్ సర్వీస్ న్యాయవాదిగా ఎంపిక అవ్వడం పట్ల పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పట్టణ ప్రముఖులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానులేనన్నారు. తనకు లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పేద, బలహీన వర్గాల ప్రజలకు సమన్యాయం చేయడానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

# కంభంపాడులో మిరప క్షేత్ర ప్రదర్శన

**నూజెండ్ల, మార్చి15, ప్రభాతవార్త:** మండలంలోని కంభంపాడు గ్రామంలో వట్టికొండ శ్రీనివాసరావు పంట పొలంలో మిరప క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రైతులు సుమారుగా 1000 మంది హాజరయ్యారు. ప్రజ్వల్ సీడ్స్ కంపెనీ మిరప పిఎస్ తరు 3, తేజ 8888 రకం అధిక దిగుబడి వస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. సుమారు 40 క్వింటాళ్ళ దిగుబడి ఉంటుందని



చెప్పారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు ఎన్. శ్రీనివాసరావు, రాజ్యలక్ష్మి సీడ్స్ అండ్ ఫెస్టిసైడ్స్ మహనందీశ్వరరావు, ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాన్షీరాం 89వ జయంతి

**వినుకొండ, మార్చి15, ప్రభాతవార్త:** బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షీరాం 89వ జయంతి వేడుకలు స్థానిక పట్టణ బీఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వేల్పుల రాంబాబు తదితర నాయకులు ముందుగా




కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు రాంబాబు మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీని నెలకొల్పి రాజ్యాధికారం సాధించిన గొప్ప యోధుడు కాన్షీరాం అన్నారు. ఆయన స్ఫూర్తిగా బహుజనులందరూ ఏకమై రాజ్యాధికార దిశగా పయనించాలని ఆ మేరకు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 16వ వార్డులో న్యాయ విజ్ఞాన సదస్సు

**సత్తెనపల్లి, మార్చి 15 ప్రభాతవార్త :** పట్టణంలోని 16వ వార్డు శాస్త్రినగర్‌లో బేడ బుడిగ జంగాలు నివసించే ప్రాంతాల్లో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. రాష్ట్ర న్యాయసేవాధికార కమిటీ ఆదేశాల మేరకు సత్తెనపల్లి సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయసేవాధికార కమిటీ చైర్మన్ డి.నాగ వెంకటలక్ష్మి సూచనల మేరకు కార్యక్రమం జరిగింది. సదస్సులో న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్ నాగ



వెంకట లక్ష్మీ మాట్లాడుతూ ఒక వ్యక్తిని అరెస్ట్ చేసిన 24 గంటల్లో న్యాయమూర్తి ఎదుట హాజరు పరచాలన్నారు. ప్యానల్ న్యాయవాది దివ్వెల శ్రీనివాసరావు మాట్లాడుతూ అరెస్ట్, బెయిల్, రిమాండ్ తదితర అంశాల గురించి తెలియజేశారు. ఈ ప్రాంతాల్లో నివాసం ఉండే గోవిందమ్మ గత కొన్ని సంవత్సరాలుగా రైస్ కార్డు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని పారా లీగల్ వాలంటీర్లు షేక్.సుభాని, షేక్.ఖాజాల దృష్టికి వారు తెచ్చిన 8 రోజుల్లోపు సంబంధిత అధికారులతో మాట్లాడి ఆమెకు రేషన్ కార్డు మంజూరు చేపించి న్యాయ విజ్ఞాన సదస్సులో అందించడం జరిగిందన్నారు.

# డిపాజిట్ల సేకరణ పై దృష్టి సారించండి

**సత్తెనపల్లి, మార్చి 15 ప్రభాతవార్త :** చిన్న మొత్తాల పొదుపు పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి డిపాజిట్ల సేకరణపై పోస్టల్ ఏజెంట్లు దృష్టి సారించాలని నరసరావుపేట పోస్టల్ సూపరింటెండెంట్ పి.వెంకటస్వామి ఆదేశించారు. సత్తెనపల్లిలోని స్టేషన్‌రోడ్డులో ఉన్న ప్రధాన తపాళా కార్యాలయంలో ఏజెంట్లతో పోస్టల్ సూపరింటెండెంట్ వెంకటస్వామి



బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పోస్టాఫీసు పొదుపు పథకాల్లో పెట్టుబడి పెట్టలని విజ్ఞప్తి చేశారు. పొదుపు పథకాల్లో పెట్టుబడి పెడితే మీ సొమ్ముకు భద్రత ఉంటుందన్నారు. రికరింగ్ డిపాజిట , నేషనల్ సేవింగ్స్ తపాలా జీవిత భీమా గ్రామీణ తపాలా భీమాలో పెట్టుబడి పెట్టాలని సూచించారు. ఈ సమావేశంలో పోస్టు మాస్టర్ జె.రామకృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటిని సరఫరా చేయడంలో మున్సిపల్ అధికారులు వైఫల్యం

**సత్తెనపల్లి, మార్చి 15 ప్రభాతవార్త :** పట్టణంలోని పలు వార్డుల్లో ప్రతి నిత్యం సకాలంలో మంచినీటి సరఫరా చేయడంలో మున్సిపల్ అధికారులు వైఫల్యం చెందారని బిజెపి పట్టణ అధ్యక్షులు దివ్వెల శ్రీనివాసరావు అన్నారు. స్థానిక తాడువాయి రాములు భవన్‌లో బుధవారం ప్రెస్‌నోట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసలే వేసవికాలం నీటి వినియోగం అన్ని రకాలుగా పెరుగుతాయన్నారు. మున్సిపల్ అధికారులు ముందు చూపు లేకుండా పట్టణంలోని పలు వార్డుల్లో మంచినీటి సరఫరాలో అంతరాయం కలుగజేస్తున్నారన్నారు. మంచినీరు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. పన్నుల వసూళ్ళపై ఉన్న శ్రద్ధ మంచినీటిని సకాలంలో సరఫరా చేయడంలో పెట్టాలని దివ్వెల శ్రీనివాసరావు కోరారు.

# కోడెల అన్న క్యాంటీన్ ద్వారా పేదలకు అన్నదానం

**సత్తెనపల్లి, మార్చి 15 ప్రభాతవార్త :** ఆకలితో ఉన్నవారికి పట్టెడు అన్నం పెట్టాలని తమ అభిమాన నాయకుడు స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆశయాలను నిర్విఘ్నంగా తనయుడు యువనేత డాక్టర్ కోడెల శివరామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్, ఇస్కాన్ ఫౌండేషన్ సంయుక్తంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా బుధవారం పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ వద్ద అన్న క్యాంటీన్ ద్వారా నిరుపేదలకు



ఉచితంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పార్టీ తెలుగుయువత కార్యకర్తలు, ఆయా గ్రామాల నుండి వచ్చిన నిరుపేదలు, రైతు కూలీలు, వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. తండ్రి లాగే సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న యువనేత డాక్టర్ కోడెల శివరామ్ చేస్తున్న సేవలకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాన్షిరామ్ 89వ జన్మదిన వేడుకలు

**సత్తెనపల్లి, మార్చి 15 ప్రభాతవార్త :** బిసి సంఘాల ఆధ్వర్యంలో కాన్షిరామ్ 89వ జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా నాయకులు కాన్షిరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాన్షిరామ్ తన కాలంలో కుల వ్యవస్థను అంతం చేయాలనే లోతైన కోరికతో నడిచిన నాయకుడన్నారు. అణచివేతకు గురవు



తున్న వారందరిని మాట్లాడటానికి, ఇతరుల హక్కుల కోసం పోరాడటానికి అనుమతింప వేదికను సృష్టించాడన్నారు. భారతదేశంలోని కుల వ్యవస్థ మీద అవగాహన కల్పించిన గొప్ప సామాజికవాది అని అన్నారు. కాన్షీరామ్ తన జీవితమంతా వెనుకబడిన తరగతులను అధికారంలోకి తీసుకు రావడానికి వారి ఐక్య వాణిని అందించడానికి అంకితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మంగలపూరి నాగేశ్వరరావు, చావల వెంకటేశ్వర్లు, రాష్ట్ర దళిత సేవా దళ్ సభ్యులు తాళ్ళూరి అమర్నాథ్, మాజీ ఎంపిపి పచ్చల నాగేశ్వరరావు, చిమట అనిల్, బూర్సు శ్రీనివాసరావు, గోవిందు, చింకా అంకమ్మరావు, గుంజి విజయ్‌కుమార్, వెంకటస్వామి, దస్తగిరి, కోటేశ్వరరావు, శివరామకృష్ణ, తిరుపతిరావు, అప్పయ్య, చింతయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజస్థాన్‌లో వెకేషన్ టూర్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు ఏమాత్రం తీరిక సమయం దొరికినా వెంటనే ఫ్యామిలీతో కలిసి విదేశాల్లో వెకేషన్లు ప్లాన్ చేస్తుంటారనే సంగతి తెలిసిందే.. ఇటీవలే ఆయన పుష్ప2 షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. హైదరాబాద్ షెడ్యూల్ ముగించి వెంటనే ఫ్యామిలీతో చిన్నపాటి వెకేషన్ ప్లాన్‌చేశారు.. వేసవి కాలం పెరగటానికి ముందుగానే ఆయన రిలాక్స్ మోడ్‌లోకి వెళ్లారని తెలిసింది.. బన్నీ తన సతీమణి స్నేహారెడ్డి పిల్లలు ఆయాన్, అర్హలతో కలిసి చిన్నపాటి ట్రిప్‌కు వెళ్లారు. ప్రస్తుతం రాజస్థాన్–బర్వారాలో వెకేషన్‌ని ఆస్వాదిస్తున్నారు. బర్వారాలోని సిక్స్ సెన్సేస్‌ఫోర్ట్ ముందు ఫ్యామిలీతో దిగిన ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేయగా అది వైరల్‌ఆ అయ్యింది.. ఈ ఫొటోతో ఒక క్యాప్షన్ ను పెట్టారు. ఇక్కడ చాలా అందమైన ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆస్వాదించేందుకు కావాల్సిన సమయంఉంది. కుటుంబంతో ఒక చిన్న స్వీట్ బ్రేకన..'అని క్యాప్షన్ పెట్టారు. కాగా బన్నీ ఈనెలాఖులో పుష్ప2 చిత్రీకరణను పున:ప్రారంభించనున్నారు. ఈచిత్రాన్ని సుకుమార్ తెరకెక్కిస్తున్నారు.

## 'ఫలానా అబ్బాయి ..ఫలానా అమ్మాయి' నుంచి మరో సాంగ్

యువ హీరో నాగశౌర్య, దర్శకుడు శ్రీనివాస్ అవసరాల కలయికలో వస్తున్న హ్యాట్రిక్ మూవీ ఫలానా అబ్బాయి ఫలానా అమ్మాయి...పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, దాసరి ప్రొడక్షన్స్ కలిసి నిర్మిస్తున్నాయి. టీజీ విశ్వప్రసాద్, దాసరి పద్మజ నిర్మాతలు. ఈనెల 17న విడుదల



కానుంది.. ఈచిత్రంనుంచి వివేక్ సాగర్ సంగీతం అందించిన 'కఫీఫీ' పాటను విడుదల చేశ్వారు. ఈ లిరికల్ వీడియోను బుధవారం విడుదల చేశారు. ఈ పాట అందరినీ ఉత్సాహంలో నింపేసింది.. ఇందులో హీరోహీరోయిన్ల డ్యాన్స్ ఆకట్టుకుంది..

## కామెడీ డ్రామాగా 'భువన విజయమ్'

సునీల్, శ్రీనివాస్‌రెడ్డి, వెన్నెల కిశోర్, ధనరాజ్, యలమంద చరణ్ హిమాలయా స్టూడియో మాన్షన్స్, మిర్త్ మీడియా కామెడీ డ్రామా భువన విజయమ్.. టీజర్‌ను ప్రముఖ దర్శకుడు మారుతి విడుదల చేశ్వారు.. టీజర్ ఒక ఆసక్తికరమైన వాయిస్‌ఓవర్‌తో ప్రారంభమైంది.. ఒక హీరో,, అతని కథేంటో అతనికే తెలియదు.. ఒక ప్రొడ్యూసర్.. తనకి జాతకాల పిచ్చి.. ఒకరంటే ఒకరికి పడదు.. ఎనిమిది మంచి రచయితలు, చనిపోయినా కూడ ఇంకా మనసుల మధ్య



తిరుగుతున్న ఓ ఆత్మ. చావు బతుకుల మధ్య ఉన్న కూతురిని బతికించుకోవటానికి ఓ తండ్రి పడే వేదన.. పది లక్షలు.. ఎనిమిది మంది. ఏడు కథలు. నాలుగు గోడలమధ్య మూడు గంటల కాలంలో ఇద్దరు చావాలి... ఈ కథ తేలాలి.. అంటూ సాగిన వాయిస్ ఓవర్.. ఒక్కొక్కపాత్రను పరిచయం తీరు ఆకట్టుకుంది.. శేఖర్ చంద్ర సంగీతం అందిస్తున్నారు.. శ్రీమతి లక్ష్మి సమర్పిస్తున్న ఈచిత్రంలోగోపరాజు రమణ, రాజన తిరందాసు, రాఘవ, ఆనంద్ తదితరులు నటిస్తున్నారు.. వేసవిలో ఈసినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.

## చెంగారెడ్డి క్యారెక్టర్‌లో జోజు జార్జ్



పంజా వైష్ణవ్‌తేజ్ హీరోగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం నిర్మాణ కార్యక్రమాలు ముగింపు దశకు చేరుకున్నాయి.. వైష్ణవ్‌తేజ్ కెరీర్‌లో నాలుగో సినిమాగా రూపొందుతోంది..ఈచిత్రం ద్వారా శ్రీకాంత్ ఎన్‌రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని నిర్మాతలు ఎస్.నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ చిత్ర సమర్పకులుగా వ్యవహరిస్తోంది.. వైష్ణవ్ ఈచిత్రంలో మాస్ అవతార్‌లో కన్పించనున్నారు. ఈచిత్రం నుంచి విలన్‌పాత్రధారి పాత్రను పరిచయం చేశారు.. తాజాగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశ్వారు. ప్రముఖ మలయాళ నటుడు జోజు జార్జ్ ఈచిత్రంలో చెంగారెడ్డి అనే శక్తివంతమైన పాత్రలో నటిస్తున్నారు.. పూర్తిస్థాయి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోంది.. త్వరలో చిత్రం టైటిల్, మరిన్ని వివరాలను తెలియజేస్తామన్నారు.

## 'విల్లా 369' ఫస్ట్‌లుక్ విడుదల




విగన్ క్రియేషన్స్ సమర్పణలో విజయ్, శీతల్‌బట్ హీరో, హీరోయిన్లుగా సురేష్ ప్రభు దర్శకత్వంలో విద్య గణేష్ నిర్మాతగా, డాక్టర్ రాకేష్ సహనిర్మాతగా కలిసి చేస్తున్న చిత్రం విల్లా 369.. షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది.. ఈచిత్రం ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను ప్రముఖ దర్శకుడు తేజ విడుదల చేశారు.. దర్శకుడు మంచి కథను ఎంచుకున్నారని ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.. నిర్మాత మాట్లాడుతూ,మంచి టీంను ఎంపిక చేసుకోవటం జరిగిందన్నారు. అందరూ చక్కటి అవుట్‌పుట్ ఇచ్చారన్నారు.. మహావీర్ అద్భుతమైన సంగీతం అందించారన్నారు.. త్వరలోఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు సురేష్ ప్రభు తదితరులు మాట్లాడారు.



## అందాల భామ బిజీబిజీ

కృతిశెట్టి.. తెలుగులో ఉప్పెన సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది కన్నడ భామ.. తొలి సినిమాతోనే హిట్ అందుకుంది.. అంతేకాదు ఏకంగా 100 కోట్ల క్లబ్‌లో ఆచిత్రం జాయిన్ అయ్యింది.. తర్వాత ఆమె చేసిన రెండు సినిమాలు హిట్‌లుగా నిలిచాయి.. ప్రస్తుతం ఈభామ నాగచైతన్య హీరోగా చేస్తున్న 'కస్టడీ'లో నటిస్తోంది.. ఈ మూవీ రిలీజ్‌కు రెడీ అయ్యింది. ఆపై శర్వానంద్–శ్రీరామ్ ఆదిత్య కాంబినేషన్‌లో సినిమాను స్టార్ చేయనుంది.. ఇందులో ఆమె హీరోయిన్‌గా నటిస్తోంది.. ఇదిలా ఉంటే తమిళంలో సూర్య హీరోగా తెరకెక్కనున్న పాన్‌ఇండియా మూవీలో కృతి ఇప్పటికే హీరోయిన్‌గా ఫిక్స్ అయ్యింది. అంతేకాకుండా శివ దర్శకత్వంలో చేస్తున్న సినిమా కూడ త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. మలయాళంలో ట్వినో థామస్ హీరోగా తెరకెక్కనున్న పాన్‌ఇండియా మూవీలో కృతిశెట్టి హీరోయిన్‌గా కన్ఫర్మ్ అయ్యింది. ఈ మూవీతోనే మైత్రీ మూవీ మేకర్స్ మలయాళంలోకి ఎంట్రీ ఇస్తోంది..మొత్తంగా చూస్తే కృతిశెట్టి రెండు పాన్‌ఇండియా సినిమాలు, మూడు సౌత్ ద్విభాషా చిత్రాల్లో నటించనుండటం విశేషమే.

## వెయ్యినొక్క జిల్లాల వరకు..



రవితేజ తాజా మూవీ 'రావణాసుర'.. తాజాగా టీజర్ ఈచిత్రంపై క్యూరియాసిటీని పెంచేసింది.. ఇందులో రవితేజ డిఫరెంట్ లుక్స్‌లో కన్పిస్తున్నారు. సుధీర్ వర్మ దర్శకత్వం వహించిన ఈచిత్రం యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది.. హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు. మూడవ సింగిల్ వేయినొక్క జిల్లాల వరకు.. ప్రోమోతో ఆసక్తిని పెంచిన మేకర్స్ తాజాగా లిరికల్ వీడియోతో ముందుకు వచ్చారు. రెట్రో స్టయిల్‌లో ఈ పాట సాగింది.. రవితేజ క్రేజీ డాన్సులు ఆకుట్టుకున్నాయి.. అభిషేక్ పిక్చర్స్, ఆర్‌టి టీమ్ వర్క్స్‌పై అభిషేక్ నామా, రవితేజ నిర్మిస్తున్నారు.. ఏప్రిల్ 7న వేసవి స్పెషల్‌గా ప్రపంచ వ్యాప్తంగా ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది..


## దిల్‌రాజుసార్ సపోర్ట్ మర్చిపోలేను: వేణు



దిల్‌రాజు సారధ్యంలో శిరీష్ సమర్పణలో దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్, హన్షిత నిర్మించిన చిత్రం బలగం.. ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్‌రామ్ జంటగా నటించారు.. ఈ చిత్రాన్ని వేణు ఎల్దండి తెరకెక్కించారు. ఇటీవల విడుదలైన ఈచిత్రం మంచి హిట్‌ను అందుకుంది. ఈసందర్భంగా దర్శకుడు వేణు మీడియాతో మాట్లాడారు ఆయన మాటల్లోనే.. 20ఏళ్లుగా నటిస్తున్నాను. రెండు వందల సినిమాలు చేశాను.. మంచి కమర్షియల్ సక్సెస్ రాలేదు.. ఎపుడొస్తుందో తెలియదు. అప్పటి వరకు ఖాళీగా ఉండటం ఎందుకని రాయటం మొదలుపెట్టాను.. కొన్ని సినిమాలకు రాశాను.. నేను రాసిన డైలాగులు, సీన్స్ అన్ని స్క్రీన్‌పై వర్కవుట్ అవుతున్నాయి.. నన్నునేను ప్రమోట్ చేసుకుందామని, రెండు, మూడు కథలను తయారుచేసుకున్నాను.. తర్వాత రెగ్యులర్‌గా అన్పించాయి.. రొటీన్‌కు భిన్నంగా వెళ్లాలనిపించింది. మరాఠీ, మలయాళ సినిమాలు, తమిళ రా మూవీసన నాపై ఎక్కువ ప్రభావం చూపాయి.. అలా మనం ఎందుకు చేయకూడదనే ప్రాసెస్‌లోనే బలగం కథను తయారు చేసుకున్నాను.తెలంగాణ కల్చర్‌లో చేదు నోరు అనేది ఉంది. బలగం సినిమాలో చూపించిన కొమరయ్య క్యారెక్టర్ మా పెద్దనాన్న.. నేను యాక్టర్‌ను కాబట్టి నాకోసం రాసుకున్న కథ..అయితే నాపై నాలుగు కోట్ల బడ్జెట్ ఎవరుపెడ్తారు కాబట్టి నా కంటెంట్‌గా 50–60 లక్షల్లో సినిమా తీసేద్దామనుకున్నా.. ఆ సమయంలో నా స్నేహితుడు నిర్మాత ప్రదీప్ చిలుకూరి కలిసినపుడు కథ చెప్పాను.. సరదాగా చెప్పాను.. ఆ తర్వాత దీని వాల్యూ ఏంటో నీకు తెలుసా? అని అన్నాడు..కథ మామూలు యవ్వారంగా లేదు..వేరే రేంజ్‌లో ఉందన్నాడు.. అపుడు శివరాంగారు కథ గురించి మాట్లాడుతూ, ఈ కథ పెద్దవ్యక్తి చేతుల్లోఉంటే మరో స్థాయిలో ఉంటుందని దిల్‌రాజు గారి దగ్గరకు తీసుకొచ్చారు. ఆయనకు కూడ కథ నచ్చటంతో ఈసినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. ఇకపై నేను చేయబోయే సినిమాల్లో ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుంది.. అయితే ఏ ఏమోషన్స్ ఉంటాయని ఇపుడే చెప్పలేం..యూనివర్సల్‌గా కథను చెప్పాల్సి ఉంది.. దిల్‌రాజుగారికి ఆల్‌రెడీ ఓ లైన్ చెప్పాను. ఇది కాస్త పెద్దస్పాన్‌లోనే ఉండొచ్చు..

## మోస్ట్ వాచ్డ్10వ నాన్‌ఇంగ్లీష్ సిరీస్‌గా రానా నాయుడు రికార్డు

రానా నాయుడు నెట్‌ఫ్లిక్స్‌లో అనూహ్య స్పందన రాబట్టుకుంటోంది.. అంతేకాదు ఓ అరుదైన ఘనతను సాధించింది.. గ్లోబల్ టాప్ 10 సిరీస్ జాబితాలో స్థానం దక్కించుకుంది. ప్రేక్షకులపై చెరగని ముద్ర వేసుకుంది.. ఈసిరీస్ గణనీయ సంఖ్యలో వాచ్ అవర్స్ పొందింది.. తప్పకుండా చూడాల్సిన సిరీస్‌గా నిలిచింది.. ముఖ్యంగా రానా నాయుడు తెలుగు మార్కెట్ నుంచి ఇద్దరు ప్రముఖ స్టార్స్ కలిగిన ఉన్న మొదటి నెట్‌ఫ్లిక్స్ సిరీస్.. వీరిస్టార్ పవర్ ప్రేక్షకులను అమితంగా ఆకర్షించింది.. మొదటివారంలో రానానాయుడు 8,070, 000 వాచ్ అవర్స్ పొంది అత్యధికంగా వీక్షించిన నాన్ ఇంగ్లీష్ సిరీస్‌ల్లో 10వ స్థానంలో నిలిచింది.




## ఆస్కార్ పార్టీ ఇచ్చిన రాజమౌళి..

ఆస్కార్ వేడుక ముగిశాక దర్శకధీరుడు రాజమౌళి లాస్‌ఏంజిల్స్‌తో ఆయన అద్దెకు తీసుకున్న నివాసంలో సక్సెస్‌పార్టీ ఇచ్చారు.. ఈ పార్టీలో ఎంఎం కీరవాణి పియానో వాయిస్తూ ఆహ్లాదం నింపారు.. ఇక ఈ సెలబ్రేషన్స్‌లో ఆర్‌ఆర్‌ఆర్‌కు వచ్చిన అవార్డులు అన్నింటినీ కూడ ఒకే చోట పెట్టారు. వాటి మధ్యలో ఆస్కార్ అవార్డులను ఉంచారు.. ఇక నాటు నాటు.. సాంగ్ బెలూన్స్



ఆర్‌ఆర్‌ఆర్ బెలూన్స్‌తో ఇల్లు మొత్తం డెకరేట్ చేశారు. దీంతో ఈ ఆస్కార్ సెలబ్రేషన్స్‌ను యూనిట్ చాలా గ్రాండ్‌గా చేసుకుందని తెలిసింది.. ఇక ఇండియాకు వచ్చాక కూడ వారికి గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పటాఇనకి ఆయా స్టార్లు, అభిమానులు సిద్ధం అవుతున్నారు.. అదే సమయంలో తెలంగాణ ప్రభుత్వం కూడ ఆర్‌ఆర్‌ఆర్ టీంకు ప్రత్యేకంగా అభినందించి సత్కరించాలని అందుకు సిద్ధమైందని తెలిసింది.

## నా కల నిజమైంది: సమంత

సౌత్‌స్టార్ భామ సమంత రూత్‌ప్రభు ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'శాకుంతలం'. గుణశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కింది. ఈ చిత్రంలో సమంత టైటిల్ రోల్‌లో నటిస్తున్నారు.. ఈచిత్రాన్ని ఏప్రిల్ 14న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. గుణ టీమ్ వర్క్స్ పతాకంపై నీలిమ గుణ నిర్మించారు. ఈచిత్రంలోదేవ్ మోహన్, మోహన్‌బాబు,



అనన్య నాగళ్ల తదితరులు కీలకపాత్రల్లో నటిస్తున్నారు. ఈచిత్రం రిలీజన డేట్ దగ్గర పడటంతో యూనిట్ ప్రమోషన్స్‌ను వేగవంతం చేసింది.. కాగా ఈచిత్రం విజయం కోరుకుంటూ బుధవారం పెద్దమ్మతల్లి ఆశీస్సులు తీసుకున్నారు. సినిమాపై ఎంతో ఎగ్జయిటింగ్‌గా ఉన్న సమంత మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశ్వారు. ఏప్రిల్ 14న శాకుంతలం రిలీజ్ అవుతుందని, నాలో ఉన్న చిన్న పిల్ల సంతోషంతో కేకలు వేస్తోందని, నా జీవితాంతం డిస్నీ సినిమాలను ఇష్టపడతానని, అలా చివరకు అలాంటి దానిలో భాగం అయ్యానని పేర్కొన్నారు. కల నిజమైంది అంటూ పేర్కొన్నారు. సమంత చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది.. ఈచిత్రానికి మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.

## 'అన్నపూర్ణ ఫొటో స్టూడియో'



బిగ్ బెన్ సినిమాస్ బ్యానర్‌లో వస్తున్న 6వ చిత్రం అన్నపూర్ణ ఫొటో స్టూడియో.. చైతన్య రావు హీరోగా, లావణ్య హీరోయిన్‌గా నటిస్తున్నారు. తాజాగా ఈచిత్రం నుంచి ఫస్ట్‌లుక్‌ను సీనియర్ నిర్మాత దగ్గుబాటి సురేష్‌బాబు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు.. టీంకు ఆల్‌ది బెస్ట్ విషెస్ అని తెలిపారు. ఈచిత్రం మంచి విజయం సాధించాలనికోరు కుంటున్నానని అన్నారు. దర్శకుడు చెంచు ముద్దు మాట్లాడుతూ, యష్ గంగినేనిగారు నా కథ నచ్చి ఈ అవకాశం కల్పించారన్నారు. యంగ్ టీంతో పనిచేయటం జరిగిందన్నారు. 1980 బ్యాక్‌డ్రాప్‌లో ఉంటుందన్నారు. స్వచ్ఛమైన ప్రేమకథగా ఉంటుందన్నారు. కొన్ని ట్విస్టులు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ కూడ ఉంటాయన్నారు. సహజమైన నేటివిటీతో ఉండటం వల్ల చాలా మందికి వారి పాతజ్ఞాప కాలు గుర్తుకొస్తాయన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ లావణ్య, హీరో చైతన్యరావు, నిర్మాత యష్ రంగినేని తదితరులు మాట్లాడారు. షూటింగ్ పూర్తిచేసుకుని విడుదలకు ఈచిత్రం రెడీ అవుతోంది.



## ఆడియెన్స్‌కు కొత్తఅనుభూతి: అవినాష్ కొల్లా



నాని తాజాపాన్‌ఇండియా మూవీ దసరా.. దేశవ్యాప్తంగా అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఇదొకటి.. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది.. కీర్తిసురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి భారీఎత్తున నిర్మిస్తున్నారు. మార్చి 30న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.. ఈనేపథ్యంలో ఆర్ట్‌డైరెక్టర్ అవినాష్ కొల్లా మాట్లాడారు. ఆయన మాటల్లోనే..దసరా కథా నేపథ్యం పూర్తిగా భిన్నమైంది.. తెలంగాణలోకి ఒక ఊరికి సంబంధించిన కల్చర్ , అలవాట్లు, కట్టుబాట్లు ఉంటాయి.. ఆ ఊరికి కోల్‌మైన్ దగ్గరగా ఉంటుంది.. దీంతో పెద్దపెద్ద వాహనాలు ఊరి నుంచే వెళ్తాయి.. దానికారణంగా సహజంగానే రస్టిక్ టోన్ వచ్చింది. నానిగారితో జర్నీ చాలా బాగుంది.. నాకుపేరు వచ్చే కంటెంట్ ఉన్న సినిమాలు నానిగారి వల్లే వచ్చాయి.. ఆయన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నా వంతు న్యాయం చేస్తున్నాను.. ఈసినిమా కథకు విధమైన ఊరు కావాలి... దాని కోసం అడవిలాంటి ఒక ఖాళీ ప్రదేశం తీసుకుని భారీ విలేజ్ సెట్ వేశాం... ఇల్లు, స్కూలు, ఒక మైదానం, బార్ ఇలా ఒక ఐదు వందల మంది నివసించే గ్రామాన్ని నాచురల్‌గా క్రియేట్ చేశాం.. 98శాతం షూటింగ్ సెట్‌లోనే జరిగింది. ఒక కొత్త దర్శకుడికి ఇంత మంచి స్పెషాలిటీ ఇవ్వటం నిర్మాతల గొప్పతనం.. ఈ కథ అంత గ్రాండ్‌నెస్‌ను కోరుతుంది.. ఇంత మంచి కథకి ఖర్చు చేయటం అవసరమే.. రాత్రిళ్లు ఎక్కువ షూటింగ్ ఉండేది.. దాదాపు 800పైగా పనిచేశారు. బుల్‌డూజర్, క్రెయిన్ ఎపుడూ సెట్‌లోనే ఉండేది. దాదాపు 23 ఎకరాల్లో సెట్ వేశాం.. కొత్తగా చేయబోయే సినిమాలు ఉన్నారు. శంకర్, రామ్‌చరణ్ గారి సినిమా, నాని 30, ఏజెంట్ చిత్రాలు జరుగుతున్నాయి.

# కృత్రిమ మేధతో ఆడిటింగ్ ఖచ్చితత్వంపై ప్రభావం



కాగ్ గిరీష్ చంద్రముర్ము

**న్యూఢిల్లీ, మార్చి 15:** ఆడిటింగ్‌ప్రయోజనాలకోసం పూర్తిగా కృత్రిమ మేధపైనే ఆధారపడటం వల్ల ఖచ్చితమైన ఫలితాలు రావని, స్పష్టత కొరవడుతుందని, అనేక సవాళ్లు ఎదురవుతాయని కంట్రోలర్ ఆడిటర్‌జనరల్ గిరిష్‌చంద్రముర్ము పేర్కొన్నారు. ఇది కొత్తయుగానికి నాంది పలుకుతున్నదని, ఎలాంటి సవాళ్లు ఎదురవుతాయని ముందగానే చెప్పలేమని, అయితే అందుకు తగినట్లుగా మనం కొనసాగాల్సి ఉంటుందని అన్నారు. 15.7 లక్షలకోట్ల ప్రపంచ ఆర్థికవ్యవస్థలో 2030నాటికి కృత్రిమ మేధ కీలకపాత్రపోషించగలదని, అయితే ఇందుకు సంబంధించి ఆడిట్ నైతిక నియమావళికి సవాళ్లు ఎదురవుతాయన్నారు. కృత్రిమ మేధ టెక్నాలజీని ప్రజాస్వామ్య బద్ధీకరణ చేయడం అనివార్యం అవుతోందని అన్నారు. 2030నాటికి కృత్రిమ మేధ ప్రపంచ ఆర్థికవ్యవస్థకు 15.7 లక్షలకోట్ల డాలర్లను అందిస్తుందని అన్నారు. హెల్త్‌కేర్; రిటైల్, ఫైనాన్స్, వ్యవసాయం, ఆహారం, జలవనరులు, పర్యావరణం, కాలుష్యం, విద్య, ప్రత్యేక అవసరాలు, రవాణా, ఇంధనవనరులు, ప్రజాభద్రత, ప్రకృతి వైపరీత్యాల నివారణ యంత్రాంగం, న్యాయవ్యవస్థలపరంగా కూడా ఇపుడు కృత్రిమ మేధ కీలకం అవుతున్నదన్నారు. అయితే పారదర్శకత, సహేతుకత్వంపైనా ఆందోళన ఎదురవుతుందన్నారు. గోప్యతపై కృత్రిమమేధ ప్రతికూల ప్రభావం ఉండవచ్చన్నారు. కృత్రిమ మేధ ఆల్గో రిథమ్స్ అవగాహన లేమి కూడా కొంత సమస్యాత్మకం అవుతుందన్నారు. సంక్లిష్టమైన సమస్యలు వివిధ విభాగాలకు లింక్ అయి ఉంటాయని, ఇందుకు సంబంధించి ఖచ్చితత్వంతోకూడిన ఫలితాలు రాబట్టాల్సిన అవసరం ఉంటుందన్నారు.

# ఉల్లిరైతులను ఆదుకోవాలని

# 200 కిలోమీటర్లు రైతుల ర్యాలీ

## మహారాష్ట్ర ప్రభుత్వాన్ని కదిలించిన కిసాన్ మహార్యాలీ



**ముంబయి, మార్చి 15:** రైతు సమస్యలపై మహారాష్ట్ర సిపిఎం పార్టీ నిర్వహించిన ర్యాలీ ప్రభుత్వ పాలకులను కదిలించింది. నాశిక్‌లోని డిండోరినుంచి ప్రారంభించిన ఈ ర్యాలీ 200 కిలోమీటర్లు కవర్‌చేస్తూ రాజధాని ముంబయికి చేరింది. రైతులతోపాటు అసంఘటిత రంగ కార్మికులు, ఆశా వర్కర్లు, గిరిజన సంఘాల కార్యకర్తలు మొత్తంగా మార్చిలో పాల్గొన్నట్లు సిపిఎం నాయకులు పేర్కొన్నారు. ప్రత్యేకించి రైతులు పలు డిమాండ్లతో ఈ ర్యాలీని నిర్వహిస్తున్నారు. తక్షణ సాయంగా ఉల్లి రైతులకు క్వింటాలుకు 600 రూపాయలు విడుదలచేయాలని, మహారాష్ట్రలోని ఉల్లిరైతులు ధరలు పడిపోవడంతో అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే అధిక ఉత్పత్తికారణంగానే ఈపరిస్థితి వచ్చిందని, క్వింటాలుకు 300 రూపాయలు చొప్పునపరిహారం రైతులకు ప్రకటించారని అయినా ఎంతమాత్రం సరిపోదన్నారు. అలాగే 12 గంటలపాటు తమకు విద్యుత్‌సరఫరా కొనసాగించాలని, వ్యవసాయ రుణాలను రద్దుచేయాలనికోరారు. సోయాబీన్, పత్తి, కంది విత్తనాలు, పప్పుదినుసుల్లో ధరల వ్యత్యాసాలను కట్టడిచేయాలనిసూచించారు. ఇటీవలి కాలంలో కురిసిన అకాలవర్షాలు ఇతర ప్రకృతి వైపరీత్యాల్లో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలనికోరారు. అలాగే ర్యాలీలో పాల్గొన్న ఇతర వర్గాల వారు పాత పింఛన్ విధానాన్ని రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు కొనసాగించాలని 2005నుంచి జాయిన్ అయినవారికి పాత పింఛన్ పునరుద్ధరించాలని కోరారు. ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వం ఇద్దరు మంత్రులను రైతులతో చర్చలకు పంపించింది. దాదా భూసే, అతుల్ సావేలు రైతులతో సంప్రదింపులకు శ్రీకారంచుట్టారు. రైతుప్రతినిదులు ప్రభుత్వంతో చర్చలు ఇప్పటికీ సఫలం కాలేదని, వెంటనే ప్రభుత్వ ప్రతినిధులు చర్చించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలనికోరారు. ప్రతిపక్ష నేత అజిత్‌పవార్, సిపిఎం ఎమ్మెల్యే వినోద్ నికోల్ అసెంబ్లీలో మాట్లాడుతూ ప్రభుత్వం రైతులతో చర్చలుజరపాలని కోరారు. రైతులపరంగా 14 డిమాండ్లుచెప్పారని, ప్రభుత్వం వాటిని పరిశీలించి సాధ్యమైనంతమేర చర్యలు తీసుకుంటామని అన్నారు. 2018లో నాశిక్‌నుంచి ముంబయికి నిర్వహించినకిసాన్ లాంగ్‌మార్చ్ తరహాలోనే ఈ కిసాన్ యాత్రను కూడా కొనసాగించారు. ఆనాటి ర్యాలీని కూడా వామపక్షాలే పర్యవేక్షించాయి. వేలాదిగార ఐతులు పాల్గొన్నారు. వారంతా ఆనాడు రుణాలను రద్దుచేయాలని, అటవీ భూములను గిరిజన రైతులకు సాగుకోసం పంపిణీచేయాలని కోరారు. ర్యాలీ ముంబయికి చేరుకోగానే నాటి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ రైతుల డిమాండ్లను అంగీకరించారు.

# బాలీవుడ్ నటుడు సమీర్‌ఖాఖర్ మృతి



**ముంబయి, మార్చి15:** ప్రముఖ బాలీవుడ్ నటుడు సమీర్ ఖాఖర్(71) అనారోగ్యంతో మృతి చెందారు. కొంతకాలంగా శ్వాసకోశ వ్యాధితో బాధ పడుతున్న ఆయన బుధవారం తెల్లవారుజామున 4..30 గంటలకు కన్నుమూశారు. ఈ విషయాన్ని ఆయన సోదరుడు గణేశ్ ఖాఖర్ మీడియాకు వెల్లడించారు. మంగళవారం సమీర్‌కు శ్వాస తీసుకోవడంలో తీవ్ర ఇబ్బంది ఎదురైంది. దాంతో, వెంటనే మేము ఆయణ్ని ఆస్పత్రిలో చేర్పించాం. కానీ, పలు అవయవాలు పని చేయకపోవడంతో ఐసియులో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచార్లు అని గణేశ్ తెలిపారు. సమీర్ మరణంతో సెలబ్రిటీలు, అభిమానులు సంతాపం తెలుపుతున్నారు. సమీర్ 'నుక్కడ్' సీరియల్‌తో ఎంతో గుర్తింపు తెచ్చుకున్నారు. పుష్పక విమానం, జైహో, పరిందా, దిల్‌వాలే, రాజాబాబులాంటి హిట్ చిత్రాల్లోనూ ఆయన నటించారు. ఇటీవల 'ఫర్జి' అనే వెబ్ సిరీస్‌లోనూ ఆయన నటించారు.

# ప్రపంచదేశాల్లో 68.18 కోట్ల కరోనాకేసులు

## 68.13లక్షలకు పెరిగిన వైరస్ మరణాలు

**జెనీవా, మార్చి 15:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు స్వల్పంగా పెరుగుతున్నాయి. బుధవారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 68.18 కోట్లమందికి వైరస్‌సోకి 68.13 లక్షలమంది చనిపోయినట్లు నివేదికలు స్పష్టంచేస్తున్నాయి. మరో 40,138 మందిపరిస్థితి సీరియస్‌గా ఉంది. రికవరీలు 65.49 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.01 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.70 కోట్లమందికి కరోనాసోకి 20.23 లక్షలమంది చనిపోయారు. మరో 6456 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.36 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.50 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16.15 లక్షలమందిచనిపోయారు. మరో 7323 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 29.05 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.48 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.38 లక్షలమందిచనిపోయారు. మరో 15,568 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.94 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.81 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.51 లక్షలమందిచనిపోయారు. మరో 10,188 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు6.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4.04 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా రోగులుంటే వారిలో 2,58,615 మ ందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా ఉంటే మరో 4,65,301 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే 1.40 కోట్లకుపైగా రోగులున్నారు. వారిలో 26,243 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా ఉంటే మరో 1,39,647 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

# 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' ప్రధాన పాత్రధారులు బొమ్మన్, బెల్లికి సిఎం స్టాలిన్ ఘనసన్మానం

**చెన్నై, మార్చి 15:** అనాథ ఏనుగు పిల్లలను చేరదీసి, వాటి సంరక్షణ బాధ్యత తీసుకున్న బొమ్మన్, బెల్లి దంపతులను తమిళనాడు సిఎం ఎమ్‌కె స్టాలిన్ ఘనంగా సన్మానించారు. వీరి వాస్తవగాథతో రూపొందిన భారతీయ డాక్యుమెంటరీ 'ది ఎలిఫెంట్ విస్పరర్స్ ఇటీవల ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డును గెలుచుకున్న విషయం తెలిసిందే. ఈ డాక్యుమెంటరీలో ప్రధాన పాత్రధారులైన బొమ్మన్, బెల్లీ దంపతులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున చెక్కులను ఇచ్చి సన్మానించారు.



ఈ డాక్యుమెంటరీ తమిళనాడు అటవీశాఖ పనితీరును, ఏనుగుల సంరక్షణకు చేస్తున్న కృషిని చూపించిందని స్టాలిన్ పేర్కొన్నారు. తమిళనాడులోని మదుమలై, అన్నామలైల్లోని ఏనుగు శిబిరాల్లో పని చేస్తున్న 91మందికి..ఒక్కొక్కరికి రూ,లక్ష చొప్పున సాయాన్ని స్టాలిన్ ప్రకటించారు. వారందరికీ ఇళ్ల నిర్మాణానికి రూ.9.10 కోట్లు మంజూరు చేస్తామన్నారు. కోయంబత్తూర్ జిల్లాలోని అన్నామలై టైగర్ రిజర్వ్‌లో ఉన్న ఏనుగుల శిబిరాన్ని రూ.5 కోట్లతో అప్‌గ్రేడ్ చేయనున్నట్లు తెలిపారు. సన్మానం అనంతరం బొమ్మన్ మీడియాతో మాట్లాడారు. ఏను గుల పెంపకం అంత సులభమైన పనేమీ కాదన్నారు. పిల్లలపై చూపించిన శ్రద్ధే వాటిపట్ల చూపా లన్నారు. మదుమలై రిజర్వ్ ఫారెస్ట్‌లో మావటిగా పని చేస్తున్న బెల్లీ,బొమ్మన్ దంపతుల వాస్తవ జీవితం ఆధారంగా ది ఎలిఫెంట్ విస్పరర్స్ అనే డాక్యుమెంటరీని రూపొందించారు. రఘు, అమ్ము అనే రెండు అనాథ ఏనుగు పిల్లలు, వాటిని ఆదరించిన ఈ దంపతులే ప్రధాన పాత్రలుగా ఈ కథ రూపుదిద్దుకుంది.

# జెలెన్‌స్కా ఫౌండేషన్‌కు ఎమిరేట్స్ నిధుల సాయం

## అబుదాబిలో పర్యటించిన ఉక్రెయిన్‌ప్రథమ మహిళ ఒలెనా జెలెన్‌స్కా

**అబుదాబి, మార్చి 15:** ఉక్రెయిన్‌ప్రజలకు మద్దతు కోరుతూ క్లిష్టసమయంలో నైతిక మద్దతు అవసరమని ఉక్రెయిన్ ప్రథమ మహిళ ఒలెనా జెలెన్‌స్కా కోరారు. ఓపక్క ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను కొన సాగిస్తున్న తరుణంలో ఒలెనా జెలన్‌స్కా అబూదాబి పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇప్పటికీ తమ దేశం రష్యాతో చర్చలకు సిద్ధమేనని, పాశ్చాత్యదేశాలు రష్యాపై ఆంక్షలు కొన సాగిస్తున్నా చర్చలు సంప్రదింపులతో పరిష్కరించు కోవచ్చని ఆమె పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితిలో రష్యా దండయాత్రకు వ్యతిరేకంగా యుఎఇ ఓటు వేయడాన్ని ఆమె స్వాగతించారు. అంతేకాకుండా యుద్ధం ప్రారంభించినప్పటి నుంచి యుఎఇ ఉక్రెయిన్‌కు మానవతాసాయం అందించడంపై ఆమె కృతజ్ఞతలు తెలిపారు. యుఎఇ నేత షేక్ మహ్మద్‌బిన్ జాయేద్ అల్ నహ్యాన్‌తో తన భర్త జెలెన్‌స్కీ అనేకపర్యాయాలు మాట్లాడారని ఆమె గుర్తుచేసారు. ఇలాంటి సంక్లిష్ట పరిస్థితుల్లో కూడా ఉక్రెయిన్ పౌరులు సాహసోపేతంగా వ్యవహరిస్తున్నారని, అగ్రరాజ్యాల సంపూర్ణ మద్దతుతోనే రష్యాసేనల దాడులను ఎదుర్కొన గలుగుతున్నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే ఎమిరేట్స్ ఖైదీల మార్పిడికింద డబ్ల్యుఎన్‌బిఎ స్టార్‌బ్రిట్నీ గ్రినర్; రష్యా ఆయుధ డీలర్ విక్టర్ బౌట్‌లను డిసెంబరులో విడుదల చేసింది. జెలెన్‌స్కా అబుదాబి రాజు షేక్‌మహ్మద్‌ను ఆయన రాజప్రసాదంలోనే కలుసుకున్నారు. ఈ సందర్భంగా షేక్ మహ్మద్ జెలెన్‌స్కా ఫౌండేషన్‌కు నాలుగు మిలియన్



డాలర్లను మంజూరుచేసారు. వీటిని అనాథ శరణాలయాల నిర్మాణానికివినియోగించనున్నట్లు జెలెన్‌స్కా తెలిపారు. ఉక్రెయిన్‌కు మరింతగాసాయం అందిస్తామని ఈ సందర్భంగా ఎమిరేట్స్‌రాజు తెలిపారు. గడచిన ఏడాది మేనెలలో స్లోవేకియానుంచి ఉక్రెయిన్‌కు వచ్చిన అమెరికా ప్రథమ మహిళ జిల్‌బైడెన్‌ను కూడా జెలెన్‌స్కా కలిసారు.ఐక్యరాజ్యసమితిలో సైతం ఆమె మాట్లాడుతూ ఉక్రెయిన్‌పైరులకు స్వేచ్ఛగాజీవించే హక్కు ఉందని, తమపై హింస, హత్యలకు తావులేదని కూడా ఆమె చెప్పారు.

# విదేశీ లాయర్ల ప్రాక్టీసుకు బార్‌కౌన్సిల్ అనుమతి

**న్యూఢిల్లీ, మార్చి 15:** విదేశీ న్యాయవాదులు, న్యాయవాద సంస్థలు కూడా కొన్ని పరిమితులకు లోబడి దేశంలోప్రాక్టీసు చేయవచ్చని బార్‌కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. విదేశీ న్యాయ చట్టాలు, అంతర్జాతీయ న్యాయపరమైన అంశాలు, మధ్యవర్తిత్వం కేసుల్లోను వాదించవచ్చని, అయితే ఈ కేసుల్లో అటువిదేశాలు, ఇటుభారత్‌కు సైతం పరస్పర సహాయకారిగా ఉండాలని సూచించింది. ఇందుకు సంబంధించి బార్‌కౌన్సిల్ విదేశీ లాయర్లను, విదేశీ న్యాయసంస్థలను భారత్‌లో రిజిస్ట్రేషన్, క్రమబద్ధీకరణకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలచేసింది. విదేశీ న్యాయచట్టాలను ప్రాక్టీసు చేసుకునేందుకుగాను, అంతర్జాతీయ న్యాయపరమైన అంశాలు, లిటిగేషన్‌లేని కేసులు, అంతర్జాతీయ మధ్యవర్తిత్వంకేసులు వంటి వాటిని విదేశీ లాయర్లు, న్యాయసంస్థలు చేపట్టేందుకు అనుమతులిచ్చింది. అయితే వారు వాదించేకేసులు, చేపట్టే కేసులు పరస్పర ప్రయోజనకారిగా ఉండాల్సి ఉంటుందని బార్‌కౌన్సిల్ మార్గదర్శకాలను జారీచేసింది.

# లాలూ ఫ్యామిలీకి బెయిల్ మంజూరు

**పాట్నా, మార్చి 15:** బీహార్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ కేంద్రమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌కు బుధవారం సిబిఐ కోర్టులో భారీ ఊరట లభించింది. ఉద్యోగాల కోసం భూముల కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న లాలూ ప్రసాద్‌తో పాటు ఆయన భార్య రబ్రీదేవి, కుమార్తె మీసా భారతికి సిబిఐ కోర్టు బుధవారం బెయిల్ మంజూరు చేసింది. సింగపూర్‌లో కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్స చేయించుకున్న లాలూ ప్రసాద్ యాదవ్ బుధవారం సిబిఐ కోర్టుకు వీల్ చైర్‌లోనే హాజరయ్యారు.



బీహార్‌లో ఉద్యోగాల కోసం భూముల కుంభకోణంలో మాజీ సిఎంలు అయిన లాలూ, ఆయన భార్య రబ్రీదేవితో పాటు పిల్లలు మీసా భారతి, తేజస్వి యాదవ్ కూడా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ కుంభకోణంలో వీరందరూ లబ్ధి పొందారని సిబిఐ ఆరోపిస్తోంది. ఈ నేపథ్యంలో వీరి అరెస్టుకు రంగం సిద్ధం చేస్తున్న క్రమంలో సిబిఐ కోర్టును ఆశ్రయించారు. దీంతో విచారణ జరిపిన కోర్టు, లాలూ, రబ్రీ, మీసా భారతికి బెయిల్ ఇచ్చింది. 2004 నుంచి 2009 వరకు లాలూ ప్రసాద్ కేంద్ర రైల్వే మంత్రిగా పనిచేసిన సమయంలో ఉద్యోగాల కోసం భూమిని తక్కువ ధరకు కొనుగోలు చేశారని సిబిఐ ఆరోపిస్తోంది. ఈ భూముల క్రయవిక్రయాల ద్వారా నిబంధనలకు విరుద్ధంగా రైల్వేలో అక్రమ నియామకాలు జరిగాయని సిబిఐ తన చార్జిషీట్‌లో పేర్కొంది. క్విడ్ ప్రోకోగా, ఉద్యోగాలు పొందిన వారు యాదవులకు ఎక్కువ రాయితీ ధరలకు భూములను విక్రయించారని ఆరోపించింది. ఈ కుంభకోణంలో లాలూ యాదవ్, ఆయన కుటుంబసభ్యులు నేరపూరితకుట్ర, మోసం, ఫోర్జరీ, అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్నారు.

# గృహహింస బాధిత పురుషులకోసం నేషనల్ కమిషన్‌ఫర్‌మెన్ ఏర్పాటుచేయాలి

## సుప్రీంకోర్టులో న్యాయవాది పిటిషన్

**న్యూఢిల్లీ, మార్చి 15:** గృహహింసకారణంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న పురుషుల ఆత్మన్యూనతను తగ్గించేందుకుగాను, గృహహింస నుంచి వారిని కాపాడేందుకు నేషనల్ కమిషన్‌ఫర్‌మెన్ ఏర్పాటుపై దాఖలయిన పిటిషన్‌ను సుప్రీం విచారణకు స్వీకరించింది. న్యాయవాది మహేష్‌కుమార్ తివారి దాఖలు చేసిన ఈ పిటిషన్‌పై సుప్రీం స్పందించింది. 2021లో ప్రచురించిన జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో ఆధారంగాచూస్తే 1,64,033 మంది ఆత్మహత్యలుచేసుకున్నట్లు తెలిపారు. వీరిలో 81,063 మంది వివాహిత పురుషులేనని 28,680 మంది వివాహిత మహిళలున్నట్లు పిటిషన్‌లో వెల్లడించారు. 33.2శాతం మంది పురుషులు కుటుంబ సమస్యలకారణంగానే ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, 4.8శాతం మంది వివాహసంబంధిత సమస్యలపై ప్రాణాలు పోగొట్టుకున్నారని ఆయన తెలిపారు. ఈ ఏడాది ఇప్పటివరకూ 1,18,979 మంది పురుషులు ఆత్మహత్యలుచేసుకున్నారని, మొత్తం 72శాతం మందిపురుషులేకాగా 45,026 మంది మహిళలు కూడా ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. మహిళల శాతం 27గా ఉందని తెలిపారు. అలాగే జాతీయ మానవహక్కుల కమిషన్‌కూడా స్పందించాలని, గృహహింసపై వచ్చే ఫిర్యాదులను స్వీకరించి పరిశీలన చేయాలని ఆత్మహత్యల నివారణకు కృషి చేయాలని సూచించారు. కేంద్ర హోంశాఖ ద్వారా ప్రభుత్వం ఇందుకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేయాలని, ప్రతి పోలీస్‌స్టేషన్‌కు కూడా ఈ సూచనలు వెళ్లాలని, ఈ ఫిర్యాదులను వెంటనే రాష్ట్ర మానవహక్కుల కమిషన్‌కు బదలాయించి సరైన పరిష్కారం చూపించాలని, అంతేకాకుండా కేంద్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించి ప్రత్యేక చట్ట అమలుకు తీసుకురావాలని న్యాయవాదికోరారు.

# ఆర్జీఎస్‌ఎకు నిధుల నిలిపివేతపై స్థాయీసంఘం చురకలు

## రాజ్యసభలో ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ స్థాయీసంఘ నివేదిక

**న్యూఢిల్లీ, మార్చి 15:** రాష్ట్రీయ గ్రామ్‌స్వరాజ్ అభియాన్‌కు నిధులు విడుదలచేయకపోవడంపై పార్లమెంటరీ ప్యానెల్ కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వశాఖను నిలదీసింది. రాజ్యసభలో బుధవారం అందచేసిన నివేదికలో స్థాయీ సంఘం ఈ నిధులను రాష్ట్రాలకు విడుదలచేయాల్సి ఉంది. సామర్థ్యం పెంపు, ఎన్నికైన ప్రజాప్రతినిదులకు శిక్షణ, ఇతర పంచాయితీల్లోని అన్నివర్గాలకు



నైపుణ్యం పెంచేందుకు వినియోగించాల్సి ఉందని వెల్లడించింది. మొత్తం 34 రాష్ట్రాల్లో 19 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలకు ఎలాంటి నిధులు ఈ పథకం కింద పంపిణీ కాలేదని స్థాయీ సంఘం తన నివేదికలో వెల్లడించింది. 2022:23, 2021:22 సంవత్సరాలకు 34 రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో కేవలం తొమ్మిదింటికిమాత్రమే విడుదలచేసినట్లు వివరించింది. నిధులు విడుదలచేయకపోవడానికి సకాలంలో నివేదికలు ఇవ్వకపోవడం, ఆర్థికశాఖ క్లియరెన్స్ వంటి సాకులు చూపించిందని స్థాయీ సంఘ నివేదికలో వివరించింది. ఇలా ఎక్కువ రాష్ట్రాలకు నిధులు నిలిపివేయడంవల్ల ప్రగతి కుంటుపడుతుందని, ఈ పథకం కీలక ఉద్దేశ్యం మరుగునపడుతుందని అభిప్రాయపడింది. పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతంచేసేందుకు కేంద్రం అలసత్వం చూపించకూడదన్నారు. మంత్రిత్వశాఖ ఇందుకు సంబంధించి సానుకూలంగా వ్యవహరించాలనిసూచించారు. రాష్ట్రాలు, కేంద్రపాలితప్రాంతాలు అందచేసిన పత్రాలను సకాలంలో ఆర్థికశాఖకు పంపించి క్లియరెన్సులు సాధించుకోవడం పంచాయతీ రాజ్ శాఖ గురుతరబాధ్యత అని సూచించింది. అలాగే కేంద్రపాలితప్రాంతాలు, రాష్ట్రాలకు సమానంగా నిధులు పంపిణీకావాలనికూడా సూచించింది. ఆర్జీఎస్‌ఎ కింద నిధుల విడుదలలో జాప్యం నివారించాలనిసూచించింది. అలాగే కొన్ని గ్రామ పంచాయతీల్లో కంప్యూటర్లు అందుబాటులో లేకపోవడం ఆశ్చర్యాన్ని వ్యక్తంచేసింది. 2,71,102 గ్రామపంచాయితీలకుగాను 2,19,889 పంచాయితీల్లో కంప్యూటర్లు ఏర్పాటుచేసారని అన్నారు. కంప్యూటర్లు అందుబాటులోకి తీసుకురావడంతోపాటు ఇంటర్నెట్‌ను కూడా అందుబాటులోకి తీసుకురావాలనికోరారు. 80,742 గ్రామీణ స్థానిక సంస్థలకు మాత్రమే ఇంటర్నెట్ ఉందని, 2,71,102 పంచాయితీల్లో అతితక్కువసంస్థలకు ఇంటర్నెట్ ఉందని వివరించింది. 1.92 లక్షలగ్రామపంచాయతీలకు ఇంటర్నెట్‌ను సిద్ధంచేసుకోవాల్సి ఉందని సూచించింది. అలాగే పంచాయితీల్లో బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ కూడా లేదని ప్రైవేటు సెల్యులర్ డేటా ప్రభుత్వ సేవలకు వినియోగిస్తుండటం వల్ల భారం పెరుగుతోందని, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇదే విధానం అమలవుతోందన్నారు. సంబంధిత మంత్రిత్వశాఖలను సమన్వయం చేసుకుంటూ దేశంలోని 1.92 లక్షల పంచాయితీలకు ఇంటర్నెట్‌ను సిద్ధంచేయాలనిసూచించింది. అన్ని పంచాయతీలకు బ్రాడ్‌బ్యాండ్‌కనెక్టివిటీని కనీసం 2025కయినా ఏర్పాటుచేయాలని సిఫారసుచేసింది. అన్నిపంచాయతీల్లోను ఆన్‌లైన్ సేవలు పునరుద్ధరించాలని, కేవలం జనన మరణ సర్టిఫికేట్లకే పరిమితం కాకూడదని సూచించింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 618, మృతులు ఐదుగురు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,91,956

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్15:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 618 కేసులు నమోదయ్యాయి. మృతి ఐదుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,91,956కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,56,970 మంది కోలుకోగా 4197 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,789కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,38,653కి చేరగా,79,89,565 మంది వరకు కోలుకున్నారు.1,48,424మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,31,772కి చేరింది.అందులో 67,58,610మంది కోలుకున్నారు. 71,590మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,74,931కి చేరింది. 40,34,098 మంది కోలుకున్నారు.40,315మంది మరణిం చారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,95,315కి చేరింది. అందులో 35,57,008 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# అమెరికా డ్రోన్‌ను ఢీకొన్న రష్యా విమానాలు

## తమ గగనతలంలోకి డ్రోన్ అక్రమంగా వచ్చిందన్న రష్యా



**మాస్కో, మార్చి 15:** అమెరికా, రష్యాల మధ్య మరోసారి మాటల యుద్ధం మొదలైంది. నల్ల సముద్రంపై గస్తీ తిరుగుతున్న అమెరికాకు చెందిన ఎంక్యు రీపర్ డ్రోన్‌ను రష్యాకు చెందిన రెండు సుఖోయ్ యుద్ధ విమానాలు ఢీకొనడంతో ఆ డ్రోన్ సముద్ర జలాల్లో కూలిపోయింది. ఈ ఘటనపై అమెరికా, రష్యాలు భిన్న కథనాలు చెబుతున్నాయి. రష్యా సరిహద్దుకు దూరంగా గస్తీ తిరుగుతున్న రీపర్ డ్రోన్‌పై రెండు సుఖోయ్ యుద్ధ విమానాలు ఇంధనాన్ని కుమ్మరించాయి. అనంతరం ప్రొపెల్లర్‌ను ఢీకొనడంతో డ్రోన్ దెబ్బతిన్నది. దాంతో, దానిని సముద్రంలో తామే కూల్చేశామని అమెరికా చెబుతోంది. అమెరికా కథనాన్ని రష్యా తిరస్కరించింది. తమ సరిహద్దుల్లోకి డ్రోన్ రావడంతో రెండు యుద్ధ విమానాలు అడ్డుకున్నాయని, ఈ క్రమంలో డ్రోన్ దానికదే కూలిపోయిందని, తమ విమానాలు ఇంధనాన్ని కుమ్మరించలేదని రష్యా పేర్కొంది. అయితే, తమ డ్రోన్ రష్యా గగనతలంలోకి వెళ్లలేదని, అంతర్జాతీయ గగనతలంలోనే కార్యకలాపాలు నిర్వహిస్తుండగా, రష్యా విమానాలు అడ్డుకున్నాయని అమెరికా అంటోంది. క్రిమియాను ఆక్రమించిన తర్వాత నల్లసముద్రంపై రష్యా వాయుసేన రాకపోకలు పెరిగాయి. అమెరికా రూపొందించిన అధునాతన డ్రోన్ ఎంక్యు 9 రీపర్. నిఘా కార్యకలాపాలతో పాటు శత్రు లక్ష్యాలపై దాడి చేయగల సామర్థ్యమున్న డ్రోన్ ఇది.




# అరుణాచల్ భారత్‌లో అంతర్భాగం

## చైనా చర్యలను ఖండించిన అమెరికా

**వాషింగ్టన్, మార్చి 15:** అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగమంటూ మనదేశానికి మద్దతుగా అమెరికా స్పందించింది. సరిహద్దుల వద్ద యథాతథ స్థితిని చైనా మార్చడానికి యత్నిస్తోందంటూ మండిపడింది. యుఎస్ సెనెట్‌లో ప్రవేశపెట్టిన తీర్మానంలో సెనెటర్లు ఈ మేరకు ప్రస్తావించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో చైనా బెదిరింపులు కొనసాగుతున్న తరుణంలో మా వ్యూహాత్మక భాగస్వాములకు అండగా నిలబడడం ఎంతో కీలకం. సెనెట్‌లో ప్రవేశపెట్టిన ఈ తీర్మానం వాస్తవాధీన రేఖ వద్ద యథాతథ స్థితిని మార్చేందుకు చైనా చేస్తోన్న ప్రయత్నాలను ఖండిస్తోంది. అలాగే అరుణాచల్ ప్రదేశ్ భారత్‌లో అంతర్భాగం అని నిస్సందేహంగా గుర్తిస్తోంది. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సుస్థిరత కోసం అమెరికా-భారత్ భాగస్వామ్యాన్ని, క్వాడ్‌ను మెరుగుపరుచుతాం అని ఆ తీర్మానం పేర్కొంది. గత కొన్నేళ్లుగా భారత్-చైనా సరిహద్దుల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతోన్న తరుణంలో యుఎస్ నుంచి ఈ స్పందన వచ్చింది. చైనా, అరుణాచల్ ప్రదేశ్ మధ్య మెక్ మోహన్ రేఖనే అంతర్జాతీయ సరిహద్దుగా అమెరికా గుర్తిస్తోందని పునరుద్ఘాటించింది. ఇది పీపుల్స్ రిబ్లిక్ ఆఫ్ చైనాలో భాగంకాదంటూ డ్రాగన్ వాదనలను తోసిపుచ్చింది. సరిహద్దు వెంబడి వివాదాస్పద ప్రాంతాల్లో గ్రామాల నిర్మాణం, అరుణాచల్ ప్రదేశ్‌లోని ప్రాంతాలకు మాండరిన్ భాష పేర్లలో మ్యాపుల ప్రచురణ వంటి చైనా చర్యలను ప్రస్తావించింది. అలాగే ఒకే రకమైన అభిప్రాయాలు కలిగిన భాగస్వాములకు సహకారాన్ని బలోపేతం చేసుకునేందుకు కట్టుబడి ఉన్నట్లు తెలిపింది. పలు రంగాల్లో భారత్, అమెరికా భాగస్వామ్యం బలోపేతానికి ఈ తీర్మానం ఉపకరించనున్నట్లు తెలుస్తోంది.

# సల్మాన్ ఖాన్‌ను చంపుతామని బెదిరిస్తే డబ్బులు ఆఫర్ చేశాడు: గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్

**ముంబై, మార్చి 15:** గతేడాది మేలో జరిగిన పంజాబ్ సింగర్ సిద్ధూ మూసేవాలా హత్య కేసు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం విదితమే. ఆ తర్వాత ఇది తమ పనేనంటూ గ్యాంగ్‌స్టర్ లారెన్స్‌బిష్ణోయ్ ముఠా సోషల్ మీడియాలో అధికారిక ప్రకటన విడుదల చేసింది. దీంతో అతని పేరు దేశవ్యాప్తంగా మారుమోగింది. అయితే సిద్ధూ హత్య జరిగిన కొన్ని గంటల తర్వాత బాలీవుడ్ ఖండల వీరుడు సల్మాన్ ఖాన్‌ను చంపుతామని ఓ బెదిరింపు లేఖ ఆయనకు



చేరింది. సిద్ధూ మూసేవాలను చంపినట్లే నిన్నూ హత్య చేస్తాం అని అందులో ఉంది. లేఖపై పేరు లేకపోయినప్పటికీ, ఇది లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పనే అని అందరికీ అర్థమైంది. కొన్నేళ్ల క్రితమే కృష్ణ జింకలను వేటాడినందుకు సల్మాన్ ఖాన్‌ను చంపేస్తానని ఇతడు బెదిరించడం తీవ్ర దుమారం రేపింది. అయితే సల్మాన్‌ను చంపేందుకు రూ.4 లక్షలు పెట్టి తుపాకీ కూడా కొన్నట్లు లారెన్స్ బిష్ణోయ్ చెప్పాడు. ఆయన తమ సమాజాన్ని అవమానించాడని, అందుకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశాడు. లేదంటే సల్మాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సిన ఉంటుందని హెచ్చరించాడు. అలాగే సల్మాన్‌ను బెదిరించినప్పుడు ఆయన తమకు భారీగా డబ్బు కూడా ఆఫర్ చేశాడని, కానీ తాము తిరస్కరించామని తెలిపాడు. సల్మాన్ ఖాన్‌పై మా సమాజంలో తీవ్ర ఆగ్రహం ఉంది.

# ఉగాదికి రామ పట్టాభిషేకానికి ముస్తాబవుతున్న ఇంద్రకీలాద్రి

**ఇంద్రకీలాద్రి, మార్చి 15, ప్రభాతవార్త' :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానములో వైదిక కమిటీ సూచనల మేరకు బుధవారం శ్రీ శోభకృత నామ సంవత్సరో"ఉగాది" పర్వదినము పురస్కరించుకొని 22 నుండి 31వరకు వసంత నవరాత్రోత్సవాల్లో 22న మల్లెపూలు మరియు మరువం, 23న కనకాంబరాలు మరియు ఎర్ర గులాబీలు, 24న తెల్ల చామంతి మరియు ఇతర పువ్వులు, 25న మందార పూలు మరియు ఎర్ర కలువ పూలు, 26న తెల్లజిల్లేడు, మారేడు, తులసి, మరువం, దవళం, 27న కాగడా మల్లెలు, జాజులు మరియు మరువం, 28న ఎర్ర తామరలు, ఎర్ర గన్నేరు, సన్నజాజులు, 29న పసుపు చామంతి మరియు సంపెంగలు, 30న కనకాంబరాలు మరియు ఎర్రగులాబిలతో 'ప్రత్యేక పుష్పార్చనలు' నిర్వహించుటకు నిర్ణయించడమైనది. ఈ ఆర్జిత సేవలో పాల్గొనుటకు దంపతులకు రూ.2,500/-లు చెల్లించి ఉదయం 9 గంటలకు సేవలో పాల్గొనాలని, దంపతులకు శేషవస్త్రం, రవిక, శ్రీ అమ్మవారి శ్రీచక్రపీఠం, పెద్ద లడ్డు-1 అందచేయబడుతుంది. 22న తెల్లవారుఝాము 3గంటలకు అమ్మవారికి సుప్రబాత సేవ, ఉపాయాలలోని దేవతామూర్తులకు 'స్నపనాభిషేకం' అనంతరం అలంకారం, అర్చన, నివేదన హారతి తదుపరి ఉదయం 9 గంటలకు శ్రీ అమ్మవారి దర్శనం ప్రారంభం, ఉదయం 9.30 గం॥లకు వసంత నవరాత్రుల కలశ స్థాపన, తదుపరి చిన్న రాజగోపురం శ్రీ లక్ష్మీ గణపతి మందిరము వద్ద ప్రత్యేక పుష్పార్చనలు ప్రారంభం, మధ్యాహ్నం 3 గంటలకు ధర్మపదం వేదికపై పంచాంగ శ్రవణం, సాయంత్రం 4 గంటలకు రుద్రహోమ యాగశాలలో మండప పూజ, అగ్ని ప్రతిష్టాపన, సాయంత్రం 6 గంటలకు శ్రీ మల్లిఖార్జున మహా మండపం నుండి వెండి రథోత్సవం, 23 నుండి 30వరకు ప్రత్యేక పుష్పార్చనలు, 29న ఉదయం 9 గంటలకు క్షేత్రపాలక ఆంజనేయ స్వామివారికి అభిషేకం మరియు ఆకు పూజ,


30న ధర్మపదం కళావేదికపై ఉదయం 10.30 గంటలకు శ్రీరామ నవమి, 31 ఉదయం 11 గంటలకు శ్రీరామ పట్టాభిషేకం, ఉగాది పర్వదినం రోజున సాయంత్రం 5.30 గంటలకు శ్రీ మల్లిఖార్జున మహామండపం నుండి ప్రారంభమైన వెండి రథోత్సవం కనకదుర్గానగర్,

రథం సెంటర్, బ్రాహ్మణవీధి, జమ్మిదొడ్డి, కోమలవిలాస్, రమణయ్య కూల్‌డ్రింక్స్, రథంసెంటర్ మీదుగా శ్రీ మల్లిఖార్జున మహామండపానికి చేరుకుంటుందని ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు.

# పిట్ట కొంచెం కూత ఘనం అన్న చందంగా మంత్రి అమర్నాధ్

## ప్రశంసల వెల్లువతో ముంచెత్తిన సిఎం జగన్

## పెట్టుబడుల సదస్సు భారీగా విజయవంతం



**విశాఖపట్నం, మార్చి 15, ప్రభాతవార్త:** విశాఖలో రెండు రోజుల పాటు నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు ఊహించిన దానికన్నా భారీ విజయాన్ని అందించడానికి అహర్నిశలు కష్టపడి విజయవంతం చేసిన రాష్ట్ర భారీ పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్‌ను ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రశంసలతో ముంచెత్తారు. సబ్జెక్టు మీద పట్టును సంపాదించి చాలా అనర్గళంగా మాట్లాడి తన సత్తాను చాటుకున్న అమర్నాథ్. ప్రతిపక్షాలు విమర్శలకు ధీటుగా తనదైన శైలిలో సమాధానాలివ్వడంలో అమర్ దిట్టగా మారారు. ఆయన మాట్లాడుతూ వుంటే ప్రతిపక్షాలకు మతిపోయింది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి మాట రాకుండా వుండాలన్న ఉద్దేశ్యంతో మంత్రి అమర్నాథ్ ఈ సదస్సును సవాల్‌గా తీసుకున్నారు. వైసీపీ పార్టీ ప్రారంభం నుంచి పార్టీ అంటే విపరీతమైన అభిమానంతో ఎవరు ఏ విధంగా స్పందించిన వాళ్లకు కౌంటర్ వేయడంలో అమర్ ముందుంటారు. ఆయన మాట్లాడుతుంటే ప్రతిపక్షాలు నోరు వెళ్ల బెట్టాల్సిందే. మొన్న జరిగిన గ్లోబల్ సమ్మిట్‌లో ప్రపంచ పారిశ్రామికవేత్తగా పేరుగాంచిన ముఖేష్‌అంబానీ, కరణ్ ఆదానీతో పాటు బడా పారిశ్రామిక వేత్తలు రావడం రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు, ఉన్న అవకాశాలు స్వయంగా వ్యాపారవేత్తలే వివరించడంతో పలు దేశాలు విశాఖ సదస్సును ఆకర్షించడం జరిగింది. ఈ విషయంలో ముందుగానే రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి అందరికి వివరించారు. మా ప్రభుత్వం పనిచేసే ప్రభుత్వం అని మాటలతోను అంకెల గారిడీతోను ఈ సమ్మిట్ వుందని వివరించారు. అమర్నాథ్ కనీస పెట్టుబడులు రూ. 2లక్షల కోట్లుగా అంచనా వేస్తున్నామని ఆ తరువాత దేవుడు దయ ఉంటే మరిన్ని పెట్టుబడులు రావచ్చని పలు సందర్భాలలో ప్రకటిస్తూ వచ్చారు. ఈ గ్లోబల్ సమ్మిట్‌కి రాష్ట్ర సీఎం బ్రాండ్ అంబాసిడర్‌గా మారారని పేర్కొన్నారు. ఈ సమ్మిట్ పూర్తిస్థాయిలో విజయవంతం కావడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి తనదైన శైలిని చూపించారని వ్యాపారవేత్తలు భారీ పెట్టుబడులు పెట్టడానికి చాలా జాగ్రత్తగా సీఎం వ్యహరించారన్నారు. అంతేకాకుండా అంబానీ వంటి ప్రముఖులు సదస్సు ప్రారంభమైనప్పటినుంచి తొలిరోజు సెషన్స్ ముగిసే వరకు పదేపదే పలు అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించడమే కనిపించింది. దీంతో ఏకంగా రూ. 13.41 లక్షల కోట్లు పెట్టుబడులు రావడం, ఆపై ఆరులక్షల మందికి పైగా ఉపాధి అవకాశాలు లభించడంతో దేశ వ్యాప్తంగా విశాఖ సదస్సు అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ నేపథ్యంలో సీఎం అమర్‌కు అభినందనలు వర్షం కురిపించారు. అతి చిన్న వయస్సులో అందరి మన్ననలు పొందడం అంతా సులువు కాదని తమ సొంత పార్టీలో అందరిని మెప్పిస్తున్నారని కొనియాడారు. సీఎంకు పార్టీ ప్రారంభం నుంచి జగన్మోహన్‌రెడ్డికి అత్యంత సన్నిహితుడుగా వుండటం కష్టపడి పనిచేయడం ఆయన నైజంగా మార్చుకున్నారు. కష్ట పడిన వ్యక్తి ఎప్పటికైన గుర్తింపు వస్తుందనడానికి నిదర్శణంగా ఈరోజు అమర్నాథ్‌కు మంత్రి పదవి రావడం, మంత్రి వర్గ విస్తరణలో మొదటి సారి ఆయనకు అవకాశం వస్తుందని ఆశించినా ఆయన సీఎం మనస్సును చదివిన వ్యక్తిగా మౌనం వహించారు. రెండోసారి మంత్రి వర్గ విస్తరణలో ఆయన ఏ మంత్రికి ఇవ్వనన్ని శాఖలు ఆయనకు అప్పగించడంలో జగన్మోహన్‌రెడ్డికి ఆయన మీద ఉన్న నమ్మకం తేటతెల్లమవుతుంది.

కొద్ది నెలల క్రితం విశాఖ వేదికగా నిర్వహించిన ప్రజా గర్జన విజయవంతం చేయడంలో ఆమర్ విశేష కృషి చేసి అందరి మన్ననలు పొందారు. ఈ విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి అప్పగించిన ఏ పనినైన విజయవంతం చేయడంలో అమర్ దిట్ట అని చెప్పకతప్పదు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లులో బిజీగా వున్నా, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కూడా సక్సెస్ చేశారు. ఇంటింటికి వెళ్ళి గడపగడపకు మన ప్రభుత్వం కరపత్రాలను కూడా తానే స్వయంగా పంచారు. ఆ విధంగా ముఖ్యమంత్రి వద్ద మార్కులు కొట్టేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలను తుచ తప్పకుండా పాటిస్తూ పెట్టుబడిదారులను ఆహ్వానించడం, వ్యాపారవేత్తలను కలిసి విశాఖ వచ్చేలా వారికి అన్ని సదుపాయాలు కల్పించడంలో అమర్ తనదైన మార్కు చూపించారు. ముఖ్యమంత్రి ఆదేశాలకు అనుగుణంగా నడుచుకునే వ్యక్తిగా జగనన్న బాణంగా ప్రజలలో దూసుకుపోతున్నారు. ప్రతిపక్షాలు ఆయనతో మాట్లాడాలి అంటే దడ పుట్టేలా మాటల వర్షం కురిపించడంలో ఆయనదే పైచేయి. ఉమ్మడి రాష్ట్ర మంత్రిగా ఉత్తరాంధ్ర రాజకీయ టైగర్‌గా పేరుగాంచిన గుడివాడ గురునాథరావు కుమారునిగా, తన తాత మాజీ శాసనసభ్యులు గుడివాడ అప్పన్న మనవుడిగా అమర్ వారిని మించి ఇప్పుడు రాజకీయాల్లో రాణిస్తుండడం పట్ల గుడివాడ అభిమానుల్లో సర్వత్రా ఆనందం వ్యక్తమవుతుంది.

# దేశంలో కార్మిక వర్గంపై తీవ్రమైన దాడి

## బిజెపి హిందుత్వంతో రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది

## ఐఎఫ్‌టియు జాతీయ అధ్యక్షురాలు డా॥అపర్ణ ధ్వజం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఐఎఫ్‌టియు జాతీయ అధ్యక్షురాలు డా॥అపర్ణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మార్చి 15 ప్రభాతవార్త:** దేశంలో కార్మిక వర్గంపై బిజెపి ప్రభుత్వం తీవ్రమైన దాడులకు పాల్పడుతోందని భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టియు) జాతీయ అధ్యక్షురాలు డా॥అపర్ణ మండిపడ్డారు.ఏప్రిల్ 16,17,18 తేదీలలో తిరుపతిలో ఐఎఫ్‌టియు జాతీయ మహాసభలు జరగనున్నాయి.ఈ నేపథ్యంలో రెండు రోజుల పాటు జరిగే జాతీయ కమిటీ సమావేశాలు స్థానిక నారాయణపురంలోని ఐఎఫ్‌టియు కార్యాలయంలో బుధవారం ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ..కరోనా సమయంలోను, ఆ తరువాత సంఘటిత, అసంఘటిత కార్మికుల పరిస్థితి చాలా దయనీయంగా మారిందని వాపోయారు.కార్మికుల సమస్యలు పరిష్కరించడానికి బదులుగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి దుర్మార్గమైన దాడికి పాల్పడిందని దుయ్యబట్టారు.బడా బాబులకు,బడా పారిశ్రామికవేత్తలకు అనుకూలమైన నిర్ణయాలు తీసుకుంటూ,హిందుత్వ నినాదంతో ముందుకు వెళుతోందని ఆగ్రహం వ్యక్తంచేశారు.అనంతరం ఐఎఫ్‌టియు జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రదీప్ మాట్లాడుతూ..దేశంలో ప్రస్తుతం ప్రమాదకరమైన,భయంకరమైన పరిస్థితులు నెలకొని ఉన్నాయని ఆందోళన వ్యక్తంచేశారు.కేంద్ర ప్రభుత్వం అబద్ధాలను నిజాలుగా ప్రచారం చేస్తూ,ప్రశ్నించిన మేథావులపై బెదిరింపులు,దాడులకు పాల్పడుతూ అక్రమ కేసులు పెడుతున్నారని అన్నారు.ఐఆర్ కోడ్ కార్మికుల పాలిగ గొడ్డలి పెట్టని,వారు సంఘాలు పెట్టుకోవడానికి,హక్కుల సాధనకు సమ్మె చేయడానికి వీలు లేకుండా చేస్తుందన్నారు.నిరుద్యోగం,పేదరికం పెరిగిపోతోందని,ప్రపంచ దేశాల్లో ప్రైవేటీకరణ ఫలితాలు కళ్లముందు కనబడుతున్నా,బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణకే ముందుకెళ్లడం దుర్మార్గమన్నారు.దేశంలో ప్రజలు ఏం తినాలో,ఏ బట్టలు కట్టుకోవాలో,ఏం మాట్లాడాలో కూడా బిజెపి నిర్ణయించాలనుకోవడం దారుణమన్నారు.హిందుత్వం,మతతత్వాన్ని ప్రోత్సహిస్తున్న బిజెపి సమాజంలో హింసకు,అల్లర్లకు ఆజ్యం పోసేలా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు.దేశంలో కార్మిక వర్గాన్ని చీల్చడానికి జరుగుతున్న ప్రయత్నాలను అర్థం చేసుకుని కార్మిక వర్గం చైతన్యవంతమైన పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు ప్రసాద్ మాట్లాడుతూ ఏప్రిల్ 16వ తేదీ ఉదయం తిరుపతిలో ఏడవ జాతీయ మహాసభల సందర్భంగా భారీ ర్యాలీ,అనంతరం ఇందిరా మైదానంలో బహిరంగసభ,సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 17,18 తేదీలలో ఐఎఫ్‌టియు జాతీయ ప్రతినిధుల సమావేశాలు జరుగుతాయని ఆయన వివరించారు.ఈ సమావేశంలో ఐఎఫ్‌టియు ఒడిస్సా కన్వీనర్ ప్రతాప్ ప్రధాన,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాయపనేని హరికృష్ణ పాల్గొన్నారు.

# కోర్టు వాయిదాలకు హాజరుకాని పోలీసులను మందలించిన కోర్టు

**జగ్గయ్యపేట, మార్చి 15, ప్రభాతవార్త :** కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా నిర్లక్ష్యం చేసిన పోలీసులకు ఈనెల 7వ తేదీన నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీచేసిన కోర్టు వారు బుధవారం కోర్టుకు హాజరైన పోలీసులను మందలించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలో 2017లో సిఐగా పనిచేసిన వైవివి లచ్చునాయుడు, ఎస్ఐ ఎస్ ప్రియకుమార్, కానిస్టేబుళ్ళు ఎస్ చిరంజీవి, పి హరిబాబులపై కేసు నమోదైంది. అయితే కోర్టు వాయిదాలకు వీరు హాజరుకాకపోవటం పట్ల గత వారం వారెంట్ జారీచేయటంతో బుధవారం ఎస్ఐ ప్రియకుమార్, కానిస్టేబుళ్ళు చిరంజీవి, హరిబాబు హాజరయ్యారు. కోర్టు వారు వాయిదాలకు ఎందుకు రావటంలేదని మందలించారు. నాన్‌బెయిలబుల్ వారెంట్లు రీకాల్ (రద్దు) చెయ్యాలని పిటీషన్ ద్వారా అభ్యర్ధించటంతో ఇక నుండి ప్రతి వాయిదాకు హాజరుకావాలని కోర్టు వారు ఆదేశించారు. ప్రథమ నిందితులుగావున్న అప్పటి సిఐ లచ్చునాయుడు కూడా తదుపరి వాయిదా ఈనెల 29వ తేదీన హాజరుకావాలని ఆదేశిస్తూ ఎన్‌బిడబ్ల్యూ వారెంట్ల రీకాల్ (రద్దు) చేశారు.

# బెజవాడ కార్పొరేషన్‌కు స్కోచ్ అవార్డు

**విజయవాడ కార్పొరేషన్,మార్చి 15,ప్రభాతవార్త** బయో మెథనేషన్-వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ ప్రాజెక్టుకు గాను ప్రతిష్మాత్మక స్కోచ్ అవార్డును బెజవాడ మున్సిపల్ కార్పొరేషన్ సాధించినట్లు మున్సిపల్ కమీషనర్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడలో తడి చెత్తను శుద్ధి చేయడం, తక్కువ ఖర్చుతో తడి చెత్తను ప్రాసెస్ చేసి బయో-గ్యాస్ ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసే ప్రక్రియకు గాను బెజవాడ కార్పొరేషన్ వెండి అవార్డును గెలుచుకున్నట్లు ఆయన తెలిపారు.

# రైల్వే డివిజన్‌లో పలు విభాగాల్లో 65 పోస్టులు తొలగింపు

**గుంతకల్లు రైల్వే, మార్చి 15 ప్రభాతవార్త** రైల్వే బోర్డు ఆదేశాల అమలులో భాగంగా దక్షిణ మధ్య రైల్వే, గుంతకల్లు డివిజన్‌లో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పలు విభాగాలకు చెందిన 65 పోస్టులను సరెండర్ చేస్తూ సంబంధిత అధికారులు మెమోరాండం జారీ చేశారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ పరిధిలోని మెడికల్, విద్యుత్ (జనరల్ సర్వీస్), క్యాడర్, పర్సనల్ (పాఠశాలలు), ఆపరేటింగ్ విభాగాలలో ప్రస్తుతం 2022-23 ఆర్థిక సంవత్సరంలో మంజూరైన 323 పోస్టులలో 2 శాతం చొప్పున మొత్తం 65 పోస్టులను రైల్వే బోర్డుకు సరెండర్ చేశారు. మెడికల్ విభాగంలో రూ.1800 గ్రేడ్ పే/లెవెల్-1 క్యాడర్‌లో 35 సఫాయివాలా (హెచ్‌కెఎ) పోస్టులతోపాటు, విద్యుత్ (జిఎస్) క్యాడర్‌లో రూ.1800 గ్రేడ్ పే/లెవెల్-1 కేటగిరిలో 17 (ట్రైన్ లైటింగ్, పిఎస్, ఎసి సహాయకు) పోస్టులను, పర్సనల్ విభాగంలో (పాఠశాలలు) రూ.4600 గ్రేడ్ పే/లెవెల్-7 క్యాడర్ 07 (టిజిటి ఉపాధ్యాయ) పోస్టులను, ఆపరేటింగ్ విభాగంలో రూ.2400లు గ్రేడ్ పే/లెవెల్-4 కేటగిరిలో 06 పోస్టులను కలిపి మొత్తం నాలుగు విభాగాలకు సంబంధించి మంజూరు చేసిన 323 పోస్టుల నుంచి రెండు శాతం లెక్కన మొత్తం 65 పోస్టులను సరెండర్ చేశారు.

# రోడ్లు, డ్రైన్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలకు ఇంజనీర్లు బాధ్యత వహించాలి

## మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర



రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర.

**జగ్గయ్యపేట, మార్చి 15, ప్రభాతవార్త :** అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా మన్నికతో జరుగాలని, రోడ్లు-డ్రైన్ల నిర్మాణాల్లో నాణ్యతా లోపాలు రాకుండా ఇంజనీర్లు బాధ్యత వహించాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఆదేశించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపాల్టీలోని 1వ వార్డులో రూ.12 లక్షల నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణపనులకు బుధవారం ఆయన శంకుస్థాపనచేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఆలోచనలను అనుసరిస్తూ పట్టణంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు మొదలుపెట్టామన్నారు. పనుల్లో కాంట్రాక్టర్లు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనేది నిత్యం ఇంజనీరింగ్‌శాఖ అధికారులు గమనిస్తుండాలన్నారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ వైస్-చైర్మన్లు టి ప్రభాకర్, హఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, కౌన్సిలర్లు సామినేని మనోహర్, పందుల రోశయ్య, కో-ఆప్షన్ సభ్యులు షేక్ ఖాదర్‌బాబు, కమిషనర్ ఇన్‌ఛార్జ్ వివి శివకోటేశ్వరరావు, వైఎస్ఆర్‌సిపి నాయకులు డాక్టర్ బొజ్జా సౌమ్య, బొజ్జా రాజేష్ దంపతులు పాల్గొన్నారు. పట్టణంలో దోమల సమస్య పెరిగిపోవటంతో చైర్మన్ రాఘవేంద్ర ఆదేశాలతో బుధవారం మున్సిపల్ పారిశుద్ధ్య విభాగం సిబ్బంది ఫాగింగ్ కార్యక్రమాలను చేపట్టారు. ప్రతి వీధిలో ఫాగింగ్ నిర్వహిస్తున్నట్లు కమిషనర్ శివకోటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కొండూరి దుర్గాప్రసాదు తెలిపారు. కాగా పలు వార్డుల్లోని సచివాలయాలను కమిషనర్ శివకోటేశ్వరరావు ఆకస్మిక తనిఖీచేసి సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల హాజరు, పనితీరులు, రికార్డుల నిర్వహణలను పరిశీలించారు. ప్రజలకు అందుబాటులోవుండి పనులను పారదర్శకంగా నిర్వహించాలని సూచనలిచ్చారు. బాలల ఆరోగ్య పరిరక్షణకు తలిదండ్రులు-ఉపాధ్యాయులు బాధ్యత వహించాలి చిన్నపిల్లల ఆరోగ్య పరిరక్షణకు తలిదండ్రులు-ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని నులిపురుగుల మందులను తప్పనిసరిగా ఉపయోగించాలని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర పిలుపునిచ్చారు. జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమాన్ని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోగల జెడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలో చైర్మన్ రాఘవేంద్ర ప్రారంభించారు. బయటి మార్కెట్‌లో లభించే ఫాస్ట్‌ఫుడ్, జంక్ ఫుడ్‌కు పిల్లలను దూరంగా ఉంచాలని, పరిశుభ్రత పాటిస్తూ బాలల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు. కాగా పాఠశాల వద్ద డ్రైనేజి సరిగా లేదని ఫిర్యాదు అందటంతో అప్పటికప్పుడే పారిశుద్ధ్య విభాగం సిబ్బందిని పిలిపించి శుభ్రం చేయించారు. పాఠశాల కన్పించకుండా ఏర్పాటుచేసివున్న ఫెక్సీలను తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు.

# పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నేడు ఓట్ల లెక్కింపు

-ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు

- 16తేది రాత్రికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఫలితాలు
- 17వ తేది రాత్రికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఫలితాలు



ఎన్నికల కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్, జెసి తదితరులు

**అనంతపురం, మార్చి 15 ప్రభాతవార్త బ్యూరో** కడప-అనంతపురం-కర్నూలు జిల్లా పట్టభద్రుల, ఉపాధ్యా నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల కౌంటింగ్‌కి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం అనంతపురం నగరంలోని జెఎన్‌టియు కళాశాలలో కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల పట్టభద్రులు, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఎన్నికల కౌంటింగ్ కోసం చేపట్టిన ఏర్పాట్లను జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులకు, సిబ్బంది పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. శాసనమండలి ఎన్నికల కౌంటింగ్ కోసం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ కసం సిబ్బందిని ఏర్పాట్లు చేసి ఇప్పటికే రెండు సార్లు శిక్షణ ఇవ్వడం, కౌంటింగ్ హాల్‌లో ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఏజెంట్ల నియామకం కూడా జరుగుతోందన్నారు. ఎన్ని ఓట్లు పోలయ్యాయో దాన్ని బట్టి ఎన్ని రౌండ్ల కౌంటింగ్ నిర్వహించాలనే దానికి ఏర్పాట్లు చేశామన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి 12 మంది అభ్యర్థులు ఉండగా, గురువారం ముందుగా పోలింగ్ స్టేషన్ వారీగా ఓట్లు విడగొట్టిన తర్వాత బండ్లింగ్ చేసి వాటిని డీటెయిల్డ్ కౌంటింగ్‌కి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి మొత్తం 25,884 ఓట్లు పోల్‌కాగా, డీటెయిల్డ్ కౌంటింగ్‌కి కౌంటింగ్ హాల్‌లో 14 టేబుల్స్ ఏర్పాటు చేయగా, 2 రౌండ్స్ వచ్చే అవకాశం ఉందన్నారు. 2 రౌండ్స్ కోసం ఇనిషియల్‌కౌంటింగ్ అయ్యాక ఆరు గంటలు పట్టే అవకాశం ఉందన్నారు. 6 గంటల తర్వాత మొదటి ప్రాధాన్యత ప్రకారం ఎవరైనా గెలిచారా లేదా, కోటా ఎవరికైనా వచ్చిందా లేదా అనేది తెలుస్తుందని, కోటారాని పక్షంలో అక్కడి నుంచిఎలిమినేషన్స్ మొదలవుతుందన్నారు. ఎలిమినేషన్ మొదలైన తర్వాత ప్రతి అభ్యర్థి ఓట్లను వేరే వాళ్లకు ప్రాధాన్యత ప్రకారం ట్రాన్స్‌ఫర్ చేసుకుంటూ ఏ స్టేజీలో కోటా క్రాస్ అవుతుందో ఆ స్టేజీల్లో ఫలితం డిక్లర్డ్ చేయడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి గురువారం రాత్రికి గానీ, శుక్రవారం ఉదయంలోపు ఫలితాలు వెల్లడించే అవకాశం ఉందన్నారు. పట్టభద్రుల నియోజకవర్గానికి సంబంధించి 49 మంది అభ్యర్థులు ఉన్నారని, ఓట్లు కూడా 2.45 లక్షల వరకు ఓట్లు పోలయ్యాయని, ఓట్ల లెక్కింపు కోసం కౌంటింగ్ హాల్‌లో 24 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 388 పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయని, మొదటి 16, 17 రౌండ్లు పోలింగ్ స్టేషన్ బాక్సులు తీసుకువచ్చి పేపర్స్ సరిచూసుకుని బండ్లింగ్ చేయడం జరుగుతుందని, ఈ ప్రక్రియ గురువారం సాయంత్రం వరకు జరిగే అవకాశం ఉందన్నారు. అనంతరం డిటెల్డ్ కౌంటింగ్ మొదలు పెడతామని, మొత్తం 2.45 లక్షల వరకు ఓట్లు ఉన్నాయి. కాబట్టి కౌంటింగ్ 10, 11 రౌండ్లు వచ్చే అవకాశ: ఉందని, ఒక్కో రౌండ్ కౌంటింగ్ 2:30 గంటల నుంచి 3 గంటలు పట్టే అవకాశం ఉందన్నారు. డిటైల్డ్ కౌంటింగ్ మొదలై 24 గటల తర్వాత 17వ తేది సాయంత్రం నాటికి మొదటి ప్రాధాన్యత ప్రకారం కోటా వచ్చిందా లేదా అనే చెప్పగలుగుతామన్నారు. కోటా రాని పక్షంలో ఎలిమినేషన్ మొదలవుతాయని, ఎలిమినేషన్స్ మొదలయ్యే కొద్ది కోటాకి ఎంత గ్యాప్ ఉందో చూసుకుని పలు రౌండ్ల ఎలిమినేషన్‌లో ఫలితం వచ్చే అవకాశం ఉందన్నారు. గ్యాప్ ఎక్కువగా ఉంటే ఎక్కువ మంది అభ్యర్థులు ఎలిమినేషన్స్ అయితేనే కోటా వచ్చే అవకాశం ఉందన్నారు. పట్టభద్రల నియోజకవర్గానికి సంబంధించి కౌంటింగ్ మొదలైన మూడవరోజు మధ్యాహ్నం నుంచి సాయంత్రంలోపు ఫలితం ఇచ్చే అవకాశం ఉందన్నారు. ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి ఓట్లు తక్కువగా ఉన్నాయి. కాబట్టి ఒక రోజులోనే కౌంటింగ్ పూర్తి అయ్యే అవకాశం ఉందన్నారు. కౌంటింగ్ హాల్‌లో ఎన్ని టేబుల్స్ పడితే అన్ని టేబుల్స్ ఏర్పాటు చేసి సిబ్బందికి శిక్షణ ఇచ్చి కౌంటింగ్ సూపర్‌వైజర్‌తోపాటు మైక్రో అబ్జర్వర్‌ని, ముగ్గురు అసిస్టెంట్లను ఇవ్వడం జరిగిందని, సిబ్బందికి పేపర్లను మడత పెట్టడంపై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. కౌంటింగ్ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్, డిఆర్ఓ గాయత్రిదేవి, సిపిఓ ప్రేమచంద్, ఆర్డిఓలు నిశాత్‌రెడ్డి, మధుసూధన్, రవీంద్ర, తిప్పేనాయక్, డిఆర్డిఏ పిడి నరసింహారెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, స్పెష్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, జిల్లా టూరిజం అధికారి నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ భాస్కర్‌రెడ్డి, డిపిఓ ప్రభాకర్‌రావు, మున్సిపల్ కమిషనర్ భాగ్యలక్ష్మి, తహశీల్దారు శ్రీధర్‌మూర్తిలు పాల్గొన్నారు.

# నటనకు భాష్యం చెప్పిన నటులందరూ మహానుభావులే

## ఎన్టీఆర్ శతజయంతి మహోత్సవాల్లో నందమూరి బాలకృష్ణ



రైటప్: బుధవారం తెనాలిలో ప్రసంగిస్తున్న ప్రముఖ సినీనటుడు, ఎమ్మెల్యే బాలకృష్ణ

**తెనాలి, మార్చి 15, ప్రభాతవార్త :** తెలుగు చలన చిత్ర రంగంలో మంచి చిత్రాలు అందించాలన్న తపనతో నిర్మాతలు ఆబాల గోపాలాన్ని అలరించాలని నటీనటులు పాత్రోచితమైన నటనతో అలరించిన వారు ఎందరో ఉన్నారని, ఎవరి స్థాయిలో వారు మహానుభావులేనని వారిలో కొందరిని ఎంపిక చేసుకుని ఎన్టీఆర్ పురస్కారాలతో సత్కరించుకోవడం ద్వారా ఓ పండుగ వాతావరణాన్ని ఏర్పర్చుకుంటున్నామని హిందూపురం ఎమ్మెల్యే, 'నటసింహ' నందమూరి బాలకృష్ణ ప్రేక్షకుల నుద్దేశించి అన్నారు. శతపురుషుని శత జయంతి మహోత్సవాల్లో భాగంగా ప్రతి నెల ఎన్టీఆర్ సినీ లెజండరీ అవార్డును ప్రధానం చేయడం ఆనవాయితీగా వస్తున్న నేపథ్యంలో బుధవారం బోసురోడ్డులోని పెమ్మసాని థియేటర్‌లో ఎన్టీఆర్ శత జయంతి సినీ లెజండరీ అవార్డు ప్రదానోత్సవ సభను ఎంతో వైభవంగా నిర్వహించారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటైన సభలో హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహానటి సావిత్రి వారసురాలు విజయచాముండేశ్వరి, ప్రముఖ నిర్మాత నాగిరెడ్డి తనయుడు విశ్వనాథరెడ్డిలకు ఎన్టీఆర్ సినీ లెజండరీ అవార్డులను నందమూరి బాలకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ప్రముఖ సినీ, సంభాషణల రచయిత బుర్రా సాయిమాధవ్ ఎన్టీఆర్ లెజండరీ అవార్డుల విశిష్టతను వివరిస్తూ విజయవారి పాతాళభైరవి చిత్రం నాడు ఈ రోజునే విడుదలైందని ఆ సినిమాకు అవార్డు స్వీకరిస్తున్న వారికి ఉన్న అనుబంధాన్ని వివరించారు. సావిత్రి పాతళభైరవి చిత్రం ద్వారానే వెలుగులోకి వచ్చిందని ఆ సినిమా తరువాత ఆమెకు విశేషమైనటువంటి సినిమా అవకాశాలు లభించాయని అన్నారు. ఎన్టీ రామారావు అకుంటిత దీక్షతో సినీ రంగంలో అంచలంచలుగా ఎదగడమే కాకుండా, తెలుగు ప్రజలకు తన వంతు మేలు చేయాలన్న సంకల్పంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి ఎంతో మందికి ఉపాధి అవకాశాలను కల్పించిన ఎన్టీఆర్‌కు ఆనాడు విజయసంస్థ నాగిరెడ్డి సినిమాలకు వేతనమిచ్చారని వారి మధ్య ఉన్న అనుబంధం ఎంతో గొప్పదన్నారు. సావిత్రి కుమార్తె విజయచాముండేశ్వరి మాట్లాడుతూ తన తల్లి ఏలోకంలో ఉన్నా ఈ అవార్డు తీసుకోవడం పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తుందని, ఇది తనకు గొప్ప అవకాశంగా భావిస్తున్నానన్నారు. నాగిరెడ్డి తనయుడు విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ తెనాలిలో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. చక్రపాణి తనయుడు వివాహానికి చాలా కాలం క్రితం తెనాలి వచ్చానని మరలా తన తండ్రి తరపున ఎన్టీఆర్ అవార్డును అందుకోవడానికి రావడం ఆనందంగా ఉందన్నారు. నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ తెలుగు సినిమా పరిశ్రమకు, నందమూరి వంశానికి ఉన్న అనుబంధాన్ని వివరించారు. తరాలు మారినా ప్రేక్షకుల ఆనందం కోసం నందమూరి వారసులు సినిమా పరిశ్రమను అహర్నిశలు శ్రమిస్తారని, ప్రేక్షక దేవుళ్ళే తమకు ముఖ్యమన్నారు. వారి ఆనందం కోసం మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా మరిన్ని మంచి చిత్రాలను తీసుకువస్తామన్నారు. పాతాళభైరవి చిత్రం ద్వారా ఎంతో మంది నటులు వెలుగులోకి వచ్చారని, వారిలో సావిత్రి కూడా ఉన్నారని అన్నారు. దైవభక్తిని పెంపొందించే దిశగా పౌరాణిక చిత్రాలు సమాజంలో ఒక గుర్తింపును పొందాయన్నారు. తన తండ్రి వారసత్వంగా తాను నటించిన కొన్ని చిత్రాలు సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా తన తండ్రి శత జయంతి ఉత్సవాలను సంవత్సర కాలం పాటు నిర్వహిస్తున్న ఘనత ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు తెనాలి ప్రాంతానికే దక్కుతుందని బాలకృష్ణ అభిమానుల కోలాహలం మధ్య పేర్కొన్నారు. తన తండ్రి చిత్రాల్లో ఏ చిన్న పాత్ర చేసిన వారైనా ఆ అవకాశంతో మరెన్నో అవకాశాలను అందిపుచ్చుకున్న సందర్భాలున్నాయన్నారు. ఇదే సభలో ఎన్టీఆర్ అభిమాని అవార్డును ప్రసన్నకు అందజేశారు. శతాబ్ది ఉత్సవ కమిటీలో ప్రతిరోజు ఉచిత ఎన్టీఆర్ చిత్రం ప్రదర్శన అవార్డు కమిటీ సభ్యులను బాలకృష్ణ చేతుల మీదుగా సత్కరించారు. అనంతరం పాతాళభైరవి చిత్రాన్ని అతిధులు వీక్షించారు. ఈ సభలో మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, సోమవరపు నాగేశ్వరరావు, కుదరవల్లి శ్రీనివాసరావు, ఈదర వెంకట పూర్ణచంద్, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## మేక మాంసం తిని 9మంది గిరిజనులకు అస్వస్థత

### అదే గ్రామంలో మరో చిన్నారి మృతి

**అరకులోయ, మార్చి 15 ప్రభాతవార్త:** అరకులోయ మండలంలోని గన్నెల పంచాయితీ తడక గ్రామంలో విషాదం నెలకొంది. చనిపోయిన మేక మాంసం తిని 9 మంది గిరిజనులు అస్వస్థతకు గురయ్యారు. అలాగే అదే గ్రామానికి చెందిన మరో చిన్నారి అనారోగ్యంతో మృతి చెందింది. చనిపోయిన మేకను తినడం వలన ఒకే కుటుంబానికి చెందిన 9 మంది అస్వస్థతకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వివరాల్లోకి వెళ్తే అరకులోయ మండలం, గన్నెల పంచాయితీ, తడక గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది మేక మాంసాన్ని తినడం వల్ల అస్వస్థతకు గురైనట్లు వైద్యులు తెలిపారు. తొమ్మిది మంది ఒకే కుటుంబానికి చెందిన వారు కాగా అదే గ్రామానికి చెందిన 5 ఏళ్ల బాలిక మామిడి మీనాక్షి మరణించినట్లు వైద్యులు తెలిపారు. అయితే చిన్నారి ఏ కారణం చేత మృతి చెందిందో తెలియాల్సి ఉందన్నారు. మంగళవారం ఒకే కుటుంబానికి చెందిన తొమ్మిది మంది అస్వస్థతతో హాస్పిటల్లో చేరినట్టు వారికి ప్రథమ చికిత్స అందజేసినట్లు ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఐతే చిన్నారి మాత్రం మాంసం తినడం వల్ల చనిపోలేదని, వేరే ఇతర కారణాలు ఉండొచ్చని డా.కమల విలేకరులకు తెలిపారు. అస్వస్థతకు గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు. ఇదిలా ఉండగా గన్నెల పంచాయితీలోని తడక గ్రామంలో మేక మాంసం తిని 9 మంది గిరిజనులు అస్వస్థతకు గురయ్యారన్న వార్త మండలంలో చర్చనీయాంశం అయ్యింది.



బుధవారం హైదరాబాద్‌లో విజయరామారావు అంత్యక్రియలు అధికార లాంఛనాలతో జరిగిన దృశ్యం

## అధికార లాంఛనాలతో విజయరామారావు అంత్యక్రియలు

**హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త:** మాజీ మంత్రి, సిబిఐ మాజీ డైరెక్టర్ విజయరామారావు అంత్యక్రియలు బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అధికారిక లాంఛనాలతో పూర్తయ్యాయి. విజయరామారావు కుమారుడు ఆయన చితికి నిప్పుఅంటించి అంత్యక్రియలు పూర్తిచేశారు. అంతకుముందు గౌరవ సూచికంగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించారు. ఈసందర్భంగా పోలీసులు విజయరామారావు పార్థివ దేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా రాష్ట్ర పంచాయితీ రాజ్ ,గ్రామీణాభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. విజయరామారావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈసంద ర్భంగా విజయరామారావుతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. నిజాయతీగల అధికారి మంచి పరిపాలనా దక్షకుడని కొనియాడారు. ఈ కార్య క్రమంలో నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ ప్రకాశ్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ,దైవజ్ఞ శర్మ, కుటుంబసభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

## భార్యను నరికి చంపిన కసాయి

### నెలన్నర బాబు సంపులో పడవేత

**హైదరాబాద్ (అబ్దుల్లాపూర్‌మెట్), మార్చి 15 ప్రభాతవార్త:** అనుమానం, మన స్పర్థలతో ఓ వ్యక్తి తన భార్యను గొడ్డలితో అతి కిరా తకంగా హతమార్చి, నెలన్నర పసికం దును సంపులోపడవేసి హత్య చేసిన సంఘ టన నగర శివారులోని అబ్దుల్లాపూర్‌మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్‌మెట్ మండలం అనా జ్‌పూర్ గ్రామానికి చెందిన ఏర్పుల ధనరాజ్ నాలుగు సంవత్సరాల క్రితం బండరా విరాల గ్రామానికి చెందిన లావణ్య (23)తో వివాహమైంది. కాగా వారికి రెండు న్నర సంవత్సరాల ఆద్యతోపాటు ఇటీవలే బాబు జన్మించాడు. గత నెల బాబు బారసాల అనాజ్‌పూర్‌లో జరిపి వారి అమ్మగారింటికి బండరావిరాలకు పంపిం చాడు. కాగా బుధవారం ధనరాజ్ తన భార్య ఇద్దరు పిల్లలను అనాజ్‌పూర్ లోని వారి నివాసానికి తీసుకువచ్చారు. మధ్యాహ్నం 1.30 నుండి 2 గంటల మధ్య సమయంలో గొడవపడి కోపోద్రిక్తుడైన ధనరాజ్ గొడ్డలితో భార్య



లావణ్య మెడను నరికి హతమార్చాడు. పడుకుని ఉన్న నెలన్నర వయస్సు ఉన్న బాబును బయట సంపులో పడవేసాడు. అమ్మనాన్న గొడవ పడుతుం డడం చూసిన చిన్నారి ఆద్య ఏడ్చుకుంటూ బయటకు వెళ్లడంతో పక్కింటివారు ఏమైందని వాకబు చేయగా అప్పుడే ఇంట్లోనుండి ధనరాజ్ హెల్మెట్ పెట్టుకుని వచ్చి ఏమి కాలేదంటూ ద్విచక్ర వాహనంపై వెళ్లిపోయాడు. పాప ఏడ్వడం చూసి స్థానికులు ఇంట్లోకి వెళ్లి చూడగా లావణ్య రక్తంమడుగులో పడి ఉండ డం వారుగమనించారు. బాబు కనపడకపోవడంతో చుట్టుపక్కల వెతికి, సంపు మూతతీసిచూడగా సంపులో పడిఉండడం చూసి వారు పోలీసులకు సమాచా రం అందజేశారు. వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి వచ్చి వివరాలను సేకరించి నిందితుడిని పట్టుకునేందుకు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసారు.

## బిజెపి పాలిత రాష్ట్రాల్లో సిబిఐ,ఇడి దాడులు ఎందుకు జరగవు?

### ఎమ్మెల్సీ కవితకు మద్దతుగా నేడు ఢిల్లీలో అంబేద్కర్ విగ్రహం వద్దదీక్ష

### ప్రజాసంఘాల జెఎసి ఛైర్మన్ గజ్జెల కాంతం

**హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త:** బిజెపి ప్రభుత్వేతర రాష్ట్రాల్లో ఈడీ,సిబిఐ దాడులు చేయిస్తున్న కేంద్రం బిజెపి పాలిత రాష్ట్రాల్లో జరుగుతన్న అవినీతిపై ఎందుకు విచారణ చేయడం లేదని తెలంగాణ వంటి రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేకనే బిఆర్‌ఎస్ నేతలపై ఈడి,సిబిఐ దాడులు అంటూ బిజెపి నేతలు బెదింపులకు పాల్పడుతున్నారని ప్రజాసం ఘాల జేఏసీ ఛైర్మన్ మండిపడ్డారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో "దేశంలో జరుగుతున్న అరాచకాలు -రాష్ట్రాలకు చేస్తున్న అన్యాయాలపై భారత రాజ్యాంగాన్ని రక్షించుకుందాం "అనేఅంశంపై వివిధ కుల సంఘాల సమావేశం నిర్వహించారు. దీనికి బిసి సంఘాల జేఏసీ ఛైర్మన్ ఓరుగంటి వెంకటేష్‌గౌడ్ తోపాటు వివిధ సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈసందర్భంగా కాంతం మాట్లాడుతూ మోదీ అమిత్‌షాలు రాముని వారసులు కారని ..రావణాసురుడి వారసులన్నారు. దేశసంపదను ఆదానీ,అంబానీలాంటి వారికి అప్పగించి లక్షలకోట్లు వాటాను వెనకేసుకుం టున్నారన్నారు. బిజెపి పాలిత రాష్ట్రం గుజరాత్‌లో సిఎం, ఆర్థిక,రవాణా శాఖ మంత్రుల ఆధ్వర్యంలో వేలకోట్లు కుంభకోణం జరిగిన ఆరోపణలు ఉన్నా యని అలాంటివారిపై ఎందుక దాడులు జరగడంలేదని ప్రశ్నించారు. తెలంగాణాలో ఎన్నడూలేని విధంగా అభివృద్ధి జరుగుతుంటే ఓర్వలేక సిఎం కుటుంబసభ్యులపై సిబిఐ,ఈడీ దాడులు అంటూ వేధిస్తున్నా రని కవితను జైలుకు పంపిపితే ఈదేశం నుంచి బిజెపి ,ఆర్‌ఎస్‌ఎస్‌లను తరిమే పరస్థితి ఖాయమని అన్నారు. ఎమ్మెల్యే కవితకు మద్దతుగా ఛలోఢిల్లీ కార్యక్రమాన్ని చేపట్టి గురువారం ఏపీ భవన్‌వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద దీక్ష చేపట్ట నున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈసమావేశంలో ప్రైవేట్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు గందం రాములు, ఎంబిసిసంఘం కోల శ్రీనివాస్, విజయేంద సాగర్, చిందం పాండు వంశరాజ్, టిబిసి జాగృతి తంగడ పల్లవి, తలారి చైతన్య,ఎంఎంహుస్సేన్, ఎస్.రమాదేవి,బత్తుల శంకర్‌లు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో ఎపి అగ్రస్థానం

పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను రూపొందించామన్నారు. ఆరు పోర్టులున్నా మరో నాలుగు పోర్టులు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.బుధవారం శాసనసభలో సిఎం జగన్ గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతూ ఉద్వేగంగా మాట్లాడారు. ఎన్నికల ప్రణాళికంటే పవిత్ర గ్రంథమని నిరుపించామన్నారు.నాకు పారిశ్రామిక రంగమంటే ఎంత ముఖ్యమో, వ్యవసాయం అంతే ప్రాధాన్యమన్నారు.నాకు ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లు ఎంత ముఖ్యమో అవ్వతాతలు అంతే ముఖ్యమన్నారు. గత ప్రభుత్వానివన్ని గాలి మాటలేనన్నారు. గత ప్రభుత్వం గాల్లో నడిస్తే తాను నేలపై నడుస్తున్నానన్నారు. నా యుద్ధం పెత్తందారులతోనే అన్నారు.నా లక్ష్యం పేదరిక నిర్మూలనేనన్నారు.ఇదే నా ఎకనామిక్స్, ఇదే నా పాలిటిక్స్,ఇదే మా నాన్న చూసి తాను నేర్చుకున్న హిస్టరీ,ఇవన్ని కలిపితేనే మీ జగన్ అన్నారు.పాలనలో పారదర్శకత తీసుకుని వచ్చే విధంగా నాలుగేళ్ల పాలన సాగిందన్నారు.ఎన్నికల ప్రణాళికలో చేసిన వాగ్దానాలు 98.5శాతం అమలు చేసామన్నారు.కులం,మతం,ప్రాంతం,పార్టీని చూడకుండా పథకాలు అమలు చేసామప్నారు.అందరికి మంచి చేసామన్నారు.విలువలు,విశ్వసనీయతే పునాదులుగా పనిచేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించామన్నారు.ఇది తాను మనస్ఫూర్తిగా చెప్పగలుగుతున్నానన్నారు.లంచాలకు,అవినీతికి తావులేకుండా నేరుగా లబ్ధిదారులకు మేలు జరుగుతందన్నారు,నిన్నటి కంటేఏ నేడు,నేటి కంటే రేపు బాగున్నప్పుడే అభివృద్ధి అన్నారు.డిబిటి ద్వారా రూ.1,97,473 కోట్లు లబ్ధిదారులకు అందించామన్నారు.గడప, గడపకు వెళ్లి మేం చేసిన మంచిని చెప్తున్నామన్నారు,చేసాం కాబట్టి చెప్పగలుగుతున్నాం,ఇంకా చేయాల్సి న,కావాల్సి నవి అడుగుతున్నామన్నారు. రాష్ట్రంలో జిల్లాల పెంపుతో సేవలు మరింత చేరువయ్యాయన్నారు.సచివాలయాల్లో దాదాపు 600 సేవలను అందుతున్నాయన్నారు.ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్ సేవలందిస్తున్నారన్నారు.15004 గ్రామ/వార్డు సచివాలయాలను ఏర్పాటు చేసామన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల్లో 1.34లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. ప్రతి ఇంటికి 2.60లక్షల మంది వాలంటీర్లు మంచి చేస్తున్నారన్నారు. రైతన్నలకు అండగా గ్రామ స్థాయిలో రైతు భరోసా కేంద్రాలు తీసుకుని వచ్చిన ఘనత మనదన్నారు.దేశంలో తొలిసారిగా 10,778 ఆర్బీకెలు ఏర్పాటు చేసామన్నారు.ఇంత మంది అగ్రికల్చర్ గ్రాడ్యుయేట్లు రైతన్నలకు తోడుగా ఉన్నారన్నారు.విత్తనం నుంచి పంట కొనుగోలు దాకా రైతన్నకు తోడుగా ఆర్బీకేలున్నాయన్నారు.రైతులకు సంబంధించిన అన్ని విషయాల్లో సలహాలు, సూచనలు ఇస్తునే ఆర్బీకేలు రైతులు ఏదైనా కొనుగోలు చేయాలంటే అందుకు అవకాశం లభిస్తోందన్నారు.విత్తనాల దగ్గర నుంచి పురుగుమందులు,ఎరువులు ఏదైనా సరే రైతులు కొనుగోలు చేసేటప్పుడు రైతులు నష్టపోకూడదన్నారు.నాణ్యతలేని వస్తువులు రైతులు కొనుగోలు చేసే పరిస్థితి ఇకపై ఉండకూడదన్నారు.అందుకు అనుగుణంగా రైతు భరోసా కేంద్రాలను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.విత్తనంగాని,ఎరువుగాని,పురుగు మందుగాని గవర్నమెంట్ టెస్ట్ చేసి,గ్యారంటీ ఇచ్చిన ఈ.క్వాలిటీ స్టాండర్డ్ మీద గవర్నమెంట్ స్టాంప్ వేసి,వాటిని గ్రామాల్లో రైతుల దగ్గర ఆర్డర్ ప్లేస్ చేసిన వెంటనే 48గంటల నుంచి 72 గంటల్లోపు పూర్తిగా అందుబాటులోకి తీసుకుని వచ్చి గ్రామాల్లోనే రైతులకు ఇచ్చే పరిస్థితి కన్పిస్తుందన్నారు.తద్వారా కల్తీలేని విత్తనాలు,పురుగుమందులు,ఎరువులు రైతులకు ఇవ్వాలనే తాపత్రాయంతోనే అత్యంత పకడ్బందీగా రైతు భరోసా వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చినట్లు వివరించారు. ఇప్పుడు ప్రతి గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు కన్పిస్తున్నాయన్నారు.ఇదే ఆర్బీకెల్లోనే వ్యవసాయసహాయకులు అందుబాటులో ఉంటున్నారన్నారు.ఈ- క్రాపింగ్ విధానం ఇక్కడ నుంచే జరుగుతుందన్నారు.

ఇదే కేంద్రాల పరిధిలోనే ఏ పంటలకు కనీస గిట్టుబాటు ధరలు మార్కెట్‌లో లభిస్తున్నాయనే అంశంపై అవగాహన లభిస్తోందన్నారు,సాగు నుంచి ఉత్పత్తి వరకు వ్యవసాయదారుని పెట్టుబడి ఖర్చును దృష్టిలో ఉంచుకుని గిట్టుబాటు ధర ఉంటుందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి రైతు భరోసా కేంద్రంలో గిట్టుబాటు ధరలను వివరించే పోస్టరు అందుబాటులో ఉంటుందన్నారు. ఎవ్వరైనా రైతు ఆ గ్రామంలో గిట్టుబాటు ధరలకు భిన్నంగా తక్కువ ధరకు పంటను అమ్ముకోవాల్సి న పరిస్థితి ఉంటే, మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకుని గిట్టుబాటు ధరను ఇప్పిస్తోందన్నారు.అలా కాని పక్షంలో గిట్టుబాటు ధరకు మార్కెటింగ్ శాఖ నేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారస్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు 98.8శాతం విజయాలను అందించారన్నారు.చంద్రబాబు కడుపు మంట,కుళ్లుతో సంక్షేమ పథకాలను అపహస్యం చేసే ప్రయత్నాలు చేస్తున్నాడన్నారు. దేవుని దయ, ప్రజల చల్లని దీవెన తమకు ఎప్పటిలా తమకు ఉండాలని కోరుకుంటున్నానన్నారు,రైతన్నలను చేయి పట్టుకుని నడిపించే వ్యవస్థ గ్రామ స్థాయిలో ఉందన్నారు.వైఎస్ఆర్ జలకళ కింద 18లక్షల మందికిపైగా రైతులకు లబ్ధి చేకూరిందన్నారు.రూ.2,340 కోట్ల ఆర్థిక వ్యయంతో నాలుగు సంవత్సరాల వ్యవధిలో రెండు లక్షల ఉచిత బోరు బావులను వేయడానికి ప్రణాళిక రూపొందించబడిందని వెల్లడించారు.2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.188,84 కోట్లు వ్యయంతో ఇప్పటి వరకు 6,931 బోరు బావులను తవ్వడం జరిగిందన్నారు,తద్వారా 9,629 మంది లబ్ధిదారు ప్రయోజనం పొందారని వివరించారు.పోలవరం,పూలసుబ్బయ్య, వెలిగొండ ప్రాజెక్టు,రాయలసీమ కరువు నియంత్రణ ప్రాజెక్టు,ఇతర ప్రాజెక్టులు పురోభివృద్ధిలో ఉన్నాయని గవర్నర్ తెలిపారు.జలయజ్ఞం కింద తలపెట్టిన నీటి పారుదల ప్రాజెక్టులలో 14 ప్రాజక్టులు పూర్తయినట్లు తెలిపారు.రెండు ప్రాజెక్టులు పాక్షికంగా పూర్తయ్యాయన్నారు,.రాబోయే నాలుగు ఏళ్లలో దశలవారిగా ఈ ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు.పోలవరం నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు.ప్రధాన డ్యాం పనులతో పాటు,కాలవల పనులు జరుగుతున్నట్లు వివరించారు, రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వం ఇప్పటి వరకు అమ్మఒడి కింద రూ.19,617 కోట్లు మొత్తాన్ని వ్యయం చేసిందని తెలిపారు.అమ్మఒడి కింద తల్లులకు ఇస్తున్న రూ.15000లో రూ.1000 పాఠశాల నిర్వహణకు రూ.1000 టాయిలెట్ నిర్వహణకు తీసుకుంటున్నట్లు తెలిపారు.జీఎస్‌డీపీలో దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా ఉన్నామన్నారు.పేద పిల్లలకు ఇంగ్లీషు మీడియం విద్యను అందిస్తున్నామన్నారు.డిబిటీ ద్వారా నేరుగా లబ్ధిదారులకే నగదు అందిస్తున్నామన్నారు.

రాష్ట్రంలో యువత ప్రపంచ స్థాయిలో పోటీపడేలా విద్యారంగంలో మార్పులు తెస్తామన్నారు,రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో కనీసం రెండు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు.ఇందులోఒక్కటి కచ్చితంగా మహిళా కళాశాలగా ఉంటుందన్నారు.విద్యా దీవెన ద్వారా 24,75లక్షల మంది లబ్ధిదారులకు రూ.9,249 కోట్లు చెల్లించామన్నారు. హస్టల్,మెస్ చార్జీల కోసం రూ.20వేలు చెల్లిస్తున్నామన్నారు.ఈ పథకం కింద 18.77 లక్షల మంది విద్యార్థులకు రూ.3,366కోట్లు పంపిణీ చేసామన్నారు. కడపలో డాక్టర్ వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ వర్సిటీని ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీల ఏర్పాటు చేస్తామన్నారు. కురుపాంలో గిరిజన ఇంజినీరింగ్ కాలేజీ ఏర్పాటు చేసామన్నారు.విజయనగరంలో జెఎన్‌టీయూ- గురజాడ.ఒంగోలులో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఏర్పాటుచేసామన్నారు. కర్నూలులో కస్టర్ యూనివర్శిటీ, ఉన్నత విద్య కోసం 14 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు.వైద్యశాఖ ద్వారా 1.4కోట్ల హెల్త్‌కార్డులు, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ చేస్తామన్నారు. వారం రెండు రోజుల వైద్యులు ఇంటికి సమీపంలోని విలేజీ క్లినిక్‌కు వస్తారన్నారు.పీహెచ్‌సీలో కచ్చితంగా ఇద్దరు డాక్టర్లు ఉంటారన్నారు.వైఎస్సార్ జగనన్న కాలనీల్లో పేదలకు ఇళ్లు ఇస్తామన్నారు.

మహిళల పేరిట 30.65లక్షల ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేస్తామన్నారు.వైఎస్సార్ నేతన్న నేస్తం కింద నేత కార్మికులకు ఏడాదికి రూ.24వేలు,81,783 మంది నేత కార్మికులకు రూ.788.5 కోట్ల పంపిణీ, రూ.971 కోట్లతో ఆరోగ్య ఆసరాపథకం అమలు,జగనన్న చేదోడు ద్వారా 3,36లక్షల మందికి రూ.927,49 కోట్లు పంపిణీ చేసామన్నారు.రాష్ట్రంలో స్థానిక సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు,నామినేషన్ పనుల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు,మహిళలు భద్రత కోసం దిశ యాప్ ప్రారంభించామన్నారు. ఆపదలో ఉన్న మహిళల వద్దకు నిమిషాల్లో పోలీసులు అక్కడికి వస్తారన్నారు.రాష్ట్రంలో 56 కొత్త బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు, ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీలకు 4 డిప్యూటీ సిఎం పదవి ఇచ్చామన్నారు. ఎస్సీల కోసం మూడు,ఎస్టీల కోసం ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేసామన్నారు.137 కార్పొరేషన్ ఛైర్మన్ పోస్టుల్లో 58 శాతం పోస్టులను ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీలు ఇచ్చామన్నారు.15.14 లక్షల ఎస్సీ 4.5 ఎస్టీ కుటుంబాలకు జగ్జీవన్ కింద200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తును అందిస్తున్నా మన్నారు.స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఎపి ముందంజలో ఉందన్నారు. వ్యర్థరహిత, చెత్తరహిత గ్రామాలే లక్ష్యంగా ఎపి ముందుకు వెళ్తుంది. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలుచేస్తూ ఆర్థికంగా ఎదురవు తున్న అడ్డంకులను క్రమంగా అధిగమిస్తున్నామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలో సంక్షేమం అందని పేద కుటుంబాలు ఉండకూడదనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.సుమారు 32లక్షలమందికి ఉచితంగా నివేశన స్థలాలు,వారికి రెండు దశలో ఇళ్ల నిర్మాణం చేస్తున్నామన్నారు.కోవిడ్‌ను సమర్థవంతంగా ఎదుర్కొన్న రాష్ట్రాల్లోను ఏపీ ముందంజ నిలిచామన్నారు.దిశయాప్‌తో మహిళల్లో ఆండగానిలిచామన్నారు.1.30కోట్లమందికిపైగా ఈ యాప్ డౌన్‌లోడ్ చేసుకున్నారన్నారు.ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం సభను స్పీకరు తమ్మినేని రేపటికి వాయిదా వేసారు.

## రూ.200 కోట్ల విలువైన బతుకమ్మ చీరల ఆర్డర్

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** ఈ ఏడాది బతుకమ్మ పండుగకు సంబంధించి నేత కార్మికులకు 200 కోట్ల రూపాయల విలువైన చీరలకు రాష్ట్ర జౌళి శాఖ ఆర్డర్ ఇచ్చింది. ఇందులో 95.90 లక్షల చీరలు, జాకెట్ పీసులను సెప్టెంబరు 15వ తేదీ లోగా అందించాలని స్పష్టం చేసింది. ఈ చీరలు 21 రంగులు, 25 డిజైన్లలో ఉండాలని నిర్దేశించింది. దీనికి సంబంధించి 5.54 కోట్ల మీటర్ల వస్త్రాన్ని ఉత్పత్తి చేయాలని సూచించింది. కాగా చీరలకు ఒక్కో మీటరుకు 35.50 రూపాయల చొప్పున 196 కోట్ల రూపాయలు, 68 లక్షల మీటర్ల బ్లౌజ్‌ల కోసంమీటరు 27 రూపాయల చొప్పున 18 కోట్ల రూపాయలకు పైగా చెల్లించనున్నారు. సిరిసిల్ల తదితర ప్రాంతాల్లోని 139 మ్యాక్స్ సంఘాలు, 126 ఎస్ఎస్ఐ యూనిట్లు చీరల ఉత్పత్తిని చేపట్టనున్నాయి.

## ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా?

### నిరుద్యోగుల పక్షాన ఆందోళన చేస్తున్న బిజెవైఎం కార్యకర్తల అరెస్టుపై బండి సంజయ్ ఫైర్

### కేసును నీరుగార్చేందుకు సిట్‌కు అప్పగింత



**హైదరాబాద్, మార్చి 15 ప్రభాతవార్త:** టిఎస్పీఎస్సీ ఎదుట ఆందోళన చేసిన బిజెవైఎం కార్యకర్తలపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి అరెస్టు చేయడాన్ని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ తీవ్రంగా ఖండించారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న వాళ్లను వదిలేసి న్యాయం కోసం పోరాడుతున్న బిజెవైఎం కార్యకర్తలను అరెస్టు చేయడమేంటని ప్రశ్నించారు. అరెస్టులు, జైళ్లు బిజెపి కార్యకర్తలకు కొత్తకాదని స్పష్టం చేశారు. సమ్మిత సిద్ధాం కోసం, ప్రజల పక్షాన ఎంతకైన పోరాడతామని ఉద్ఘాటిం చారు. ప్రశ్నాపత్రాల లీకేజీతో లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలు ప్రమాదంలో పడ్డాయని, అందుకు కారకులైన వారికి వదిలేసి పోరాడుతున్న వారిపై కేసులు పెట్టడం సిగ్గుచేటన్నారు. తక్షణమే అరెస్టు చేసిన బిజెవైఎం బేషరతుగా కార్యకర్తలం దరికి విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రభుత్వం తీవ్ర పరిణామాలపై ఎదుర్కోవాల్సి న ఉంటుందన్నారు.

ప్రశ్నాపత్రాల లీకేజీ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేయడాన్ని బండి సంజయ్ తప్పుపట్టారు. సిట్‌కు అప్పగించిన కేసులన్ని నీరుగారి పోయాయని గుర్తు చేశారు. నయీంకేసు, డ్రగ్ కేసు, డేటా చోరి సహా సిట్‌కు అప్పగించిన కేసులన్నీ నీరుగారిపోయా యయని విషయాలన్ని గుర్తుచేశారు. టిఎస్‌పిఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ కేసును సైతం రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చేందుకు యత్నిస్తోందన్నారు. అందులో భాగంగానే సిట్‌కు అప్పగించారని ధ్వజమెత్తారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి దోషు లను శిక్షించాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపిస్తేనే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు.

### టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రం లీకేజిపై బిజెపి టాస్క్‌ఫోర్స్

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రశ్నాపత్రాల లీకేజీల వ్యవహారంపై బిజెపి ఒక టాస్క్‌ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసింది. ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనలు వెలుగుచూసిన నేపథ్యంలో వాస్తవ విషయాలను అధ్యయనం చేసిన తగిన కార్యాచరణ రూపొందించేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ టాస్క్‌ఫోర్స్ కమిటీని నియమించారు. ఈ కమిటీకి టిఎస్‌పి ఎస్సీ మాజీ సభ్యులు సిహెచ్ విఠల్ కన్వీనర్‌గా ఉండగా, మరో ఎనిమిది మందితో ఈ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యులుగా మర్రిశశి ధర్‌రెడ్డి(మాజీ మంత్రి), బూరనర్సయ్యగౌడ్(మాజీ ఎంపీ), రాంచం దర్‌రావు (మాజీ ఎమ్మెల్సీ), చంద్రవదన్(మాజీ ఐఏఎస్),కృష్ణ ప్రసాద్(మాజీ ఐపిఎస్), దుగ్యాల ప్రదీప్ కుమార్(బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), ఎస్ కుమార్(ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి), కరుణా గోపాల్(మహిళా మోర్చా జాతీయ పాలసీ రీసర్చ్ కన్వీనర్)ను నియమించారు.

## శ్రీకర్ ఆర్గానిక్స్ పరిశ్రమలో అగ్నిప్రమాదం

### ఇద్దరు కార్మికులకు గాయాలు

### 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు అగ్ని ప్రమాదం పట్టించుకోని యాజమాన్యం



**పటాన్‌చెరు, మార్చి 15 ప్రభాతవార్త:** జిన్నారం మండలం బొల్లారం మున్సిపల్ పరిధిలోని శ్రీకర్ ఆర్గానిక్స్ పరిశ్రమలో బుధవారం తెల్లవారు జామున 1.00 గంటలకు ఒక్కసారిగా అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదస మయంలో అక్కడే విధులు నిర్వహిస్తున్న ఇద్దరు కార్మికులకు తీవ్ర గాయాల య్యాయి. గాయపడిన వారు సృజలాల్ సింగ్ (19), సందీప్ సింగ్ (19)గా గుర్తించారు. వీరు మధ్య ప్రదేశ్‌కి చెందని వ్యక్తులు. వారిని వెంటనే నిజాంపేట లోని ఎస్ఎల్‌జీ ఆసుపత్రికి తరలించారు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తుని ప్రారంభి స్తున్నట్లు తెలిపారు. కాగా ఇటీవలే 15రోజుల క్రితం ఇదే పరిశ్రమలో అగ్ని ప్రమాదం చోటుచేసుకొని 5గురు వ్యక్తులకు తీవ్రగాయాలయ్యాయి. ఇలా 15 రోజులవ్యవధిలో రెండు ప్రమాదాలు చోటుచేసుకున్నా కార్మికులరక్షణకై పరిశ్రమ యాజమాన్యం చర్యలు తీసుకోకపోవడంపట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## లీకేజి దోషులను వదిలేసి తమవారిపై కేసులా?

### ఇదెక్కడి న్యాయం: డికె అరుణ



**హైదరాబాద్, మార్చి 15 ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారంపై నిరుద్యోగుల పక్షాన ఆందోళన చేస్తున్న బిజెవైఎం కార్యకర్తలపై నాన్‌బెయిలబుల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బిజెపి జాతీయ ఉపాధ్యక్షు రాలు డికె అరుణ ఖండించారు. ప్రభుత్వ తప్పిదాల వల్ల లక్షలాది మంది నిరుద్యోగులకు జరుగుతున్నన నష్టాన్ని ఎత్తిచూపుతూ నిరసన తెలపడం ప్రజాస్వామిక హక్కు అన్నారు. ఆ హక్కును కాలరాసేలా కెసిఆర్ ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. గ్రూప్ 1 పేపర్ సైతం లీక్ అయిందని, దీని వెనుక ప్రభుత్వ పెద్దల హస్తం ఉందనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో సమగ్ర దర్యాప్తు జరిపి చిత్తశుద్ధి నిరూపించుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం అందుకు భిన్నంగా తప్పులను ఎత్తిచూపుతున్న వాళ్లపై అమానుషంగా వ్యవహరిస్తూ నిరసన కారుల గొంతు నొక్కుతుండటం సిగ్గుచేటు అన్నారు. ఈవిషయంలో కెసిఆర్ ఖాసి రజ్వీని మించిపోయారన్నారు. అరెస్టు చేసిన బిజెవైఎం కార్యకర్తలను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**తొమ్మిదేళ్లుగా నియామకాలు ఏవి? కొండా విశ్వేశ్వర్‌రెడ్డి**

నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో ఏర్పడ్డ తెలంగాణలో తొమ్మిది సంవత్స రాలుగా ఉద్యోగ నియామకాలు లేక లక్షలాది మంది యువత అల్లాడుతుందని బిజెపి నేత కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. కెసిఆర్ పాలనలో జారీ చేసిన అరకొర నోటిఫికేషన్లు సైతం తప్పుల తడక, ప్రశ్నాపత్రాల లీకేజీ పేరుతో అభ్యర్థుల జీవితాలతో ఆటలాడుతున్నారు. లక్షలాది మంది నిరుద్యోగుల పక్షాన బిజెపి కార్యకర్తలు ఆందోళన చేస్తే అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. లీకేజీ దోషులను వదిలేసి తప్పులను ఎత్తిచూపుతున్న వారిపై కేసులు పెట్టడం కెసిఆర్ ఆరాచక పాలనకు నిదర్శనం. తక్షణమే బిజెవైఎం కార్యకర్తలను భేషరతులు విడుదల చేయాలి.

## గూగుల్ మ్యాప్ కారణంగా పరీక్ష రాయలేని విద్యార్థి

**ఖమ్మం విద్యావిభాగం, మార్చి 15 ప్రభాతవార్త:** ఓ ఇంటర్ విద్యార్థి గూగుల్ మ్యాప్‌ను నమ్ముకుని బోల్తా పడ్డాడు. ఆ గూగుల్ మ్యాప్ ఆ విద్యార్థి జీవితాన్నే చిన్నాభిన్నం చేసింది. ఈ ఘటన ఖమ్మంలో బుధవారం చోటు చేసుకుంది. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమైన మొదటిరోజు వినయ్ అనే విద్యార్థి ఖమ్మం నగరంలోని ఎన్నెస్పీ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా సెంటర్‌లో ఆ విద్యార్థి పరీక్ష రాయాల్సి ఉంది. గంట ముందే పరీక్షా సెంటర్‌కు చేరుకోవాల్సి న ఆ విద్యార్థి గూగుల్ మ్యాప్‌ను నమ్ముకొని ఎన్నెస్పీ పరీక్ష సెంటర్ లోకేషన్ ఆధారంగా బయలుదేరాడు. అప్పటికే సమయం మించిపోయింది. తనకు చూపించిన లోకేషన్ మరో ప్రాంతంలో ఉండడంతో కంగారు పడి తీరా పరీక్షా కేంద్రానికి చేరుకోవడా నికి 25 నిముషాలు ఆలస్యంగా వచ్చాడు. దీంతో పరీక్షా కేంద్రానికి సకాలంలో రాలేక పోవడం వలన అధికారులు ఆ విద్యార్థిని పరీక్షా హాల్లోకి అనుమతించలేదు. ఎంత ప్రాధేయపడినా ఫలితం దక్కలేదు. దీంతో చేసే దీమీ లేక ఆ విద్యార్థి వెనుతిరగాల్సి వచ్చింది. ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు గత వారం రోజులుగా విస్తృత ప్రచారం చేపట్టారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష కొనసాగుతుందని, పరీక్షా కేంద్రానికి గంట ముందే విద్యార్థులు చేరుకోవాలని, ఉదయం 8.30 నిముషముల నుండి 9 గంటల వరకు హాల్లోకి అనుమతిస్తామని ప్రచారం చేశారు.

ఆ విద్యార్థి గతంలో 10వ తరగతి పరీక్ష రాసిన అనుభవం కూడా ఉంది. ఏడాదిపాటు విద్యనభ్యసించి పరీక్షలకు సిద్ధమై తీరా పరీక్షా కేంద్రానికి చేరుకునేందుకు గూగుల్ మ్యాప్‌ను నమ్ముకోవడం గమనార్హం. ఒకరోజు ముందే పరీక్ష సెంటర్‌ను చూసుకోవాలని, ట్రాఫిక్ సమస్య ఏమైనా ఉందా అని, తాను వచ్చే మార్గాన్ని పరిశీలించుకోవాలని అధికార యంత్రాంగం పత్రికల ద్వారా ప్రచారం నిర్వహించారు. ఇదిలా ఉండగా పరీక్షా హాల్లోకి సెల్‌ఫోన్ అనుమతి లేనప్పటికీ గూగుల్ మ్యాప్ ద్వారా తాను పరీక్ష రాసే సెంటర్‌కు ప్రయత్నం చేసి విఫల యత్నం కావడం విశేషం.ఇప్పటికైనా విద్యార్థులు ఇటువంటి ఘటనలను పరిగణ లోకి తీసుకుని మరల ఇలాంటివి పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సి న అవసరంఉంది. గూగుల్ మ్యాప్ జీవితాన్నే మార్చేస్తుం దంటే ఇలాగ కూడా ఉంటుందా అని పలువురు చర్చించుకోవడం విశేషం.

## తొలి వన్డేకు కెప్టెన్
# హార్దిక్ పాండ్యా?
### బావమరిది పెళ్లికి వెళుతున్న రోహిత్‌శర్మ



**ముంబయి:** ఆస్ట్రేలియాతో జరిగే మూడు వన్డేల సిరీస్‌లో తొలివన్డేకు కెప్టెన్ రోహిత్‌శర్మ దూరం కానున్నాడు. శుక్రవారం నుంచి ఈ సిరీస్‌ప్రారంభం అవుతోంది. ముంబయిలోని వాంఖడే స్టేడియంలో జరిగే తొలి వన్డేకు రోహిత్‌శర్మ రాలేకపోవచ్చని బిసిసిఐ ప్రకటించింది. తన బావమరిది వివాహం కారణంగా తొలివన్డేలో పాల్గొనలేదని తెలుస్తోంది. రోహిత్ స్థానంలో హార్థిక్ పాండ్య టీమిండియా కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.

ఫిబ్రవరి 19న జట్టునుప్రకటించిన సమయంలో బిసిసిఐ ఈ సమాచారం వెల్లడించింది. టి20 ప్రపంచకప్‌ముగిసాక పొట్టి ఫార్మాట్లలో హార్థిక పాండ్య భారత జట్టుకు కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. రోహిత్‌శర్మ రెగ్యులర్‌కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఫిట్‌నెస్ సమస్యలు ఇతర కారణాలతో అనేక సందర్భాల్లో మ్యాచ్లకు దూరం అయ్యాడు. దీనితో ఏడాదికాలంలో టీమిండియాకు ఏడుగురు కెప్టెన్లు వచ్చారు. 2023లో మాత్రం ఇప్పటివరకూ రోహిత్, హార్థిక్‌లు మాత్రమే కెప్టెన్లుగా ఉన్నారు. ఈ ఏడాదిచివరిలో వన్డే వరల్డ్ కప్‌ఖ జరగనుండటంతో రోహిత్ అన్ని మ్యాచ్‌లు ఆడాలని, అప్పుడే జట్టుకూర్పు, సన్నద్ధత బాగుంటుందని అజిత్ అగార్కర్ లాంటిమాజీలు సూచిస్తున్నారు. ఆసీస్‌తో వన్డేముగిసాక ఐపిఎల్ ప్రారంభం అవుతున్నది.



## ఐసిసి బౌలింగ్ ర్యాంకుల్లో
# అశ్విన్ టాప్
### 13వ స్థానానికి పడిపోయిన విరాట్‌కోహ్లీ

**దుబాయి:** ఐసిసి విడుదలచేసిన టెస్టు బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో భారత జట్టు సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ టాప్‌లో నిలిచాడు. ఆస్ట్రేలియాతో ఇటీవల అహ్మదాబాద్ వేదికగా ముగిసిన నాలుగో టెస్టులో 6/91తో సత్తా చాటిన అశ్విన్‌నంబర్‌వన్ స్థానాన్ని పదిలంచేసుకున్నాడు. రెండోస్థానంలో ఉన్న ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ జేమ్స్ అండర్సన్‌కి అశ్విన్‌కి కేవలం పది పాయింట్లు మాత్రమే వ్యత్యాసం. చిటీవల ఇద్దరూ సంయుక్తంగా నంబర్‌వన్‌స్థానంలో నిలిస్తే ప్రస్తుతం అశ్విన్ 869 పాయిట్లతో సోలోగా టాప్‌లో నిలిచాడు. ఆండర్సన్ 859 పాయింట్లతో రెండోస్థానానికి పరిమితమయ్యాడు.

భారత్‌నుంచి జస్‌ప్రీత్‌బుమ్రా 780 పాయింట్లతో ఏడోస్థానంలో నిలవగా రవీంద్రజడేజా 753 పాయింట్లతో తొమ్మిదవ స్థానంలో నిలిచాడు. ఐసిసి టెస్టుబ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఆసీస్‌క్రికెటర్ మార్కస్ లబుషేన్ 915 పాయింట్లతో నంబర్‌వన్‌స్థానంలోనిలవగా భారత్‌ఖుంచి రిషబ్‌పంత్ 766, రోహిత్‌శర్మ 739, వరుసగా తొమ్మిది పదిస్థానాల్లో నిలిచాడు. అయితే అహ్మదాబాద్ వేదికగాజరిగిన నాలుగో టెస్టులో విరాట్‌కోహ్లీ 186 పరుగులరూపంలో భారీ శతకం బాదినా టాప్‌పదిలోమాత్రం చోటు దక్కించుకోలేదు.

ఒకప్పుడు టాప్‌లో ఉన్న కోహ్లీ 1205 రోజులపాటు సెంచరీచేయలేకపోవడంతో ర్యాంకింగ్స్‌లో దిగువకు పడిపోతూ వచ్చాడు. సెంచరీతర్వాత 8స్థానాలు పైకి వచ్చినా 13వ స్థానానికి మాత్రమే కోహ్లీచేరాడు. రిషబ్‌పంత్ యాక్సిడెంట్‌కారణంగా గత ఏడాది డిసెంబరునుంచి క్రికెట్‌కు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఆల్‌రౌండర్‌ర్యాంకింగ్స్‌లో రవీంద్ర జడేజా 431 పాయింట్లతో టాప్‌లో ఉన్నాడు. ఆ తర్వాత స్థానంలో 359 పాయింట్లతో అశ్విన్ నిలిచాడు. మరో ఆల్‌రౌండర్ అక్షర్‌పటేల్ కూడా 316 పాయింట్లతోనాలుగోస్థానంలోనిలిచాడు. ఈ ముగ్గురు క్రికెటర్లు ఆస్ట్రేలియాతోముగిసిన నాలుగు టెస్టుల సిరీస్‌లో ఆడి సత్తాచాటిచూపించారు.

# కంగారూలతో తొలి వన్డేకు టీమిండియా రెడీ





**ముంబయి:** భారత గడ్డపై టెస్టుసిరీస్‌లో ఆస్ట్రేలియాజట్టునిఓడించిన టీమిం డియా శుక్రవారంనుంచి వన్డేసిరీస్ ఢీకొనేందుకు సిద్ధం అవుతోంది. ముగిసిన నాలుగు టెస్టుల సిరీస్‌ని 2:1తో భారత్‌జట్టు కైవసంచేసుకున్న సంగతి తెలిసిం దే. ఈనెల 17నుంచి వరుసగామూడు వన్డేలను కంగారూలతో టీమిండియా ఆడుతోంది. ఈమేరకు ఇప్పటికే బిసిసిఐ షెడ్యూలు విడుదలచేసింది. భారత్‌ఆస్ట్రేలియా మధ్య 2ఈనెల 17న ముంబయి వాంఖడే స్టేడియం వేదికగా తొలిమ్యాచ్‌జరుగుతుంది. తర్వాత 19న విశాఖలో రెండో వన్డే, 22న చెన్నైలో మూడో వన్డేజరుగుతుంది. మధ్యాహ్నం 1.30 గంటలకు ప్రారంభం అవుతాయి. ఈనెల 31నుంచి ఐపిఎల్ 2023 సీజన్‌మ్యాచ్‌లుప్రారంభం కానున్న నేపథ్యంలో ఈవన్డే సిరీస్‌లో భారీ స్కోర్లు నమోదయ్యే ఛాన్స్ ఉంది. ఇరుజట్ల ఆటగాళ్లు ఫామ్ అందుకోడానికి హిట్టింగ్ ప్రాక్టీస్‌కోసం ఈసిరీస్‌ని ఉపయోగించకుంటారని మాజీ క్రికెటర్లు జోస్యం చెపుతున్నారు. భారత్ వన్డే జట్టులో కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, శుభమన్‌గిల్, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్‌యాదవ్, హార్థిక్‌పాఒడ్య, రవీంద్రజడేజా, వాషింగ్టన్ సుందర్, అక్షర్ పటేల్, కెఎల్‌రాహుల్, ఇషాన్‌కిషన్, కుల్దీప్‌యాదవ్, యుజ్వేం దర్‌చాహల్ మహ్మద్ షమీ, మహ్మద్‌సిరాజ్, ఉమ్రాన్‌మాలిక్, శార్దూల్‌ఠాకూర్, జయదేవ్ ఉనద్కత్‌లు ఉన్నారు. ఇక ఆస్ట్రేలియా వన్డేజట్టులో డేవిడ్‌వార్నర్; స్టీవ్‌స్మిత్, ట్రావిస్ హెడ్, మార్కస్ లబుషేన్; గ్లెన్‌మాక్స్‌వెల్, మిచెల్‌మార్ష్, మార్కస్ స్టొయినిస్, కామెరూన్‌గ్రీన్, ఆస్టన్ ఆగర్, సీన్ అబ్బాట్, అలెక్స్‌క్యారి, జోష్ ఇంగ్లిస్, మిచెల్‌స్టార్క్, నాథన్ ఎలిస్, ఆడమ్‌జంపాలు కొనసాగుతున్నారు.

## ముంబయి వీధుల్లో వార్నర్ గల్లీక్రికెట్!

**ముంబయి:** భారత్‌తో తొలివన్డేకోసం ఆస్ట్రేలియా జట్టు ఇక్కడే మకాంవేసింది. ఈలోపే ఆస్ట్రేలియా ఓపెనర్ తనదైన శైలిలో ముంబయి వీధుల్లో గల్లీక్రికెట్ ఆడుతూ కనిపించాడు. ముంబయిలోని వాంఖడే స్టేడియం వేదికగా శుక్రవారం భారత్ ఆసీస్‌జట్లమధ్య తొలి వన్డేమ్యాచ్‌జరుగుతుంది. దాంతో ఇప్పటికే ఆసీస్‌జట్టు ముంబయికి చేరుకోగా గాయంతో ఇటీవల స్వదేశానికివెళ్లిన వార్నర్ కోలుకుని రీఎంట్రీ ఇచ్చాడు. భారత్ అంటే అమితంగా ఇష్టపడే వార్నర్ ముంబయి వీధుల్లో చక్కర్లుకొడుతూ వీదుల్లో గల్లీక్రికెట్ ఆడుతూ కనిపించాడు. వార్నర్ కారులో వెళుతుండగా అక్కడ ఓ వీధిలో పిల్లలు క్రికెట్ ఆడుతూ కనిపించారు. దాంతో వారి దగ్గరకువెళ్లిన వార్నర్ కాసేపు వారితోకలిసి బ్యాటింగ్‌చేసాడు. ఆ విడియోను సోషల్‌మీడియాలోను షేర్ చేసాడు. నాలుగుటెస్టుల సిరీస్‌లో రెండు మ్యాచ్‌లకు గాయం కారణంగా వార్నర్ దూరం అయ్యాడు. అయితే వార్నర్ ఫిట్‌నెస్ సాధించినట్లుకనిపిస్తున్నా తొలివన్డేలో ఆడటం అనుమానమేనంటున్నారు. మార్చి 31నుంచి ఐపిఎల్ 2023 సీజన్‌మ్యాచ్‌లు ప్రారంభం అవుతున్నాయి. ఈమెగా టోర్నీముంగిటఫామ్ అందుకోవాలని వార్నర్ ఆశిస్తున్నాడు. భారత్ ఆసీస్ మధ్య మొత్తంమూడు వన్డేలున్నాయి. ఇటీవలముగిసిన టెస్టుసిరీస్‌లో వార్నర్ బ్యాటింగ్‌లో విఫలం అయ్యాడు. ఐపిఎల్ 2023లో ఢిల్లీక్యాపిటల్స్‌కు వార్నర్ ఆడుతున్నాడు.

## స్విమ్మింగ్‌పూల్‌లో రిషబ్‌పంత్ నడక



**న్యూఢిల్లీ:** టీమిండియా యంగ్ వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ తన రికవరీపై మరో అప్‌డేట్ ఇచ్చాడు. గతేడాది డిసెంబరు చివరిలో సొంతూరికి కారులో వెళుతుండగా రిషబ్ పంత్‌కి యాక్సిడెంట్ అయింది. దాంతో తీవ్రంగా గాయపడిన రిషబ్‌పంత్‌కి వైద్యులు సర్జరీలుచేసారు. ఈ నేపథ్యంలో కొన్ని రోజులు బెడ్‌కే పరిమితమైన పంత్ కొద్దికొద్దిగా రికవరీ అవుతున్నాడు. ప్రమాదం కారణంగా ఇప్పటికే ఐపిఎల్ 2023కి దూరం అయిన రిషబ్‌పంత్ ఈ ఏడాది అక్టోబరు నవంబరులో జరిగే వన్డే ప్రపంచకప్‌నాటికి టీమ్‌లోకి రీ ఎంట్రీ ఇవ్వాలని ఆశిస్తున్నాడు. ఈ ఏడాది భారత్ గడ్డపైనే ఈమెగా టోర్నీ జరగనుంది. కొన్నిరోజులనుంచి తన రికవరీపై అప్‌డేట్స్ ఇస్తున్న పంత్ స్విమ్మింగ్‌పూల్‌లో నెమ్మదిగా నడుస్తూ ఉన్న విడియోను షేర్‌చేసాడు. స్విమ్మింగ్‌పూల్‌లో నెమ్మదిగా నడుస్తున్నప్పటికీ ఆతని ఎడమచేతికి మాత్రం సపోర్ట్ స్టిక్ కనిపించింది. యాక్సిడెంట్‌లో రిషబ్‌పంత కారులో ఇరుక్కుపోగా ఓలారీ డ్రైవర్ ఆతడిని బయటికి తీసాడు. ఆ తర్వాత నిమిషాల్లోనే కారుపూర్తిగా మంటల్లో కాలిపోయింది. తొలుత డెహ్రాడూన్‌లో చికిత్స తీసుకున్న పంత్‌ని ఆ తర్వాత బిసిసిఐ ముంబయికి మార్చి చికిత్స అందించింది.

## డగౌట్‌లో అలీస్‌పెర్రీ క్లీన్ అండ్‌గ్రీన్!





**ముంబయి:** మహిళాప్రీమియర్‌లీగ్‌లో ఆర్సీబీ తరపున ఆడుతున్న ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ ఎల్లీస్ ఫెర్రీపై భారత్ ఫాన్స్ అభినందనలు కురిపిస్తున్నారు. అందం ఆటతోనేకాకుండామైదానంలో తన చర్యలతో పెర్రీస్ ఆకట్టుకుంటున్నది. స్టార్‌ప్లేయరన అయిన ఎల్లీస్ పెర్రీమ్యాచ్‌పూర్తయిన వెంటనే తన డగౌట్ పరిసరాలను శుభ్రం చేస్తోంది. డగౌట్‌లో సహచర ఆటగాళ్లు ఉపయోగించిన వాటర్ బాటిల్స్, కూల్ డ్రింగ్స్ ఇతర తినుబండారాలు, వారుపడేసిన చెత్తను మ్యాచ్‌ముగిసిన వెంటనే గార్బేజ్‌కవర్‌పట్టుకుని సేకరిస్తూ శుభ్రంచేసింది. ఫెర్రీ సామాజిక సేవలపై నెటిజన్లు ప్రశంసలు కురిపించారు. ఇలాడగౌట్‌క్లీన్‌చేయడం తొలిసారికాదు. గతంలోకూడా ఆమె ఇలా మ్యాచ్‌ముగిసిన తర్వాత చెత్తను ఏరిపారేసింది. మనం ఆడిన చోటును మనం గౌరవించాలని ఆమె అడిగినమీడియాకు బదులిచ్చింది. ఆటతప్ప చుట్టుపక్కల పరిస్థితులు పట్టించుకోని క్రికెటర్లు ఉన్న ఈరోజుల్లో ఆలీస్‌ఫెర్రీ పరిశుభ్రత కార్యాచరణ ఎంతోమందికి స్ఫూర్తినిస్తుందని క్రికెటర్లతోపాటు నెటిజన్లుకూడా అభినందిస్తున్నారు.

# వాణిజ్యం


# వడ్డీరేట్ల పెంపుపై ఆర్‌బిఐ దూకుడు!

**ముంబై, మార్చి 15:** వచ్చే నెల మొదటి వారంలో రిజర్వ్ బ్యాంకు ఎంపిసి సమావేశం శక్తికాంత దాస్ నేతృత్వంలో జరగబోతోంది. ఏప్రిల్ 3, 5, 6 తేదీల్లో జరగనున్న ఈ ద్రవ్య పరిపతి కమిటీ సమావేశంలో ఎలాంటి సంచలన నిర్ణయాలు ఉంటాయోనని వ్యాపారులు, ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఆర్‌బిఐ గత యేడాది కాలంగా రెపోరేటును నిరంతరం పెంచుతూ వచ్చింది. దీంతో వడ్డీరేటు ఏకంగా 6.50శాతానికి చేరుకుంది. ఆర్‌బిఐ 2022లో వడ్డీరేట్లను ఏకంగా 5 సార్లు పెంచింది. కొత్త యేడాది ఈ పెంపులు ఒక కొలిక్కి వస్తాయని అందరూ భావించినప్పటికీ అలా జరిగే అవకాశం ఇప్పట్లో కనిపించడం లేదని తెలుస్తోంది. ఇటీవల ఫెడ్ చైర్మన్ పావెల్ కూడా ఇదే విషయాన్ని ప్రకటించారు. చిత్రంలో ఎన్నడూ లేని విధంగా అమెరికాలో ఫెడ్ వడ్డీరేట్లను పెంచినందున అక్కడి బ్యాంకింగ్ రంగం తీవ్రంగా ప్రభావితమైంది. ఈ క్రమంలో ఇటీవల సిలికాన్ వ్యాలీ బ్యాంకు, సిగ్నేచర్ బ్యాంకు కుప్ప కూలడంతో ఫెడ్ తన రేట్ల పెంపును నిలిపివేయవచ్చని అందరూ భావిస్తున్నారు. రేట్లపెంపు విషయంలో అమెరికాను అనుకరించడం సరికాదని ఇటీవల రిజర్వ్ బ్యాంకు సభ్యులు ఒకరు వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో వచ్చే నెల ఎంపిసి సమావేశం చాలా కీలకంగా మారనుంది. ఇలాంటి పరిస్థితుల్లోనూ ఆర్‌బిఐ 25 బేసిస్ పాయింట్ల మేర రేటు పెంపును ప్రకటించవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇది రుణాలు తీసుకునే వారిలో, ఇప్పటికేహౌసింగ్ లోన్స్ తీసుకున్న వారిలో భయాన్ని పెంచుతోంది. అమెరికా వెనక్కి తగ్గిన నేపథ్యంలో ఇండియా ముందుకు సాగాలనుకోవడం ఆందోళనను పెంచుతోంది.




## వేదాంతా రుణాలు చెల్లింపు

**న్యూఢిల్లీ, మార్చి 15:** అనిల్ అగర్వాల్ నేతృత్వంలోని వేదాంతా రిసోర్సెస్ తన రుణ భారాన్ని తగ్గించుకుంది. సింగపూర్‌కు చెందిన స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకుకు 100 మిలియన్ డాలర్ల రుణాన్ని తిరిగి చెల్లించినట్లు తెలిపింది. మార్చి 10నే ఈ ప్రక్రియను పూర్తి చేసినట్లు స్టాక్ ఎక్స్ఛేంజీకి సమాచారం ఇచ్చింది. వేదాంతా రిసోర్సెస్ ఆర్థిక పరిస్థితిపై ఇన్వెస్టర్లలో నెలకొన్న భయాల నేపథ్యంలో ఈ రుణ చెల్లింపు చేయడం విశేషం. 2022 సెప్టెంబరు 9న వేదాంతా రిసోర్సెస్‌కు చెందిన ట్విన్ స్టార్ హోల్డింగ్ లిమిటెడ్ స్టాండర్డ్ ఛార్టర్డ్ బ్యాంకు నుంచి రుణం తీసుకుంది. వేదాంత రిసోర్సెస్ లిమిటెడ్, వెల్టర్ ట్రేడింగ్ లిమిటెడ్ ఈ రుణానికి గ్యారెంటేటర్లుగా వ్యవహరించాయి. ఇందు




కోసం షేర్లను తనకా పెట్టారు. ఈ మొత్తాన్ని తాజాగా తిరిగి చెల్లించడం ద్వారా తన షేర్లను వేదాంతా విడిపించుకుంది. గడచిన 11నెలల్లో సుమారు 2 బిలియన్ డాలర్ల రుణాన్ని వేదాంతా రిసోర్సెస్ తిరిగి చెల్లించింది. 2023 జూన్‌తో ముగిసే త్రైమాసికం వరకు నిధులు సమీకరించుకోగలమని ధీమా వ్యక్తం చేసింది. వేదాంతా రిసోర్సెస్ అప్పుల్లో కూరుకుపోయినట్లు ఇటీవల తెలిసింది. తనకున్న రుణాలను గత కొన్ని నెలలుగా ఈ కంపెనీ క్రమంగా తగ్గించుకుంటూ వస్తోంది. తద్వారా రుణాలను 7.7 బిలియన్ డాలర్లకు పరిమితం చేసుకుంది. 2023 సెప్టెంబరు వరకు ఈ సంస్థ చెల్లించాల్సిన రుణాలకు ఇబ్బందేమీ ఉండబోదనీ ఎస్‌అండ్‌పి గ్లోబల్ ఇంక్ ఇటీవలే అభిప్రాయపడింది. సెప్టెంబరు నుంచి 2024 జనవరి వరకు తీర్చాల్సిన రుణ, బాండ్ల కోసం 150 కోట్ల డాలర్ల నిధుల సమీకరణ కోసం అగర్వాల్ చేస్తున్న ప్రయత్నాలకు ఎదురవుతున్న అడ్డంకులే ఆందోళకరమని తెలిపింది. ఈ నేపథ్యంలో 100 మిలియన్ డాలర్ల రుణ చెల్లింపు చేయడం విశేషం.

## ఖర్చులకు చెక్ పెడుతున్న ఆపిల్

**వాషింగ్టన్, మార్చి 15:** ప్రపంచవ్యాప్తంగా కంపెనీల పరిస్థితి చాలా దారుణంగా ఉంది. రోజులు గడచినా కొద్దీ అన్నీ సర్దుకుంటాయి అనుకునే తరుణంలో ఇప్పుడు అమెరికాలో రెండు బ్యాంకులు కుప్పకూలడం, ఇప్పుడు వ్యాపార సంస్థలు మరింత అప్రమత్తం అవుతున్నాయి. మాంద్యం భయాలు సుదీర్ఘంగా కొనసాగడంతో గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్ వంటి సంస్థలు ఉద్యోగులను తగ్గించుకుంటూపోతున్న విషయం విదితమే. ఖర్చులను తగ్గించుకునే క్రమంలో కంపెనీలు ఈ చర్యలు చేపడుతున్నాయి. అయితే ఇదే క్రమంలో ఆర్థిక వ్యవస్థల్లో డిమాండ్ తగ్గడంతో ఆపిల్ సంస్థ కూడా అప్రమత్తమైంది. తన నిర్వహణ ఖర్చులను తగ్గించుకోవాలని చూస్తోంది. ఖర్చులను తగ్గించే ప్రయత్నాలను వీలైనంత విస్తరిస్తోందని కూడా ఒక నివేదిక వెల్లడించింది. ఖర్చుల మదింపు కోసం ఆపిల్ సంస్థ చేస్తున్న చర్యలు ఉద్యోగులను నిరుత్సాహపరుస్తున్నాయి. చర్యల్లో భాగంగా సంస్థ తన కార్పొరేట్ వర్క్‌ఫోర్స్‌లో కొంత భాగానికి బోనస్‌ల ఫ్రీక్వెన్సీని తగ్గించనుంది. అలాగే కొత్త ఉద్యోగుల నియామకాలను తాత్కాలికంగా నెమ్మదింప చేసింది. ఖాళీ అయిన స్థానాలను నింపడాన్ని ప్రస్తుతానికి హోల్డ్‌లో ఉంచింది. కుపెర్టినో ప్రధాన కార్యాలయం కలిగిన టెక్ దిగ్గజం డివిజన్ ఆధారంగా సంవత్సరానికి ఒకటి, రెండుసార్లు బోనస్‌లు, ప్రమోషన్‌లను అందచేసింది. కొన్ని డివిజన్లలోని ఉద్యోగులకు ఏప్రిల్, అక్టోబర్‌లో యేడాదికి రెండు సార్లు బోనస్‌లు గతంలో అందాయి. కానీ కొత్త ప్లాన్ ప్రకారం, గ్రూప్ వచ్చే నెలలో బోనస్‌లు లేదా ప్రమోషన్‌లను ఇచ్చేఉద్దేశంలోలేదని తెలుస్తోంది. ఇవివార్షిక షెడ్యూల్‌కి మారి అక్టోబరులో జరుగుతాయని సమాచారం.



## మూసివేత దిశగా క్రెడిట్ స్యూయిస్!

**వాషింగ్టన్, మార్చి 15:** అమెరికాలో సిలికాన్ వ్యాలీ బ్యాంకు, సిగ్నేచర్ బ్యాంకు పతనంతో ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మార్కెట్లలో కలవరం మొదలైంది. 2008 తర్వాత ఈ స్థాయిలో బ్యాంకులు కుప్పకూలిపోవడంతో ఇన్వెస్టర్లు తమ డిపాజిట్లను తిరిగి వెనక్కి తీసుకుంటున్నారు. ఈ తరుణంలో అంతర్జాతీయ పెట్టుబడుల బ్యాంకింగ్ సంస్థ క్రెడిట్ స్యూయిస్ కూడా మూసివేసే పరిస్థితి నెలకొందంటూ ప్రముఖ రిచ్ డాడ్ పూర్ డాడ్ బుక్ రైటర్, వాల్ స్ట్రీట్ అనలిస్ట్ రాబర్ట్ కియోసాకి అభిప్రాయం వ్యక్తంచేశారు. 2008 అమెరికా బ్యాంకింగ్ రంగంలో అతిపెద్ద సంక్షోభం నెలకొంది. ఆ సంవత్సరం బ్యాంకింగ్ సంస్థ లెమాన్ బ్రదర్స్ దివాలా తీసింది. ఆ బ్యాంకు పతనం కాబోతుందంటూ రాబర్ట్ కియోసాకి ముందే చెప్పారు. ఆయన చెప్పినట్లే జరిగింది. బ్యాంక్‌ను మూసివేయడం, అమెరికాతో సహా ప్రపంచం మొత్తం ఆర్థిక మాంద్యం ఏర్పడడం ఇలా అనిశ్చితిలు ఒకేసారి జరిగాయి. ఇప్పుడు అదే తరహాలో క్రెడిట్ సూయిస్ కూడా చిన్నాభిన్నం కాబోతుందంటూ కియోసాకి చేసిన వ్యాఖ్యలతో ఇన్వెస్టర్లలో కలవరం మొదలైంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాండ్ మార్కెట్ స్టాక్ మార్కెట్ కంటే చాలా పెద్దది.




## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మార్చి 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు చివరికి నష్టాల్లో ముగిసాయి. సెన్సెక్స్ 344.29 పాయింట్లు క్షీణించి 57,555.90 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 71.10 పాయింట్లు నష్టపోయి 16,972 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.59గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్ల సానకూల సంకేతాలతో బుధవారం దేశీయ మార్కెట్లు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 58268 పాయింట్ల వద్ద 300 కుపైగా లాభంతో ప్రారంభమైన సెన్సెక్స్ ఓ దశలో 58,473 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. అమ్మకాల ఒతిత్తడితో మధ్యాహ్నం తర్వాత క్రమంగా నష్టాల్లోకి జారుకుంది. ఏసియన్ పెయింట్స్, టాటా స్టీల్, టైటాన్ కంపెనీ, ఎల్‌అండ్‌టి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, కోటక్ మహీంద్రా బ్యాంకు, అల్ట్రాటెక్, ఎన్‌టిపిసి, బజాజ్ ఫిన్‌సర్వ్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిసాయి. భారతీఎయిర్‌టెల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, రిలయన్స్, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.




## పసిడి మార్కెట్‌పై డాలర్ ఫోకస్

**ముంబై, మార్చి 15:** భారతదేశంలో అత్యధికంగా ప్రజలందరూ ఇష్టపడి కొనుగోలు చేసే బంగారం ధరలు ఊగిసలాడుతున్నాయి. అంతర్జాతీయంగా చోటు చేసుకుంటున్న పరిస్థితుల నేపథ్యంలో దేశీయంగానూ బంగారం ధరలలో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. మళ్లీ బంగారం ధరలు 60వేలకు చేరుకుంటాయన్న భావన కూడా నిపుణులు వ్యక్తంచేస్తున్నారు. ఇక అంతర్జాతీయ మార్కెట్లో రూపాయి మారకం విలువ మార్పు, ద్రవ్యోల్బణం, వాణిజ్య యుద్ధాలు, యుఎస్ ఫెడ్ వడ్డీరేట్లు, అంతర్జాతీయంగా బంగారం నిల్వలు ఇలా అనేక అంశాలు బంగారం పెరుగుదలకు కారణంగా మారుతున్నాయి. హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.100 తగ్గి 53,050 వద్ద ఉండగా, 24 క్యారెట్లు రూ.110 తగ్గి రూ.57,980



గా ఉంది. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,200లుగా ఉండగా, 24 క్యారెట్లు 58,020 రూపాయలుగా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.53,050 రూపాయలుగా ఉండగా, 24 క్యారెట్లు రూ.57,870గా ట్రేడవుతోంది. ఇక విజయవాడ, విశాఖపట్నంలలో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,050 రూపాయలుగా ఉండగా, 10 గ్రాముల 24 క్యారెట్లు బంగారం ధర 57,870 రూపాయలుగా ఉంది.

## అదానీ-హిండెన్‌బర్గ్ వల్ల నో ఎఫెక్ట్

**న్యూఢిల్లీ, మార్చి 15:** భారత మార్కెట్లు మరింత బలంగా, వైవిధ్యంగా మారాయని ఆర్‌బిఐ ఎంపిసి సభ్యురాలు అషిమా గోయల్ అన్నారు. ఇవి అదానీ గ్రూపు అంశాన్ని సాఫీగా సర్దుబాటు చేసుకున్నట్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇతర సంస్థలకు వ్యాపించలేదని లేదా సంక్షోభంగా మారలేదని గుర్తుచేశారు. నియంత్రణ సంస్థలు కార్పొరేట్ గవర్నెన్స్‌ను కఠినతరం చేశాయని, అవకతవకలపై దర్యాప్తు చేస్తున్నాయని చెప్పారు. విడిగా గ్రూపులకు సంబంధించి ప్రభుత్వానికి ఆందోళన లేదన్నారు. జనవరి 24న అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ సంస్థ అదానీ గ్రూపునకు వ్యతిరేకంగా ఓ నివేదిక విడుదల చేసింది. విదేశాలకు అక్రమ మార్గాల్లో డబ్బులు తరలించి, షెల్ కంపెనీల ద్వారా ఇక్కడ అదానీ గ్రూపు షేర్ల ధరలను కృత్రిమంగా పెంచినట్లు ఆరోపించింది. ఖాతాల్లోనూ అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు చేసింది. వీటిని అదానీ గ్రూపు ఖండించింది. భారత్‌కు చెందిన బడా కార్పొరేట్లు విదేశీ నిధులు సమీకరిస్తుండడంతో విదేశీ అనలిస్టుల వైపు నుంచి వాటి ఖాతాలపై సునిశిత పరిశీలన ఉంటుందని గోయల్ అన్నారు. భారతీయ సంస్థలు ఇప్పటికీ సంక్లిష్టమైన నిర్మాణాలను కలిగి ఉన్నాయి. దీంతో పారదర్శకత లోపిస్తోంది. ఫలితంగా హిండెన్‌బర్గ్ వంటి సంస్థలకు అవకాశాలు కల్పిస్తోంది అని గోయల్ అభిప్రాయపడ్డారు.



## రిలయన్స్ మెట్రో డీల్ ఓకే

**న్యూఢిల్లీ, మార్చి 15:** మెట్రో క్యాష్ అండ్ క్యారీ ఇండియాని రిలయన్స్ రిటైల్ వెంచర్స్ సొంతం చేసుకునేందుకు కాంపిటిషన్ కమిషన్ ఆమోదం తెలిపింది. జర్మనీకి చెంది మెట్రో ఏజి భారత్‌లోని తన హోల్‌సేల్ కార్యకలాపాలను విక్రయించేందుకు రిలయన్స్‌తో ఈ ఒప్పందం చేసుకోవడం విశేషం. మెట్రోక్యాష్ అండ్ క్యారీలో 100 శాతం వాటాలను రూ.2,850 కోట్లతో కొనుగోలు చేసేందుకు రిలయన్స్ తప్పనిసరి ఒప్పందంపై సంతకాలు చేసింది. రిలయన్స్ రిటైల్ వెంచర్స్, మెట్రో క్యాష్ అండ్ క్యారీ కొనుగోలు ప్రతిపాదనకు ఆమోదం తెలిపినట్లు ట్విట్టర్‌లో సిసిఐ తెలిపింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14